కరీంనగర్ వార్త



కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

మంగళవారం 21, జూలై 2026 16 పేజీలు

జమ్మికుంట రైస్ మిల్లులో విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారుల తనిఖీలు..

10వ పేజీలో...





బొగ్గుతోనే బంగారు భవిష్యత్తు

బాట

2 లో..

- గ్యాసిఫికేషన్‌తో సింగరేణిలో కొత్త పారిశ్రామిక విప్లవం
- రామగుండం , బెల్లంపల్లి కేంద్రంగా ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టులు
- లోతైన గనులకు సాంకేతిక పరిష్కారం..
- నష్టాల నుంచి లాభాల వైపు అడుగులు
- రసాయనాలు, హైడ్రోజన్, ఎరువుల తయారీకి బొగ్గు వినియోగం

గోదావరిఖని, ప్రభాతవార్త: .....

.బొగ్గు తవ్వి విక్రయించే సంస్థగా పేరుగాంచిన సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ ఇకపై విలువ ఆధారిత ఉత్పత్తుల వైపు అడుగులు వేస్తోంది.

సీజనల్ వ్యాధుల నివారణకు డ్రైడే కట్టుదిట్టంగా అమలు చేయాలి

ప్రతి వారం ఆశా కార్యకర్తలు కనీసం 30 ఇళ్లను సందర్శించి అవగాహన కల్పించాలి

ప్రభుత్వ ఆసుపత్రుల్లో 85 శాతం ప్రసవాలు జరిగేలా పనిచేయాలి

వైద్య ఆరోగ్య శాఖ పనితీరుపై సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్:

పెద్దపల్లి, ప్రభాతవార్త:

సీజనల్ వ్యాధుల నియంత్రణకు పరిశుభ్రతే ప్రధాన ఆయుధమని, గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో డ్రైడే కార్యక్రమాన్ని కట్టుదిట్టంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులను ఆదేశించారు.సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో వైద్య ఆరోగ్య శాఖ పనితీరుపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష పలు అంశాలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే సీజనల్ వ్యాధులు గణనీయంగా తగ్గుముఖం పడతాయని తెలిపారు.

16వ పేజీలో...



ఉద్యమంలా తెలంగాణ జలసిరి కార్యక్రమం చేపట్టాలి...

కలెక్టర్ చిత్రా మిశ్రా

కరీంనగర్ కలెక్టరేట్, ప్రభాతవార్త:

ఎల్ నినో ప్రభావంతో ఏర్పడే వర్షాభావ పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఖితెలంగాణ జలసిరిఖి కార్యక్రమాన్ని ఉద్యమంలా అమలు చేయాలని కలెక్టర్ చిత్రా మిశ్రా అధికారులకు పిలుపునిచ్చారు.



2 లో..

బస్తీ దవాఖానలే ప్రజారోగ్యానికి భరోసా.

ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే చింతకుంట

సుల్తానాబాద్, ప్రభాతవార్త:

ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలను వారి నివాస ప్రాంతాలకే చేరువ చేయాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం బస్తీ దవాఖానల ఏర్పాటుకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణరావు అన్నారు. సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని 7వ వార్డులో రూ.20 లక్షల వ్యయంతో నిర్మించనున్న నూతన బస్తీ దవాఖానకు సోమవారం ఆయన స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు స్థానిక వార్డు కౌన్సిలర్ ఊట్ల వరప్రదీప్‌తో పాటు ప్రజాప్రతినిధులు ఘనంగా సన్మానం చేశారు.



3వ పేజీలో...

బొగ్గుతోనే బంగారు భవిష్యత్‌కు బాట

గ్యాసిఫికేషన్‌తో సింగరేణిలో కొత్త పారిశ్రామిక విప్లవం
రామగుండం , బెల్లంపల్లి కేంద్రంగా ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టులు
లోతైన గనులకు సాంకేతిక పరిష్కారం..
నష్టాల నుంచి లాభాల వైపు అడుగులు
రసాయనాలు, హైడ్రోజన్, ఎరువుల తయారీకి బొగ్గు వినియోగం
సింగరేణి భవిష్యత్ ఆదాయానికి గ్యాసిఫికేషన్ కొత్త అస్త్రం

గోదావరిఖని, ప్రభాతవార్త: .....

.బొగ్గు తవ్వి విక్రయించే సంస్థగా పేరుగాంచిన సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ ఇకపై విలువ ఆధారిత ఉత్పత్తుల వైపు అడుగులు వేస్తోంది. బొగ్గును కేవలం ఇంధనంగా విక్రయించడమే కాకుండా, అధిక విలువ కలిగిన రసాయనాలు, పారిశ్రామిక ఇంధనాలు, హైడ్రోజన్, ఎరువుల తయారీకి వినియోగించే బొగ్గు గ్యాసిఫికేషన్ ప్రాజెక్టులను సంస్థ ప్రతిష్ఠాత్మకంగా చేపడుతోంది. ముఖ్యంగా బెల్లంపల్లి, రామగుండం ప్రాంతాలను ఈ ప్రాజెక్టులకు కేంద్రంగా ఎంపిక చేయడం గమనార్హం. భవిష్యత్‌లో సింగరేణి ఆదాయ వృద్ధికి ఈ ప్రాజెక్టులే ప్రధాన చోదకశక్తిగా మారే అవకాశాలు కనిపిస్తున్నాయి.దేశంలో బొగ్గు గ్యాసిఫికేషన్‌ను ప్రోత్సహించాలన్న కేంద్ర ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా సింగరేణి ఇప్పటికే కార్యాచరణ ప్రారంభించింది. సాధారణంగా తవ్వకాల ద్వారా వెలికితీయడం ఆర్థికంగా లాభదాయకం కాని లోతైన బొగ్గు నిల్వలను భూగర్భంలోనే గ్యాస్‌గా మార్చే అండర్‌గ్రౌండ్ కోల్ గ్యాసిఫికేషన్ (యూసీజీ) సాంకేతికతను సంస్థ అమలు చేయబోతోంది. దీంతో ఇప్పటివరకు నష్టాలకు కారణమైన గనులు కూడా ఆదాయ వనరులుగా మారనున్నాయి.ఈ క్రమంలో బెల్లంపల్లి డిప్‌సైడ్ బ్లాక్‌ను తొలి పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక చేశారు. సుమారు 300 మీటర్ల లోతులో డ్రిల్లింగ్ పనులు కొనసాగుతున్నాయి. గ్యాసిఫికేషన్‌కు అవసరమైన బావులు, పైపులైన్లు, గ్యాస్ సేకరణ వ్యవస్థల ఏర్పాటుకు ప్రణాళికలు రూపొందిస్తున్నారు. సీఎంపీడీఐ, సీఎస్ఐఆర్‌సీఐఎంఎఫ్ఆర్ వంటి జాతీయ స్థాయి సంస్థలు సాంకేతిక సహకారం అందిస్తున్నాయి. ఈ పైలట్ విజయవంతమైతే దేశంలోనే అత్యంత కీలక గ్యాసిఫికేషన్ ప్రాజెక్టులలో ఒకటిగా నిలిచే అవకాశం ఉంది.రామగుండం ఏరియాలోని లోతైన భూగర్భ బొగ్గు నిల్వలను కూడా ఇదే విధానంలో వినియోగించేందుకు సింగరేణి సిద్ధమవుతోంది. ప్రస్తుతం తవ్వడం సాధ్యం కాని లేదా భారీ వ్యయం అవసరమయ్యే బొగ్గు నిల్వలను గ్యాసిఫికేషన్ ద్వారా వినియోగించుకోవడం వల్ల ఉత్పత్తి వ్యయం తగ్గడమే కాకుండా, గనుల ఆయుష్షు కూడా పెరిగే అవకాశముంది. దీంతో రామగుండం ప్రాంతానికి పారిశ్రామికంగా కొత్త గుర్తింపు వచ్చే అవకాశాలు ఉన్నాయి.భూగర్భ గ్యాసిఫికేషన్‌తో పాటు ఉపరితల గ్యాసిఫికేషన్ ప్రాజెక్టులపై కూడా సంస్థ దృష్టి సారించింది. భీమారం, చెన్నూరు సౌత్, ఒడిశాలోని నైనీ బొగ్గు బ్లాక్‌లలో టెక్నోఎకనామిక్ అధ్యయనాలు జరుగుతున్నాయి. మూతపడిన లేదా పరిమిత ఉత్పత్తి ఉన్న గనుల వద్ద గ్యాసిఫికేషన్ ప్లాంట్లు ఏర్పాటు చేసే అవకాశాలను పరిశీలిస్తున్నారు. ఈ అధ్యయనాలు పూర్తయిన తర్వాత పెట్టుబడులు, సాంకేతిక భాగస్వామ్యంపై నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంది.గ్యాసిఫికేషన్ ద్వారా ఉత్పత్తయ్యే సిన్‌గ్యాస్‌కు అంతర్జాతీయ మార్కెట్‌లో మంచి డిమాండ్ ఉంది. దీని ద్వారా మెథనాల్, అమోనియా, హైడ్రోజన్, సింథటిక్ ఇంధనాలు, వివిధ పారిశ్రామిక రసాయనాలను తయారు చేయవచ్చు. భవిష్యత్‌లో గ్రీన్ ఎనర్జీ రంగంలో హైడ్రోజన్‌కు పెరుగుతున్న ప్రాధాన్యాన్ని దృష్టిలో ఉంచుకుని సింగరేణి కూడా ఈ అవకాశాలను పరిశీలిస్తోంది.గ్యాసిఫికేషన్ ప్రాజెక్టుల అమలులో అంతర్జాతీయ ప్రమాణాలు పాటించేందుకు సింగరేణి అధికారులు ఇప్పటికే దేశంలోని విజయవంతమైన ప్రాజెక్టులను అధ్యయనం చేయనున్నారు. ఒడిశాలోని తాల్చేర్, ఎంసీఎల్‌బీహెచ్‌ఈఎల్, జేఎస్‌పీఎల్ గ్యాసిఫికేషన్ ప్లాంట్ల పనితీరును పరిశీలించి, వాటిలో అనుసరిస్తున్న సాంకేతిక విధానాలను సింగరేణిలో అమలు చేసే దిశగా చర్యలు తీసుకుంటున్నారు.అనుబంధ పరిశ్రమల అభివృద్ధిపైనా సంస్థ దృష్టి సారించింది. మంచిర్యాల జిల్లా జైపూర్‌లోని సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ వద్ద రోజుకు 400 టన్నుల సామర్థంతో అమ్మోనియం నైట్రేట్ మెల్ట్ ప్లాంట్ ఏర్పాటుపై అధ్యయనాలు పూర్తయ్యాయి. పెట్టుబడిపై మెరుగైన రాబడి సాధించేలా ప్రాజెక్టు సామర్థ్యాన్ని పెంచడం, కేంద్ర ప్రభుత్వ వయబిలిటీ గ్యాప్ ఫండింగ్ పొందే అంశాలను కూడా పరిశీలిస్తున్నారు. కొత్తగూడెం ప్రాంతంలో సిన్‌గ్యాస్ ఆధారిత రసాయన పరిశ్రమల ఏర్పాటుపైనా సాధ్యత అధ్యయనాలు కొనసాగుతున్నాయి.సింగరేణి ఇప్పటివరకు బొగ్గు ఉత్పత్తి సంస్థగా మాత్రమే ఉన్నప్పటికీ, గ్యాసిఫికేషన్ ప్రాజెక్టులు అమల్లోకి వస్తే సంస్థ స్వరూపమే మారే అవకాశముంది. బొగ్గు ఆధారిత విలువ ఆధారిత ఉత్పత్తుల తయారీతో ఆదాయం పెరగడంతో పాటు, లోతైన గనుల వినియోగం, కొత్త పరిశ్రమలు, ఉపాధి అవకాశాలు, పర్యావరణహిత సాంకేతికత వంటి అనేక ప్రయోజనాలు కలగనున్నాయి. బెల్లంపల్లి, రామగుండం ప్రాంతాలు తెలంగాణలోనే కాక దేశవ్యాప్తంగా బొగ్గు గ్యాసిఫికేషన్ కేంద్రాలుగా గుర్తింపు పొందే అవకాశాలు కనిపిస్తున్నాయి.సింగరేణి చరిత్రలో ఉత్పత్తి నుంచి విలువ ఆధారిత పారిశ్రామిక రంగంలోకి మార్పునకు నాంది పలుకుతున్న ప్రాజెక్టులుగా గ్యాసిఫికేషన్ ప్రణాళికలు నిలవనున్నాయని సంస్థ వర్గాలు భావిస్తున్నాయి.

పరిశోధకుడు ప్రాచీన చరిత్ర పై పరిశీలన

జూలపల్లి,ప్రభాతవార్త:

పెద్దపల్లి జిల్లా జూలపల్లి మండలం పెద్దాపూర్ గ్రామం గొప్ప ప్రాచీన చరిత్ర కలిగి ఉందని ప్రముఖ చరిత్ర పరిశోధకుడు కరిపె రాజ్ కుమార్ తెలిపారు.శ్రీ మల్లికార్జున స్వామి ఆలయంలో మల్లన్నగా ఆరాధించబడుతున్న మల్లన్న విగ్రహం క్రీస్తుశకం పన్నెండవ శతాబ్దానికి చెందినదని ఆయన తెలిపారు.గ్రామస్థుడు గుండు రమణయ్య తో కలిసి పెద్దాపూర్ ను సందర్శించిన ఆయన చాలా విశేషాలను పంచుకున్నారు.మల్లన్న ఆలయంలోని ఈ వీరగల్లు చాలా విశిష్టమైనదని చెప్పారు.యుద్ధంలో శత్రువుతో హోరాహోరీ తలపడి అమరుడైన వీరుని స్మారకంగా చెక్కేదే వీరగల్లు. అశ్వాన్ని అధిరోహించిన ఈ వీరుని కుడిచేతిలో కత్తి,ఎడమచేతిలో గుర్రపు పగ్గాలు ఉన్నాయి. అతనికి ఎడమవైపున ఉన్న వ్యక్తి ఇతనికి ఛత్రము పడుతున్నాడు.దీనివల్ల ఈ వీరుడు రాజవంశానికి చెందిన గొప్ప వ్యక్తి అని తెలుస్తోంది.వీరుని కి కుడి వైపున ఉన్న స్త్రీ ఇతని రాణి. ఈమె కూడా ఈ వీరుని అనంతరం మరణించినదని చెప్పవచ్చు.ఈ అరుదైన స్మృతిశిల పెద్దాపూర్ గ్రామానికే తలమానికంగా నిలిచింది.ఇదే గ్రామంలో పోచమ్మ గుడి ఎడమచేతిలో ప్రాంగణంలో పోతలింగన్నగా కొలువబడుతున్న మరో శిల్పం కూడా పన్నెండవ శతాబ్దానికి చెందిన వీరగల్లే! ఈ వీరుని శిల్పం పెద్ద గుండ్రాయికి నిలువుగా చెక్కబడింది.శివాలయం ఎదురుగా పొలాల్లో ఒక ఒడ్డుపై మట్టిలో కూరుకుపోయి ఉన్న వీరుడు కుడిచేతిలో విల్లు, ఎడమచేతిలో బాణం,వీపుకు అమ్ములపొత్తి.నడుముకు కత్తిని ధరించి ఉన్నాడు.ఈ వీరుని శిల్పాన్ని ఎక్కటి వీరగల్లు అంటారు.ఏకకాలంలో బాణాన్ని,కత్తిని సంధించగలిగిన ఆ కాలపు యుద్ధవీరుడు.ఇదే గ్రామవు యోగ నరసింహస్వామి ఆలయంలోని కాలభైరవుని శిల్పం కూడా పన్నెండవ శతాబ్దానికి చెందినదే.ఈ కాలభైరవుడు చతుర్భుజాలతో త్రిభంగాసనంలో తీర్చిదిద్దబడ్డాడు.ఢమరుకం,త్రిశూలం,వంకీ కత్తి,ఖండిత శిరస్సు,శిరస్సు నుండి కారే రక్తపు చుక్కలకోసం పైకెగురుతున్న శునకం చాలా చక్కగా చెక్కబడ్డాయి.ఈ ఆలయ ప్రాంగణంలో ఉన్న హనుమంతుని,గరుడుని విగ్రహాలు చాలా నైపుణ్యంతో చెక్కబడ్డాయని రాజ్ కుమార్ విశ్లేషించారు.



వర్ణ యాగానికి ప్రభుత్వ విప్ ఆది కు ఆహ్వానం

వేములవాడ, ప్రభాతవార్త:

శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం ఆధ్వర్యంలో ఈ నెలలో పలు ఆధ్యాత్మిక కార్యక్ర మాలు నిర్వహించనున్నారు. ఆలయంలో వేద విద్యా పరిరక్షణ, ప్రోత్సా హానికి ప్రధా న్యం ఇస్తూ జూలై 21 నుంచి జూలై 26, 2026 వరకు వేద పరీక్షలను నిర్వహించనున్నారు. ఈ పరీక్షలు భీమేశ్వర సదన్ (మైత్రి గెస్ట్ హౌస్) సమీపంలో చేపట్టనున్నారు. దేశ నలుమూలల నుండి వివిధ ప్రాంతాల నుంచి వేద విద్యార్థులు ఈ పరీక్షల్లో పాల్గొని తమ వేదాధ్యయన ప్రతిభను ప్రదర్శించనున్నారు. వేద పారా యణం, మంత్రోచ్చారణ, స్వర శుద్ధి తదితర అంశాలపై పరీక్షలు నిర్వహించి ప్రతిభ కనబరిచిన వారికి ప్రోత్సాహం అందించనున్నారు. ఈ కార్యక్రమా లకు ప్రభుత్వ విప్, ఆది శ్రీనివాస్ ని ఆలయ అధికారులు సోమవారం ఆహ్వా నించారు. ఆలయ డిప్యూటీ ఈవో నవీన్ కుమార్, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ నాగుల మహేష్, ఆలయ ఇన్‌చార్జ్ స్థానాచార్యులు నమ్మిలికొండ ఉమేష్, ఆలయ ఉద్యోగులు, వేద పండితులు, అర్చకులు కలిసి ఆహ్వాన పత్రాన్ని అందజేశారు వేద పరీక్షలు మరియు వర్ణయాగం వంటి కార్యక్రమాలు వేద సంస్కృ తి పరిరక్షణకు, యువతలో ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంపొందించడానికి, సమాజ శ్రేయస్సు కోసం సామూహిక ప్రార్థనలు నిర్వహించడానికి ఎంతో దోహదపడతాయని తెలిపారు.



భీమన్న ఆలయం లో భక్తుల రద్దీ..

వేములవాడ, ప్రభాతవార్త:

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర భీమేశ్వర స్వామి ఆలయాల్లో భక్తుల రద్దీ నెలకొంది. సోమవారం కావడం తో భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులతో ఆలయ ప్రాంగణాలన్ని కిక్కిరిసిపోయాయి. భక్తుల రద్దీతో క్యూ లైన్లన్నీ నిండిపోయాయి. స్వామివారి దర్శనానికి 3 గంటల సమయం పట్టింది. భక్తులు క్యూలైన్ల ద్వారా స్వామివారిని దర్శించుకొని కోడె మొక్కులు చెల్లించుకున్నారు. గండా దీపంలో నూనె పోశారు. నిత్య కళ్యాణాలు సత్యనారాయణ వ్రతాల్లో పాల్గొన్నారు. 30 వేల మంది భక్తులు స్వామి వారిని దర్శించుకున్నారని ఆలయ అధికారులు తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.



ఉద్యమంలా తెలంగాణ జలసిరి కార్యక్రమం చేపట్టాలి...

కలెక్టర్ చిత్రా మిశ్రా

కరీంనగర్ కలెక్టరేట్, ప్రభాతవార్త:

ఎల్ నినో ప్రభావంతో ఏర్పడే వర్షాభావ పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఖితెలంగాణ జలసిరిఖి కార్యక్రమాన్ని ఉద్యమంలా అమలు చేయాలని కలెక్టర్ చిత్రా మిశ్రా అధికారులకు పిలుపునిచ్చారు. వీబీజీ రామ్‌జీ పథకం కింద గ్రామాల్లో ఇంకుడుగుంతలు, ఊట కుంటలు, పంట కుంటలు, బోరు బావుల రీఛార్జ్ నిర్మాణాలు చేపట్టి ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు.సోమవారం కలెక్టరేట్ ప్రజావాణి సమావేశ మందిరంలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో తెలంగాణ జలసిరి పోస్టర్‌ను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ డిప్యూటీ కమిషనర్ అనిల్ కుమార్, అదనపు కలెక్టర్లు శ్రీనివాస్ రెడ్డి, అశ్విని తానాజీ వాకడే, డీపీఓ జగదీశ్వర్, డీఆర్డీఓ గీతతో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, వర్షాభావ పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో ప్రతి ఒక్కరూ నీటిని పొదుపుగా వినియోగించాలని కోరారు. రానున్న రోజుల్లో నీటి కొరతను ఎదుర్కొనేందుకు ప్రతి వర్షపు చుక్కను భూమిలోకి ఇంకించి భూగర్భ జలాలను పరిరక్షి ంచాలన్నారు.వీబీజీ రామ్‌జీ పథకం కింద ప్రభుత్వం ఇంకుడుగుంతలు, పంట కుంటలు, ఊట కుంటలు, బోరు బావుల రీఛార్జ్ వంటి నీటి సంరక్షణ పనులు చేపడుతోందని, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గ్రామస్థాయిలో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు.గ్రామీణ ప్రాంతాల్లో నీటి సంరక్షణ, సహజ వనరుల అభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ, స్థిరమైన గ్రామాభివృద్ధి లక్ష్యంగా వీబీజీ రామ్‌జీ కార్యక్రమాన్ని అన్ని శాఖల సమన్వయంతో అమలు చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. పంచాయతీరాజ్, వ్యవసాయ, ఉద్యానవన, భూగర్భ జలాలు, గనులుభూగర్భ శాస్త్రం, మత్స్య, ప్రణాళిక, విద్యుత్ శాఖలతో పాటు స్వచ్ఛ భారత్ మిషన్ (గ్రామీణం) అధికారులు పరస్పర సహకారంతో వివిధ అభివృద్ధి పనులను చేపట్టాలని సూచించారు. ఈ సమావేశంలో వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.



బస్తీ దవాఖానలే ప్రజారోగ్యానికి భరోసా.

ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే చింతకుంట

సుల్తానాబాద్, ప్రభాతవార్త:

ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలను వారి నివాస ప్రాంతాలకే చేరువ చేయాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం బస్తీ దవాఖానల ఏర్పాటుకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు అన్నారు. సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని 7వ వార్డులో రూ.20 లక్షల వ్యయంతో నిర్మించనున్న నూతన బస్తీ దవాఖానకు సోమవారం ఆయన స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు స్థానిక వార్డు కౌన్సిలర్ ఊట్ల వరప్రదీప్‌తో పాటు ప్రజాప్రతినిధులు ఘనంగా సన్మానం చేశారు. అనంతరం జరిగిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం పల్లె దవాఖానలు, బస్తీ దవాఖానల ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తోందన్నారు. ప్రతి పేద కుటుంబానికి నాణ్యమైన వైద్యం అందుబాటులో ఉండాలనే సంకల్పంతో ప్రభుత్వం ఆరోగ్య రంగాన్ని బలోపేతం చేస్తోందని చెప్పారు. 7వ వార్డులో నిర్మించనున్న బస్తీ దవాఖానకు అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు కల్పిస్తామని తెలిపారు. బోర్‌వెల్, ప్రహరీ గోడ, ఇతర అవసరాల కోసం అదనంగా రూ.5 లక్షలు మంజూరు చేయించేందుకు కృషి చేస్తానని హామీ



ఇచ్చారు. దవాఖాన పూర్తయితే పరిసర ప్రాంతాల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు. మున్సిపల్ పరిధిలోని సుగ్లంపల్లి, పూసాల, సుల్తానాబాద్ ప్రాంతాల్లో మహిళా భవనాల నిర్మాణానికి అవసరమైన నిధులు మంజూరు చేస్తామని తెలిపారు. సుల్తానాబాద్ పట్టణ మహిళల కోసం 10 గుంటల స్థలం కేటాయించి ప్రత్యేక మహిళా భవనం నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. మహిళల సామాజిక, ఆర్థిక సాధికారతకు ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని చెప్పారు. వ్యవసాయ రంగంపై మాట్లాడుతూ, యూరియా కొరతకు కేంద్ర ప్రభుత్వ విధానాలే కారణమని విమర్శించారు. ఎల్‌నోవా ప్రభావంతో వర్షపాతం, నీటి లభ్యతలో మార్పులు చోటుచేసుకునే అవకాశమున్నందున రైతులు వరికి బదులుగా తక్కువ నీటితో సాగయ్యే ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలని సూచించారు. రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గించి సేంద్రియ ఎరువుల వినియోగాన్ని పెంచడం ద్వారా భూమి సారాన్ని కాపాడుకోవడంతో పాటు మెరుగైన దిగుబడులు సాధించవచ్చని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్యగౌడ్, మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ, మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాశ్‌రావు, సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ అంతటి పుష్పలత, వార్డు కౌన్సిలర్ ఊట్ల వరప్రదీప్, మున్సిపల్ కౌన్సిలర్లు, వైద్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

హుజురాబాద్ పోలీసుల ప్రతిభకు గుర్తింపు

-- ఉత్తమ సేవలందించిన సిబ్బందికి ఘన సన్మానం

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:

సమాజంలో శాంతిభద్రతల పరిరక్షణ కోసం, ప్రజల భద్రత కోసం అహర్నిశలు శ్రమిస్తూ, విధి నిర్వహణలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన పోలీసు సిబ్బందికి హుజూరాబాద్‌లో ఘన సన్మానం జరిగింది. పోలీస్ శాఖలో తాము అందించిన అంకితభావంతో కూడిన సేవలకు గానూ, ఇటీవల కరీంనగర్ పోలీస్ కమిషనర్ (సిపి) గౌస్ ఆలం చేతుల మీదుగా ప్రత్యేక ప్రశంసలు, అవార్డులు అందుకున్న హుజూరాబాద్ పోలీస్ స్టేషన్ సిబ్బందిని స్థానిక బీసీ జాతీయ సంక్షేమ సంఘం నాయకులు ప్రత్యేకంగా అభినందించారు. హుజూరాబాద్ పోలీస్ స్టేషన్ ఆవరణలో సీఐ టి. కరుణాకర్ సమక్షంలో ఈ సన్మాన కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించబడింది. సిపి చేత ప్రశంసలు పొందిన హెడ్ కానిస్టేబుల్ రాజేశ్వరరావు, కానిస్టేబుళ్లు మహేందర్, అంజలి, పోలీస్ వాహన డ్రైవర్ ప్రసాద్‌లను బీసీ జాతీయ సంక్షేమ సంఘం హుజురాబాద్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి దేవసాని ప్రియదర్శిని శాలువాలతో సత్కరించి, జ్ఞాపికలను అందజేశారు. ఈ సందర్భంగా దేవసాని ప్రియదర్శిని మాట్లాడుతూ... రాత్రి పగలు అనక, కుటుంబాలకు దూరంగా ఉంటూ ప్రజల ప్రాణ, ఆస్తి రక్షణ కోసం పోలీసులు చేసే సేవలు అమూల్యమైనవని కొనియాడారు. హుజూరాబాద్ పోలీస్ స్టేషన్‌లో పనిచేస్తూ ఉన్నతాధికారుల మెప్పు పొంది, ఏకంగా సిపి చేత అవార్డులు అందుకోవడం నియోజకవర్గానికే గర్వకారణమని అన్నారు. ఈ గుర్తింపు ఇక్కడితో ఆగిపోకూడదని, రాబోయే రోజుల్లో ప్రజలకు మరింత పారదర్శకంగా, వేగంగా సేవలు అందిస్తూ మరెన్నో ఉన్నతమైన పురస్కారాలను అందుకోవాలని ఆమె ఆకాంక్షించారు. బాధ్యతాయుతమైన విధుల్లో ఉంటూనే ప్రజలతో మమేకమవుతూ ఫ్రెండ్లీ పోలీసింగ్‌కు నిదర్శనంగా నిలుస్తున్న సిబ్బంది అందరికీ ఆమె అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సన్మానం పొందిన పోలీస్ సిబ్బందితో పాటు స్టేషన్ పరిధిలోని ఇతర సిబ్బంది, బీసీ సంక్షేమ సంఘం ప్రతినిధులు, స్థానిక ప్రజలు పాల్గొని అవార్డు గ్రహీతలకు తమ శుభాకాంక్షలు తెలియజేశారు.



ఇంకుడు గుంతలతోనే జలసిరి

-- నీటి సంరక్షణలో భాగస్వాములు కావాలి

-- మున్సిపల్ కమీషనర్ కిషన్

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:

భవిష్యత్తులో ఎదురయ్యే వర్షాభావ పరిస్థితులను, నీటి ఎద్దడిని సమర్థవంతంగా ఎదుర్కోవాలంటే ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా భూగర్భ జలాల పెంపునకు నడుం బిగించాలని హుజురాబాద్ మున్సిపల్ కమిషనర్ బి. కిషన్ పిలుపునిచ్చారు. సోమవారం హుజూరాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో కేంద్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మక కార్యక్రమం క్యాచ్ ద రెయిన్ ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఇంకుడు గుంతలను ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించి మాట్లాడుతూ... ప్రకృతి ప్రసాదించే వర్షపు నీటిని వృథాగా పోనివ్వకుండా ప్రతి బొట్టునూ ఒడిసిపట్టడం ద్వారానే భూగర్భ జల మట్టాలను గణనీయంగా పెంచుకోవచ్చని స్పష్టం చేశారు. మారుతున్న కాలానికి అనుగుణంగా వర్షపాతం తగ్గుతోందని, ఇలాంటి తరుణంలో ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలతో పాటు ప్రతి ఒక్కరూ తమ ఇళ్లలో కూడా ఇంకుడు గుంతలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. నీటి ప్రాముఖ్యతను గుర్తించి, రాబోయే తరాలకు తాగునీటి కొరత లేకుండా చూడాల్సిన బాధ్యత మనందరిపై ఉందంటూ నీటిని వృథా చేయబోమని, పర్యావరణాన్ని కాపాడుతామని విద్యార్థులతో ఆయన ప్రతిజ్ఞ చేయించారు. మండల విద్యాధికారి (ఎంఈఓ) విడపు శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే నీటి సంరక్షణపై అవగాహన పెంపొందించుకోవాలని, ప్రతి ఒక్కరూ తమ ఇళ్ల వద్ద, గ్రామాల్లో నీటి పొదుపుపై అవగాహన కల్పించేలా రాయబారులుగా మారాలని కోరారు. పాఠశాలల్లో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం వల్ల పిల్లల్లో సామాజిక స్పృహ పెరుగుతుందని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు (హెచ్ఎం) సత్య ప్రసాద్, మున్సిపల్ టౌన్ ప్లానింగ్ సూపర్‌వైజర్ శ్రీకాంత్, ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీర్ పోలు వినయ్, పాఠశాల ఉపాధ్యాయ బృందం, పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



నేరాలు-దారుణాలు

సీనియర్ జర్నలిస్ట్ కుడికాల సురేష్‌కు మాతృవియోగం

-- ప్రముఖుల సంతాపం

జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాత వార్త:

హుజూరాబాద్ పట్టణానికి చెందిన ప్రముఖ సీనియర్ పాత్రికేయుడు కుడికాల సురేష్ కుటుంబంలో తీవ్ర విషాదం నెలకొంది. ఆయన మాతృమూర్తి కుడికాల లక్ష్మీదేవి (86) ఆదివారం రాత్రి కన్నుమూశారు. గత కొంతకాలంగా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న ఆమెను కుటుంబ సభ్యులు మెరుగైన చికిత్స నిమిత్తం హన్మకొండలోని మెడికవర్ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ ఆదివారం రాత్రి హఠాత్తుగా గుండెపోటు రావడంతో ఆమె తుదిశ్వాస విడిచారు. మృతురాలికి ముగ్గురు కుమారులు (రమేష్, సురేష్, అశోక్), ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. సీనియర్ జర్నలిస్ట్ సురేష్ తల్లి మరణవార్త తెలియడంతో హుజూరాబాద్‌లోని జర్నలిస్టు లోకం, స్థానిక ప్రముఖులు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

-- తరలివచ్చిన రాజకీయ, అధికారిక ప్రముఖులు...

లక్ష్మీదేవి మృతి పట్ల హుజూరాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్ బాబులు సురేష్‌కు ఫోన్ చేసి పరామర్శించారు. వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అలాగే హుజూరాబాద్ ఏసీపీ వాసంశెట్టి మాధవి, మున్సిపల్ చైర్‌పర్సన్ రొంటాల సుహాసిని, ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్ తదితరులు లక్ష్మీదేవి భౌతికకాయాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. మున్సిపల్ కౌన్సిలర్లు కోయల్కార్ భారతి, ఇల్లందుల సమ్మయ్య, బొరగాల మొగిలి, ఖలీద్ హుస్సేన్, మాజీ కౌన్సిలర్లు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, చింత శ్రీనివాస్, రాజకీయ నాయకులు కోయల్కార్ బాలాజీ, వేల్పుల రత్నం, చందా గాంధీ, ప్రభాకర్, రవీందర్, టీఎస్ సింగ్, కిషన్, అశోక్, నారాయణ రెడ్డి, చక్రపాణి తదితరులు సురేష్ కుటుంబాన్ని పరామర్శించిన వారిలో ఉన్నారు.



-- జర్నలిస్ట్ సంఘాల సంతాపం...

తమ సహచర జర్నలిస్ట్ సురేష్‌కు మాతృవియోగం కలగడం పట్ల హుజురాబాద్ ప్రెస్ క్లబ్ తీవ్ర సంతాపం ప్రకటించింది. ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కాయిత రాములు, సీనియర్ జర్నలిస్టులు ఆవునూరి సమ్మయ్య, పరాంకుశం కిరణ్ కుమార్, గడ్డం ధర్మారెడ్డి, మండల యాదగిరి, మక్సూద్, నరసింహారెడ్డి, హర్షవర్ధన్, శ్రీనివాస్, సాగర్, రవీందర్ రెడ్డి, కొండల్ రెడ్డి, బాపూరావు, వెంకట్ రెడ్డి, మహేష్, దేవేందర్, కుమార్, గోపాల్ రావు సహా పలువురు పాత్రికేయులు లక్ష్మీదేవి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, శోకతప్త హృదయంతో నివాళులు అర్పించారు.

ఘనంగా సమీకృత ఇన్ సర్వీస్ ఉపాధ్యాయుల శిక్షణ ప్రారంభం

హుజూరాబాద్ టౌన్, ప్రభాత వార్త:

స్థానిక పీఎం శ్రీ ఉన్నత పాఠశాలలో మొదటి విడత సమీకృత ఇన్‌సర్వీస్ ఉపాధ్యాయుల మూడు రోజుల శిక్షణ కార్యక్రమం సోమవారం ప్రారంభమైంది. ఈ శిక్షణ ఈ నెల 20 నుండి 22 వరకు కొనసాగుతుందని మండల విద్యాధికారి విడపు శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ మండల స్థాయి శిక్షణలో ఉపాధ్యాయులకు కీలక అంశాలపై అవగాహన కల్పిస్తున్నారు. విద్యార్థులలో అభ్యసన ఫలితాలను మెరుగుపరచడం, ఎఫ్ఎల్ఎన్ అమలు, జాతీయ విద్యా విధానం (ఎన్ఈపి - 2020) లక్ష్యాల సాధనపై ప్రత్యేక దృష్టి పెట్టారు. ముఖ్యంగా భాష, గణిత సబ్జెక్టులలో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి, వారికి రెమెడియల్ బోధన ద్వారా ప్రత్యేక శిక్షణ ఎలా అందించాలో ఉపాధ్యాయులు ఇక్కడ నేర్చుకుంటారని తెలిపారు. ఈ విద్యా సంవత్సరంలో తమ మండలాన్ని జిల్లా స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిపేలా ఉపాధ్యాయులందరూ అంకితభావంతో పనిచేసి, విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి కోర్సు కోఆర్డినేటర్‌గా వ్యవహరిస్తున్న ఇంచార్జీ, ప్రధానోపాధ్యాయులు తిరునహరి పవన్ కుమార్ మాట్లాడుతూ... సర్వీస్‌లో ఎన్ని శిక్షణలు తీసుకున్నప్పటికి వాటిని తరగతి గది స్థాయిలో అమలు చేయడమే ప్రధానమన్నారు. తమ పాఠశాలలో శిక్షణ సజావుగా సాగేందుకు అన్ని సౌకర్యాలు కల్పించినట్లు తెలిపారు. ఈ శిక్షణకు అల్లి శ్రీనివాస్, పట్టేం శ్రీనివాస్, తంగళ్ళపల్లి శ్రీనివాస్ రిసోర్స్ పర్సన్స్‌గా వ్యవహరిస్తున్నారు. మండల పరిధిలో మొత్తం 73 మంది ఉపాధ్యాయులకు గాను, మొదటి విడతలో భాగంగా తొలి రోజు 35 మంది ఉపాధ్యాయులు ఈ శిక్షణ కార్యక్రమానికి హాజరయ్యారు.

మధ్యాహ్న భోజన కార్మికుల కు కనీస వేతనంకై పోరాడుదాం

కోరుట్ల, ప్రభాతవార్త :



జిల్లాలోని ప్రభుత్వ స్కూళ్లలో చదువుతున్న విద్యార్థులకు భోజనం పెట్టే పథకం అయినటువంటి మధ్యాహ్న భోజనం పథకం కార్మికుల సమస్యలు పరిష్కరించాలని జిల్లా విద్యాశాఖ అధికారికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజనం పథకం వర్కర్ ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కె. రజిత మాట్లాడుతూ రాష్ట్రంలో దాదాపు 50 వేల మంది కార్మికులు పనులు చేయుచున్నారని, ప్రస్తుతం కేవలం నెలకు 3000 మాత్రమే జీతం చెల్లిస్తున్నారని, వారంలో మూడు రోజులు విద్యార్థులకు కోడిగుడ్డు ఇవ్వాలని నిబంధన ఉండగా ప్రస్తుతం ప్రభుత్వం గుడ్డుకు ఆరు రూపాయలే చెల్లిస్తున్నారన్నారు. మార్కెట్లో గుడ్డు ధర ఎనిమిది రూపాయలు ఉన్నదని ఇలాంటి పరిస్థితుల్లో కార్మికులు తమ జీవితంలో నుంచి వెచ్చించి విద్యార్థులకు భోజనం అందిస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి కనీస సోయి లేకుండా కార్మికుల జీతాల పెంపుదల గాని, వంటకు సరిపడా వస్తువుల సరఫరాకు గాని, ముందుకు రాకపోవడం సిగ్గుచేటని విమర్శించారు. ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు కటికరెడ్డి బుచ్చన్న యాదవ్ మాట్లాడుతూ ఒకవైపు రాష్ట్ర ముఖ్యమంత్రి విద్యార్థులకు అల్పాహారం కూడా అందిస్తామని, మధ్యాహ్న భోజనం ప్రభుత్వ కాలేజీల్లో కూడా అమలు చేస్తామని గొప్పలు చెప్పుకుంటున్నప్పటికీ ఆచరణ సాధ్యం కావడం లేదని వారు విమర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు బొజ్జ సాయిలు, ఏఐటీయూసీ నాయకులు అల్లపు రాజు, హల్య తదితరులు పాల్గొన్నారు

ఎస్ఐఆర్ (సర్) పై బిఎల్ఓ లతో సమీక్ష సమావేశం

జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గాజంగి నందక్కాంగ్రెస్

పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు

కోరుట్ల, ప్రభాతవార్త :



కోరుట్ల పట్టణ జువ్వాడి కృష్ణారావు స్వగృహం జువ్వాడి భవన్లో కోరుట్ల నియోజకవర్గంలోని పలు మండలాల్లో జరుగుతున్న ప్రత్యేక ఇంటెన్సీ రివిజన్ ఎస్ఐఆర్ ప్రక్రియపై బిఎల్ఓ లతో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గాజంగి నందయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు ల ఆధ్వర్యంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్ ఐ ఆర్ ప్రక్రియలో భాగంగా ఎన్యుమరేషన్ పారాలను డిజిటలైజేషన్ అయ్యేవిధంగా బూతు స్థాయి నాయకులు బిఎల్ఓ లు పూర్తి సహాయ సహకారాలు అందించాలని, ఎన్యుమరేషన్ ఫారాలు 100శాతం డిజిటలైజేషన్ అయ్యేలా చూసుకోవాలని అర్హులైన ఏ ఒక్కరి ఓటు కూడా తొలగించబడకుండా ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. ప్రజలకు ఏ అనుమానాలు ఇబ్బందులు ఎదురైనా బిఎల్ఓ లు పూర్తిస్థాయి బాధ్యత తీసుకొని వారికి సహకరించాలని సూచించారు. స్పెషల్ ఇంటెన్సివ్ రెవిషన్ అనేది భారత ఎన్నికల సంఘం (ఈసిఐ) ఓటరు జాబితాలను క్షుణ్ణంగా సవరించి శుద్ధి చేయడానికి చేపట్టిన ఒక ప్రత్యేక సమగ్ర ప్రక్రియ అని డూప్లికేట్ నకిలీ మరణించిన ఓటర్ల పేర్లను తొలగించి అర్హులైన ప్రతి ఒక్కరినీ ఓటరుగా చేర్చడం ముఖ్యమన్నారు. ఈ సమావేశంలో కోరుట్ల మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్, మెట్పల్లి మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి, కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్, పీసీసీ కార్యదర్శి బండ శంకర్, కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు కొంతం రాజం, వివిధ గ్రామాల సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు, కార్యకర్తలు బిఎల్ఓ లు తదితరులు పాల్గొన్నారు.

ఎన్యుమరేషన్ ఫారమ్స్ హెల్ప్ డెస్క్ పై అవగాహన

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :



బీజేపీ పట్టణ ప్రధాన కార్యదర్శి మ్యాకల గణేష్ ఆధ్వర్యంలో బీఎల్ఓ లక్ష్మి, రాజమణి, సర్ సూపర్వైజర్ ప్రసాద్ తో కలిసి స్థానిక 12వ వార్డ్ బీజేపీ ఆఫీస్ లో సర్ కార్యక్రమం పై ఎన్యుమరేషన్ ఫారమ్స్ హెల్ప్ డెస్క్ ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఓటర్లకు అవగాహన కల్పించడం తో పాటు ఎన్యుమరేషన్ పారమ్స్ పూర్తి చేసి బీఎల్ఓ లకు అందజేశారు. ఎన్యుమరేషన్ పారమ్స్ పొందిన ప్రతి ఓటరు దానిని పూర్తి చేసి తిరిగి బీఎల్ఓ లకు ఇవ్వాలని, ఇవ్వని సందర్భంలో ఓటు హక్కు కోల్పోయే ప్రమాదం ఉందని తెలిపారు.

వరద కాలువ ద్వారా సాగునీరు అందించాలని రైతుల ధర్నా

మల్యాల క్రాస్ రోడ్డు వద్ద ఉద్రిక్తం

బీ ఆర్ ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాజీ మంత్రి జీవన్ రెడ్డి,

చొప్పదండి మాజీ ఎమ్మెల్యే రవిశంకర్ లను

అదుపులోకి తీసుకున్న పోలీసులు

మల్యాల /ప్రభాతవార్త





జగిత్యాల కరీంనగర్ ప్రధాన మార్గంలోని మల్యాల క్రాస్ రోడ్డు వద్ద సోమవ్వార వరద కాలువ ద్వారా పంటల సాగుకు నీటిని విడుదల చేయాలని రైతు ఐక్య వేదిక ఆధ్వర్యంలో మహాధర్నా నిర్వహించారు, రైతులు ఆధ్వర్యంలో రాజకీయాలకతీతంగా జరిగిన ధర్నా లో వర్షాలు లేక వరినాట్లు వేయలేకపోతున్నామని తమ పంటల సాగు కు వరద కాలువ నీరే శరణ్యమని వారు పేర్కొన్నారు,ప్రభుత్వం రైతు సమస్యలను నిరక్ష్యం వహిస్తే సహించేది లేదని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు, 122 కిలోమీటర్ల వరద కాలువ లో కేవలం రెండు టీఎంసీల నీటిని విడుదల చేస్తే పంటలకు సాగునీరు అందుతుందని, రెండు టీఎంసీల నీటిని వెంటనే విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు, వరద కాలువ లో నీరడుగంటిపోయి సాగు తో పాటు తాగు నీటికి ఇబ్బందులు ఎదురయ్యాయని, ఈ కాల్వ పై వందలాది రైతు కుటుంబాలు ఆధారపడి ఉన్నారని రైతులకు వరద కాలువ మాత్రమే శరణ్యమని వెంటనే వరదకాలవ లో సాగునీటి కోసం రెండు టీఎంసీల నీటిని విడుదల చేయాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు, 15 రోజుల్లోగా తమ సమస్య పరిష్కరించకుంటే కొండగట్టు నుండి మొదలుకొని జిల్లా కేంద్ర ను వరకు రైతుల ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముట్టడి చేస్తానని కూడా వారు పేర్కొన్నారు, ఇదిలా ఉండగా, రైతులు సాగునీటి కోసం చేస్తున్న ఆందోళన పై అటు జగిత్యాల నుండి బి ఆర్ ఎస్ ప్రధాన కార్యదర్శి మాజీ మంత్రి టీ,జీవన్ రెడ్డి రైతులకు సంఘీభావం తెలిపేందుకు బయలుదేరుగా రాజారం వి.ఆర్.కె కాలేజీ సమీపంలోనే పోలీసులు అడ్డగించగా రైతు సమస్యలపై మాట్లాడే హక్కు లేదా అంటూ జీవన్ రెడ్డి పోలీసుల తీరుపై మండిపడ్డారు, దీంతో మార్గమధ్యంలో వాహనాల రాకపోకలు నిలిచిపోవడంతో ఆయన్ని పోలీసులు బలవంతంగా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు, కాగా విషయం తెలుసుకున్న చొప్పదండి మాజీ ఎమ్మెల్యే రవిశంకర్ కూడా రైతులకు మద్దతుగా బయలుదేరడంతో కొండగట్టు సమీపంలో పోలీసులు ఆయనను అడ్డగించి పోలీసు వాహనంలో ఎక్కించారు, ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే రవిశంకర్ తామురైతు సమస్యలపై మాట్లాడే స్వేచ్ఛ కూడా లేదా అని పోలీసుల తో వాగ్వాదం చేశారు,ఇదిలా ఉండగా రైతులు చేపట్టిన సాగునీటి కోసం ధర్నా మాజీ మంత్రి మాజీ ఎమ్మెల్యే ముందస్తు అరెస్టులతో ఉద్రిక్తంగా మారింది,

కోరుట్ల వార్త

విద్యార్థులకు క్రీడా సామగ్రి పంపిణీ

కోరుట్ల, ప్రభాతవార్త :



రిటైర్డ్ అగ్రికల్చర్ ఆఫీసర్ డి.రాజేశ్వర్ జన్మదినాన్ని పురస్కరించుకొని లయన్స్ క్లబ్ ఆఫ్ కోరుట్ల ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ప్రైమరీ స్కూల్ (గడి) విద్యార్థులకు క్రికెట్ కిట్లు, క్యారమ్ బోర్డులు, చెస్ బోర్డులతో సహా అన్ని రకాల ఆట వస్తువులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల్లో క్రీడాస్ఫూర్తిని పెంపొందించేందుకు ఇటువంటి సేవా కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు గుంటుక మహేశ్, కార్యదర్శి బెజ్జంకి శ్రీనివాస్ రావు, పడాల నారాయణ గౌడ్, పిడుగు గుణకర్ రెడ్డి, గంగుల రాజశేఖర్, పి. రవికుమార్ రెడ్డి, కల్లెం గంగారెడ్డి, కె. రాజేంద్ర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణిలో 16 దరఖాస్తులు

కోరుట్ల, ప్రభాతవార్త :



పట్టణంలోని రెవెన్యూ డివిజినల్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో 16 దరఖాస్తులు వచ్చినట్లు ఆర్డీఓ జీవాకర్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా రెవెన్యూ డివిజనల్ అధికారి యల్. జీవాకర్ రెడ్డి మాట్లాడుతూ పలు సమస్యల పరిష్కారం కోరుతూ డివిజన్ కేంద్రంతో పాటు డివిజన్ లోని పలు మండలాల నుండి ప్రజల సమస్యలు విన్నవించుకోడానికి ప్రజావాణికి వచ్చారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పై సమగ్ర విచారణ చేపట్టి పరిష్కారానికి చొరవ చూపాలన్నారు. ఆర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పెండింగ్ లో ఉంచకుండా త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. డివిజన్ స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కోరుట్ల బ్రాహ్మణ సంఘ అధ్యక్షుని గా భరద్వాజ్ శర్మ

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :



పట్టణంలో స్థానిక ఉమామహేశ్వర స్వామి దేవాలయంలో జరిగిన బ్రాహ్మణ సంఘ సభ్యుల సమావేశం లో సంఘ అధ్యక్షునిగా ఎన్నికల పరిశీలకులు బ్రహ్మన్నగారి శంకర్ శర్మ, పాలెపు రామకృష్ణ శర్మ ల ఆధ్వర్యంలో పట్టణ పురోహితులు మహాదేవస్వామి దేవాలయ ప్రధాన అర్చకులు పాలెపు కార్తీక్ భరద్వాజ శర్మ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ నూతన కార్యవర్గం రెండు సంవత్సరాల కాలానికి పని చేస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు మాట్లాడుతూ సంఘ సభ్యుల సహకారంతో సంఘ అభివృద్ధికి పాటుపడుతానని అన్నారు. ఈ కార్యక్రమం లో ఫణింద్ర శర్మ, రమేష్ శర్మ, కిషన్ శర్మ, శ్రీధర్ శర్మ, నితిన్, అరుణ్ శర్మ, రంగాచార్య, పూర్ణ చందర్, అశోక్ రావు, దివాకర్, యశ్విన్, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

ఆపదలో అండగా నిలిచిన గ్రామం మృతుడి కుమార్తెకు 1,66 వేల ఆర్థిక సాయం

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండలం రూరల్ హబ్సీపూర్ గ్రామంలో మానవత్వం పరిమళించింది. గ్రామానికి చెందిన దావనపల్లి గవాస్కర్ ఇటీవల అనారోగ్య కారణాలతో ఆత్మహత్యకు పాల్పడ్డారు.ఆయన అకాల మరణంతో ఆ కుటుంబం తీవ్ర ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయింది. విషయం తెలుసుకున్న గ్రామస్తులు,ఎల్లలు దాటిన బంధాలు,మిత్రులు ఆ కుటుంబాన్ని ఆదుకోవడానికి ముందుకొచ్చారు.గల్ఫ్ దేశాల్లో స్థిరపడిన ఎన్ఆర్ఐలు, గ్రామస్తులు కలిసి 75,000, సింగపూర్ లో ఉంటున్న గ్రామవాసులు 58,500, అలాగే మృతుడి పదో తరగతి పూర్వ విద్యార్థుల మిత్రులు 32,500 ఆర్థిక సాయాన్ని సేకరించారు. ఇలా మొత్తంగా సమకూరిన 1,66,000 రూపాయల ఆర్థిక సాయాన్ని కేవలం తాత్కాలిక అవసరాలకు పరిమితం చేయకుండా,మృతుడి చిన్నారి కుమార్తె భవిష్యత్తుకు భరోసానిచ్చేలా సుకన్య సమృద్ధి యోజన పథకంలో డిపాజిట్ చేశారు.కష్టకాలంలో ఉన్న కుటుంబానికి కొండంత అండగా నిలవడమే కాకుండా,ఒక పాప భవిష్యత్తుకు మార్గం సుగమం చేసిన వారి దాతృత్వాన్ని స్థానికులు కొనియాడారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఇండ్ల జమున రాజేందర్, మాజీ ఎంపీటీసీ ముస్కు దామోదర్ రెడ్డి,బొడ్డు గంగాధర్,దుంపటి శేఖర్,ఉమేందర్,నాగుల శ్రీనివాస్,బుర్ర శ్రీకాంత్,అనిల్ కుమార్,సంతోష్, మహేష్,అంజయ్య తదితరులు పాల్గొని కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేశారు.

గ్రీవెన్స్ డే సందర్భంగా ప్రజా ఫిర్యాదులను పరిశీలించిన జిల్లా ఎస్పీ శ్రీలాల్ అశోక్ కుమార్

బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలని అధికారులకు ఆదేశం

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: ప్రజల సౌకర్యార్థం నిర్వహించే



గ్రీవెన్స్ డే లో బాగంగా సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 21 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి ఫిర్యాదులపై తక్షణ చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని ఆదేశించారు. ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడడం జరుగుతోందని తెలిపారు.



రేచపల్లిలో వైభవంగా జగన్నాథ స్వామి బ్రహ్మోత్సవాలు

శాస్త్రోక్తంగా రథోత్సవం, పుష్పయాగం

సారంగాపూర్ ప్రభాత వార్త :



సారంగా పూర్ మండలంలోని రేచపల్లి గ్రామంలో వెలసిన శ్రీ జగన్నాథ, భూదేవి, నీలాదేవి సమేత స్వామి వారి వార్షికోత్సవ బ్రహ్మోత్సవాలు సోమవారం అత్యంత వైభవంగా ముగిశాయి. ఉత్సవాల చివరి రోజున ఆలయంలో రథోత్సవం, చక్రతీర్థం, పుష్పయాగ వేడుకలను అర్చకులు శాస్త్రోక్తంగా, నయనానందకరంగా నిర్వహించారు. ఈ ఆధ్యాత్మిక వేడుకలను తిలకించేందుకు మండల పరిధిలోని భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.శాస్త్రోక్తంగా సాగిన వేడుకలు:ఉదయం వేళల్లో:ఆరాధనలు: స్వామివారికి ప్రాతఃకాల ఆరాధన, బాలభోగ నివేదనలను భక్తిశ్రద్ధలతో సమర్పించారు.హోమాలు: యాగశాలలో నిత్య హోమము, యాగశాల బలి కార్యక్రమాలు నిర్వహించారు.ప్రధాన ఘట్టం: బ్రహ్మోత్సవాల ముగింపు సూచికగా మహా పూర్ణాహుతి, బలిహరణం వేడుకలు జరిగాయి.తీర్థోత్సవం: స్వామివారికి చక్రతీర్థోత్సవం, ఆరగింపు, మహా హారతి సమర్పించి భక్తులకు తీర్థప్రసాద గోష్టి (ప్రసాద వితరణ) నిర్వహించారు.సాయంత్రం వేళల్లో:స్తోత్ర పారాయణం: భక్తులు భక్తిశ్రద్ధలతో విష్ణు సహస్ర నామ పారాయణం చేశారు.విశేష పూజలు: అత్యంత పవిత్రమైన శ్రీ పుష్ప యా గం, ద్వాదశారాధన సేవలు వైభవంగా జరిగాయి.ముగింపు ఘట్టం: ధ్వజపట అవరోహణ, దేవతోద్వాసన, సప్త వర్ణములు కార్యక్రమాలను పూర్తి చేశారు.ఆశీర్వచనములు: అనంతరం ఏకాంత సేవ, మంగళాశీర్వచనము నిర్వహించి, ఉత్సవాన్ని జరిపించిన ఋత్విక్ సన్మానమును ఆలయ కమిటీ ఘనంగా చేసింది.పోలీసుల ప్రత్యేక బందోబస్తు:రథోత్సవం మరియు బ్రహ్మోత్సవాల ముగింపు వేడుకలకు భక్తులు భారీగా తరలివచ్చిన నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సారంగాపూర్ ఎస్సై గీత,బీర్పూర్ ఎస్సై రాజు ఆధ్వర్యంలో గట్టి పోలీస్ బందోబస్తు నిర్వహించారు. భక్తులకు ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, అర్చకులు, మరియు స్థానిక భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ జగన్నాథ స్వామి వారి కృపాకటాక్షాలను పొందారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ నిర్వాహకులు అన్ని రకాల ఏర్పాట్లు చేశారు.

ప్రజాస్వామ్యాన్ని గొంతునొక్కే ప్రయత్నం..!..

రైతుల కోసం నిలబడితే అరెస్టులా..?..

మాజీ మంత్రి జీవన్‌రెడ్డిని వెంటనే విడుదల చేయాలి: మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్

కొడిమ్యాల, ప్రభాతవార్త:

రైతుల సమస్యలను ప్రస్తావించిన వారిపై కాంగ్రెస్ ప్రభుత్వం నిర్బంధ రాజకీయాలకు పాల్పడుతోందని చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ప్రజాస్వామ్యంలో ప్రజల తరపున మాట్లాడే హక్కును కూడా హరించే విధంగా ప్రభుత్వం వ్యవహరిస్తోందని ఆయన ఆరోపించారు. చొప్పదండి నియోజకవర్గంలోని మల్యాల మండలంలో వరద కాలువ ద్వారా నీరు అందక నారు మడులు ఎండిపోతుండటంతో రైతులు ఆందోళనకు దిగారు. వారికి సంఘీభావం ప్రకటించి, వెంటనే నీటిని విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసేందుకు వెళ్తున్న మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్‌ను పోలీసులు మార్గమధ్యంలో అడ్డుకుని ప్రివెంటివ్ అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా పోలీసులతో కొంతసేపు వాగ్వాదం చోటుచేసుకుంది. ఇదే సమయంలో రైతులకు మద్దతుగా వచ్చిన మాజీ మంత్రి తాటిపర్తి జీవన్‌రెడ్డిని కూడా పోలీసులు అరెస్టు చేసినట్లు తెలుసుకున్న బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు కరీంనగర్-జగిత్యాల ప్రధాన రహదారిపై జేఎన్టీయూ సమీపంలోని దొంగలమర్రి వద్ద రాస్తారోకో నిర్వహించారు. జీవన్‌రెడ్డిని వెంటనే విడుదల చేయాలని నినాదాలు చేశారు. దీంతో పోలీసులు ఆందోళనకారులను అదుపులోకి తీసుకుని గంగాధర పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా సుంకె రవిశంకర్ మాట్లాడుతూ, రైతుల పంటలు ఎండిపోతుంటే నీళ్లు ఇవ్వాల్సిన ప్రభుత్వం, సమస్యలను ప్రస్తావించిన నాయకులను అరెస్టు చేయడంలో మాత్రం ముందుంటోంది. ఇది ప్రజాస్వామ్యానికి తూట్లు పొడిచే చర్య. కాంగ్రెస్ ప్రభుత్వం నిర్బంధాలతో ఉద్యమాలను అణచివేయాలని చూస్తే చూస్తూ ఊరుకోం. రైతులకు వెంటనే వరద కాలువ నీటిని విడుదల చేయాలి. లేకపోతే రాష్ట్రవ్యాప్తంగా రైతులతో కలిసి భారీ ఉద్యమాలకు శ్రీకారం చుడతామని హెచ్చరించారు. ప్రభుత్వం వెంటనే రైతుల ఇబ్బందులను గుర్తించి సాగునీటి సమస్యను పరిష్కరించాలని, మాజీ మంత్రి జీవన్‌రెడ్డితో పాటు అరెస్టు చేసిన నాయకులందరినీ బేషరతుగా విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో రైతులకు వ్యవసాయ శాఖ సూచనలు

ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో రైతులకు వ్యవసాయ శాఖ సూచనలు..

గౌరాపూర్‌లో అవగాహన కార్యక్రమం..

వరి సాగు తగ్గించి ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి పెట్టాలని పిలుపు

కొడిమ్యాల, ప్రభాతవార్త: కొడిమ్యాల మండలంలోని గౌరాపూర్



గ్రామపంచాయతీలో రైతులకు ఎల్‌నినో ప్రభావం, నీటి వనరుల పరిస్థితి మరియు ప్రత్యామ్నాయ పంటల సాగుపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల వ్యవసాయ అధికారి జ్యోతి హాజరై రైతులతో నేరుగా మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ప్రస్తుతం ఎల్‌నినో ప్రభావంతో రాష్ట్రవ్యాప్తంగా వర్షపాతం అనిశ్చితంగా మారిందని, దీని ప్రభావం భూగర్భ జలాలపై స్పష్టంగా కనిపిస్తోందని తెలిపారు. అనేక ప్రాంతాల్లో బోర్లలో నీటి మట్టాలు తగ్గుతున్నాయని, చెరువులు కూడా ఆశించిన స్థాయిలో నిండడం లేదని వివరించారు. చివరి దశలో వర్షాలు కురిసినా, చెరువులు పూర్తిస్థాయిలో నిండే అవకాశాలు తక్కువగా ఉన్నాయని చెప్పారు. ఈ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రైతులు మొత్తం భూమిలో వరి సాగు చేయకుండా, కొంత విస్తీర్ణంలో తక్కువ నీటితో సాగు చేయగల పంటలను ఎంచుకోవాలని సూచించారు. తక్కువ నీటితో సాగు చేయదగిన పంటలు జొన్న, పెసలు, మినుములు, కంది, పొద్దుతిరుగుడు, ఆముదం ఈ పంటలు తక్కువ నీటి వినియోగంతో మంచి దిగుబడులు ఇచ్చే అవకాశం ఉండటంతో పాటు, నీటి కొరత సమయంలో రైతులకు ఆర్థిక భద్రత కల్పిస్తాయని అధికారులు తెలిపారు. అలాగే ఆయిల్ పామ్ సాగు, కూరగాయల సాగు, ఫారం పాండ్స్ (వ్యవసాయ క్షేత్రాల్లో నీటి కుంటలు) ఏర్పాటు వల్ల కలిగే ప్రయోజనాలపై కూడా రైతులకు వివరించారు. వర్షపు నీటిని నిల్వ చేసుకోవడం ద్వారా భవిష్యత్‌లో సాగునీటి అవసరాలను కొంతవరకు తీర్చుకోవచ్చని సూచించారు. అనంతరం మండల వ్యవసాయ అధికారి పి. జ్యోతి, ఏఈఓ రాజేష్‌తో కలిసి పత్తి, కంది పంటలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పంటల ప్రస్తుత స్థితి, ఎరువుల వినియోగం, నీటి నిర్వహణ, చీడపీడల నివారణ వంటి అంశాలపై రైతులకు ప్రత్యక్షంగా సూచనలు అందించారు. రాబోయే రోజుల్లో నీటి లభ్యత మరింత తగ్గే అవకాశం ఉన్నందున, రైతులు నీటిని పొదుపుగా వినియోగిస్తూ పంటల ప్రణాళిక రూపొందించుకోవాలని వ్యవసాయ శాఖ విజ్ఞప్తి చేసింది. వరి సాగును కొంత మేర తగ్గించి, ప్రత్యామ్నాయ పంటల వైపు మొగ్గు చూపడం ద్వారా నష్టాలను తగ్గించుకోవచ్చని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బండ శ్రీనివాస్ రెడ్డి, ఏఈఓ రాజేష్, పంచాయతీ కార్యదర్శి పావని గ్రామానికి చెందిన పలువురు రైతులు పాల్గొన్నారు.



షుగర్ ఫ్యాక్టరీపై నిరాధార ఆరోపణలు మానుకోవాలి

నిరూపిస్తే ఎమ్మెల్యే పదవికి రాజీనామాకు సిద్ధం: బీఆర్ఎస్ నాయకులు





మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త : మెట్‌పల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం బీఆర్ఎస్ నాయకులు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఆదివారం కావేరి గార్డెన్స్‌లో జరిగిన కార్యక్రమంలో డాక్టర్ రఘు కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్, మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావుపై షుగర్ ఫ్యాక్టరీ అంశంలో చేసిన వ్యాఖ్యలు పూర్తిగా అనుచితమైనవని విమర్శించారు.షుగర్ ఫ్యాక్టరీ విషయంలో డాక్టర్ రఘు చేసిన ఆరోపణలు వాస్తవమని ఆధారాలతో నిరూపిస్తే, ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ఆధారాలు లేకుండా ప్రజలను తప్పుదోవ పట్టించే వ్యాఖ్యలు చేయడం తగదన్నారు. ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ గత రెండు దశాబ్దాలుగా ప్రజల మధ్య ఉంటూ నిరంతరం సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని బీఆర్ఎస్ నాయకులు పేర్కొన్నారు. కరోనా మహమ్మారి సమయంలో ఆక్సిజన్ కాన్సంట్రేటర్ల పంపిణీ, బాధిత కుటుంబాలను స్వయంగా పరామర్శించడం, వ్యాక్సినేషన్ కార్యక్రమాలను విజయవంతం చేయడంలో కీలక పాత్ర పోషించారని గుర్తు చేశారు. అలాగే ఉచిత క్యాన్సర్ నిర్ధారణ శిబిరాలు, వివిధ వైద్య శిబిరాల ద్వారా వేలాది మందికి వైద్య సేవలు అందించారని, నిరుద్యోగ యువత కోసం జాబ్ మేళాలు నిర్వహించి ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కృషి చేశారని వివరించారు. ప్రజాసేవ అంటే మాటల్లో కాకుండా చేతల్లో చూపిస్తున్న నాయకుడు ఎమ్మెల్యే సంజయ్ అని పేర్కొంటూ, మెట్‌పల్లి గ్రంథాలయంలో ప్రతిరోజూ చదువుకునేందుకు వచ్చే విద్యార్థులకు పూర్తిగా ఉచిత భోజన సదుపాయం కల్పిస్తున్నారని తెలిపారు. దీనిపై సందేహం ఉన్నవారు గ్రంథాలయాన్ని సందర్శించి స్వయంగా వాస్తవాలను తెలుసుకోవాలని సూచించారు. విద్యార్థులు ఆకలితో చదువుకు దూరం కాకూడదనే లక్ష్యంతో ఈ సేవను నిరంతరం కొనసాగిస్తున్నారని, అలాగే టీహబ్, టీవర్క్స్ వంటి ప్రతిష్టాత్మక సంస్థలకు విద్యార్థులను తీసుకెళ్లి ఆధునిక సాంకేతికత, స్టార్టప్‌లపై అవగాహన కల్పిస్తూ వారి భవిష్యత్తుకు దిశానిర్దేశం చేస్తున్నారని పేర్కొన్నారు. ప్రజల కోసం నిరంతరం సేవలందిస్తున్న నాయకులపై ఆధారాలు లేని ఆరోపణలు చేయడం మానుకోవాలని, అభివృద్ధి, సేవా కార్యక్రమాల ఆధారంగానే ప్రజలు తీర్పు ఇస్తారని బీఆర్ఎస్ నాయకులు స్పష్టం చేశారు.

ఇంచార్జి డీపీఆర్ఓగా శ్రీనివాసాచారి

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :

రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంచార్జి డీపీఆర్ఓ గా శ్రీనివాసాచారి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారిగా వ్యవహరిస్తున్న శ్రీనివాసాచారి ఇంచార్జి డీపీఆర్ఓగా బాధ్యతలు స్వీకరించారు . సందర్భంగా వారు మాట్లాడుతూ జర్నలిస్టులకు అందుబాటులో ఉండి ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాల వివరాలను చేరవేస్తామని పేర్కొన్నారు. జర్నలిస్టులు, అధికారులను సమన్వయంతో పని చేస్తూ ముందుకు వెళ్తానని తెలిపారు. అర్హులైన జర్నలిస్టులకు అక్రిడిటేషన్లు జారీ చేస్తామని, త్వరితగతిన కార్డులు జారీ చేసేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని ఇంచార్జి డీపీఆర్ఓ స్పష్టం చేశారు.





వైభవంగా త్రిశక్తి ఆలయ వార్షికోత్సవ వేడుకలు

పాల్గొన్న జువ్వాడి కృష్ణారావు



మెట్‌పల్లి డివిజన్ ప్రభాతవార్త : కోరుట్ల నియోజకవర్గంలోని మెట్‌పల్లి పట్టణంలో త్రిశక్తి మాత ఆలయ వార్షికోత్సవ వేడుకలు సోమవారం భక్తిశ్రద్ధలతో అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు, మెట్ పల్లి మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి లు ఆలయాన్ని సందర్శించి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు ప్రసాదాన్ని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు జువ్వాడి కృష్ణా రావును శాలువాతో ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ, త్రిశక్తి మాత ఆశీస్సులతో ప్రజలందరూ సుఖశాంతులు, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. సమాజంలో ఆధ్యాత్మికత, సేవాభావాన్ని పెంపొందించడంలో ఆలయాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు ద్యావనపల్లి రాజారాం, ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని వార్షికోత్సవ వేడుకలను విజయవంతం చేశారు.

కోరుట్లలో మార్పు కోసమే నా పోరాటం

కవితమ్మ నాయకత్వమే ప్రజలకు భరోసా..!

నిత్యసాయి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, సామాజిక కార్యకర్త డాక్టర్ రఘు

(ప్రభాతవార్త, మెట్‌పల్లి డివిజన్)



కోరుట్ల నియోజకవర్గ రాజకీయాల్లో సంచలనం. గత 20 ఏళ్లుగా ప్రజాసేవలో ఉన్న డాక్టర్ రఘు తాజాగా తెలంగాణ రక్షణ సమితిలో చేరేందుకు సిద్ధమయ్యారు. ఈనెల 19న పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు కల్వకుంట్ల కవితమ్మ ఆధ్వర్యంలో అధికారికంగా చేరనున్నట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా "ప్రభాతవార్త"తో ఆయన ప్రత్యేకంగా మాట్లాడారు.

ప్రశ్న: డాక్టర్ , గతంలో బీజేపీలో సీనియర్ నేతగా ఉన్నారు. ఇప్పుడు పార్టీని ఎందుకు వీడాల్సి వచ్చింది?

జవాబు: చూడండి, రాజకీయం అంటే ప్రజాసేవ. నేను గత 20 సంవత్సరాలుగా నా జీవితాన్ని ప్రజలకు అంకితం చేశాను. అహర్నిశలు కష్టపడ్డాను. బీజేపీ నాపై ఉంచిన నమ్మకానికి ఎప్పటికీ రుణపడి ఉంటాను. కానీ కుటుంబంలాంటి పార్టీలో ఉంటూనే కొన్ని పరిస్థితులు మన చేతుల్లో లేవు. ముఖ్యంగా పార్లమెంట్ సెగ్మెంట్ స్థాయిలో కార్యకర్తల మాట వినే పరిస్థితి లేకుండా పోయింది. పార్టీ జాతీయ నాయకత్వం వల్ల నాకు ఎలాంటి ఇబ్బంది లేదు. కానీ గ్రౌండ్ లెవెల్‌లో పని చేసే కార్యకర్తలకు గుర్తింపు, గౌరవం లేకపోతే ఎలా? అందుకే మనసు ఒప్పుకోలేదు. నా వెంట నడిచిన ఒక్క కార్యకర్తకూ ఇబ్బంది కలగకూడదనే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నాను.

ప్రశ్న: తెలంగాణ రక్షణ సమితిని ఎందుకు ఎంచుకున్నారు? కవితమ్మ పై మీకున్న నమ్మకం ఏంటి?

జవాబు: ఈ రాష్ట్రంలో సామాజిక న్యాయం గురించి మాట్లాడే నాయకులు చాలా తక్కువ. కవితమ్మ గారు బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీల కోసం నిరంతరం పోరాడుతున్నారు. ఆమె నాయకత్వంలో ఒక స్పష్టమైన విజన్ ఉంది.

"రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో కవితమ్మ నే కింగ్ మేకర్" అని నేను గట్టిగా నమ్ముతున్నాను. ఎందుకంటే ప్రజలు ఆమె వైపు చూస్తున్నారు. అణగారిన వర్గాలకు ఆమె ఇచ్చే భరోసా వేరు. అందుకే ఈనెల 19న కవితమ్మ ఆధ్వర్యంలో తెలంగాణ రక్షణ సమితిలో చేరుతున్నాను.

ప్రశ్న: కోరుట్ల అసెంబ్లీ నుంచి పోటీ చేస్తారని ప్రచారం జరుగుతోంది. దీనిపై మీ క్లారిటీ ఏంటి?

జవాబు: అవును, 100 స్పష్టంగా చెప్తున్నాను. ఈసారి ఆత్మవిశ్వాసంతో, స్వేచ్ఛాయుత వాతావరణంలో, పూర్తి కమిట్మెంట్ తో కోరుట్ల అసెంబ్లీ బరిలో దిగుతున్నాను.

గత 20 ఏళ్లుగా నేను చేసిన సేవనే నా రాజకీయ బలం. మెట్‌పల్లి మున్సిపల్‌లో బీజేపీ జెండా ఎగరేయడానికి ప్రతి కార్యకర్త ఎంత కష్టపడ్డాడో అందరికీ తెలుసు. అదే స్ఫూర్తితో ఇప్పుడు కోరుట్లలో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలందరి మద్దతుతో ముందుకు వెళ్తాను.

ప్రశ్న: మీ రాజకీయ బలం ఏంటి? ప్రత్యర్థులను ఎలా ఎదుర్కొంటారు?

జవాబు: నాకు రాజకీయాల్లో ఎలాంటి గాడ్‌ఫాదర్ లేడు. ప్రజలే నా గాడ్‌ఫాదర్. ప్రజల ప్రేమ, విశ్వాసం, మద్దతు ఉన్నంతకాలం ఎలాంటి కుట్రలు, మోసాలు పనిచేయవు.

నేను డబ్బు కోసం రాజకీయాల్లోకి రాలేదు. నిత్యసాయి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా వేలాది మందికి సేవ చేశాను. ఆ రుణం తీర్చుకోవడానికే ఈ రాజకీయం. ప్రత్యర్థులు ఎవరైనా సరే, ప్రజల తీర్పే ఫైనల్.



ప్రశ్న: కోరుట్ల నియోజకవర్గంలో ప్రధాన సమస్యలు ఏంటి? గెలిస్తే మీ ప్రాధాన్యతలు ఏంటి?

జవాబు: కోరుట్లలో 3 ప్రధాన సమస్యలు ఉన్నాయి.

1. నిరుద్యోగం: యువతకు ఉపాధి అవకాశాలు లేవు. స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లు తెస్తాను.
2. ఆరోగ్యం: ప్రతి మండలంలో మెరుగైన వైద్య సౌకర్యాలు కల్పిస్తాను. నా వైద్య అనుభవం ఇక్కడ ఉపయోగపడుతుంది.
3. విద్య: పేద విద్యార్థులకు ఉచిత కోచింగ్, స్కాలర్‌షిప్‌లు ఇస్తాను.

ఇవే కాకుండా రైతులకు, చేనేత కార్మికులకు ప్రత్యేక పథకాలు తీసుకురావడం నా లక్ష్యం.

ప్రశ్న: కార్యకర్తలకు, ప్రజలకు మీ చివరి సందేశం ఏంటి?

జవాబు: రాజకీయంగా మన మార్గాలు వేరు కావచ్చు. కానీ నా అనుబంధం ప్రజలతో, కార్యకర్తలతో ఎప్పటికీ కొనసాగుతుంది. నన్ను ఆదరించిన కోరుట్ల ప్రజలకు, బీజేపీ కార్యకర్తలకు, పార్టీ అభిమానులకు హృదయపూర్వక ధన్యవాదాలు. ఇప్పుడు కొత్త ప్రయాణం మొదలు. ప్రజల ఆశీర్వాదంతో కోరుట్లలో మార్పు తీసుకువస్తాను. మనందరం కలిసి కవితమ్మ నాయకత్వంలో తెలంగాణను మరింత బలోపేతం చేద్దాం ఈనెల 19న మెట్‌పల్లిలో జరిగే చేరిక కార్యక్రమంలో పార్టీ శ్రేణులు, వివిధ సామాజిక వర్గాల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొననున్నారని డాక్టర్ రఘు తెలిపారు.

డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల పనులు పూర్తి చేయాలి

ఇల్లంతకుంట, ప్రభాతవార్త

మండల కేంద్రంలో గత ప్రభుత్వ హయాంలో నిర్మించిన డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల పనులను పూర్తి చేయాలనీ స్థానిక ఎంపిడివో శశికళ కు యువజన సంఘాల నాయకులు సోమవారం వినతిపత్రం అందించారు. 40 మంది లబ్ధిదారులకు కేటాయించినప్పటికీ, ఇప్పటికీ పనులు పూర్తికాకపోవడంతో వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారన్నారు. ఇండ్లలో డ్రైనేజీ, విద్యుత్, తాగునీరు తదితర మౌలిక సదుపాయాలు లేకపోవడంతో నివాసానికి అనుకూల పరిస్థితులు లేకపోయాయని లబ్ధిదారులు ఆవేదన వ్యక్తం చేశారన్నారు. కేటాయించిన ఇండ్లలో మిగిలిన పనులను వెంటనే పూర్తి చేసి, అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరారు. ఇళ్ల నిర్మాణం పూర్తికాకపోవడంతో ప్రభుత్వం కల్పించిన గృహాల ప్రయోజనం తమకు అందడం లేదని తెలిపారు. డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడం, విద్యుత్ కనెక్షన్లు



పూర్తికాకపోవడం, పరిసరాల్లో మౌలిక వసతుల కొరత కారణంగా అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని వివరించారు. స్థానిక ఎమ్మెల్యే ప్రత్యేక చొరవ తీసుకుని సంబంధిత అధికారులతో సమన్వయం చేసి మిగిలిన పనులను త్వరితగతిన పూర్తి చేయించాలని వినతిపత్రంలో కోరారు. యువజన సంఘాల నాయకులు తిరుపతి రెడ్డి, ప్రసన్న, అనిల్, కృష్ణ, శ్రీనివాస్, ప్రశాంత్, భూపేష్, చందు తదితరులు పాల్గొన్నారు.

చెడు వ్యసనాలకు విద్యార్థులు దూరంగా ఉండాలి

ఎస్ ఐ సిరిసిల్ల అశోక్

ఇల్లంతకుంట, ప్రభాతవార్త

విద్యార్థులుచెడు వ్యసనాలకు అలవాటు పడకూడదని స్థానిక ఎస్ ఐ అశోక్ పిలుపునిచ్చారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సి పాల్ దేవరాజు అధ్యక్షతన సోమవారం మాదకద్రవ్యాల దుర్వినియోగ నిరోధక అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. నేటి యువత మాదకద్రవ్యాల బారిన పడకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే శారీరక, మానసిక దుష్పరిణామాలను వివరించారు. ఎవరైనా మాదకద్రవ్యాలు తీసుకునే వారి వివరాలు తెలిస్తే వెంటనే 1908 టోల్‌ఫ్రీ నంబర్‌కు కాల్ చేసి సమాచారం అందించాలని కోరారు. ప్రతి ఒక్క విద్యార్థి కూడా ఒక యాంటీ డ్రగ్ సోల్జర్ గా మారి మాదకద్రవ్యాల నిర్మూలనలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా సైబర్ నేరాల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా వ్యవహరించాలని, సామాజిక మాధ్యమాల



వినియోగంలో జాగ్రత్తలు పాటించాలని పేర్కొన్నారు. పోలీసుల తనిఖీలు నిర్వహించే సందర్భంలో పాటించాల్సిన భద్రతా నియమాలపై అవగాహన కల్పించారు. అలాగే రహదారి భద్రత పై మాట్లాడుతూ, హెల్మెట్ ధరించడం, ట్రాఫిక్ నిబంధనలు పాటించడం, రోడ్డు ప్రమాదాలను నివారించే జాగ్రత్తలపై విద్యార్థులకు వివరించారు. బాలలపై లైంగిక వేధింపుల నిరోధక చట్టం గురించి వివరిస్తూ, చిన్నారులపై జరిగే వేధింపులను వెంటనే తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు లేదా పోలీసులకు తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో లెక్చరర్లు నయీముద్దీన్, మల్లారెడ్డి, శ్రీనివాస్, కిషోర్, లక్ష్మణ్, జీవన్, శంకరయ్య, విజయ్, విద్యార్థులు పాల్గొన్నారు.

175 దరఖాస్తులను స్వీకరించిన జిల్లా కలెక్టర్

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :

ప్రజావాణిలో ప్రజలు నుండి 175 దరఖాస్తులను జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అధికారులు బాధ్యతగా వ్యవహరించి ప్రజావాణి దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరించేలా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. డివిజన్ స్థాయిలో ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలిజిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం తో పాటు సిరిసిల్ల, వేములవాడ ఆర్డీవో కార్యాలయాల్లో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపునిచ్చారు. సిరిసిల్ల ఆర్డీఓ కార్యాలయంలో ప్రజావాణి కి 6, వేములవాడ ఆర్డీఓ



కార్యాలయంలో 4 ప్రజావాణికి దరఖాస్తులు వచ్చాయి. ఈ ప్రజావాణిలో జిల్లా రెవెన్యూ అధికారి జయశ్రీ, జడ్పీ సీఈవో వెంకట మాధవరావు, ప్రొబేషనరీ డిప్యూటీ కలెక్టర్ నిఖిత తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీలో చేరిన వడ్నాల శ్రీనివాస్

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :

25 వార్డులో ఇండిపెండెంట్ కౌన్సిలర్ అభ్యర్థిగా పోటీ చేసిన వడ్నాల శ్రీనివాస్ సోమవారం కాంగ్రెస్ పార్టీలో కొంతమంది యువకుల తో జిల్లా అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్ , పట్టణ అధ్యక్షులు సూర దేవరాజు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు . రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేయడం కోసం నూతన వార్డు అధ్యక్షుల నియామక ప్రక్రియను నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు . సిరిసిల్ల పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సూర దేవరాజు ఆధ్వర్యంలో పట్టణంలోని పలు వార్డుల్లో పర్యటనలు నిర్వహిస్తూ దరఖాస్తులను స్వీకరిస్తున్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ పట్టణంలోని 25, 26, 37, 38వ వార్డుల నూతన అధ్యక్ష పదవుల కొరకు నాయకులు కార్యకర్తల అభిప్రాయాలు తెలుసుకొని నియమించడం



జరుగుతుందన్నారు . పార్టీ కోసం నిబద్ధతతో పనిచేస్తూ సంస్థాగత బలోపేతానికి శ్రమించే నాయకులు, కార్యకర్తలకే వార్డు అధ్యక్షులుగా అవకాశం కల్పిస్తామన్నారు . కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయిలో ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు . ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి రాగుల జగన్ , సామల రోజా, వేముల దామోదర్ , మేకల కమలాకర్ , రవి , శ్రీనివాస్, పెంటయ్య , కోడూరి దత్తు, శ్రీనివాసు , రవి , తదితరులు పాల్గొన్నారు

డాక్టరేట్ పట్టా పొందిన రైతు బిడ్డ

డ్రోన్ శాస్త్రంలో దాచారం వాసికి డాక్టరేట్

ఇల్లంతకుంట, ప్రభాతవార్త

ఇల్లంతకుంట మండలంలోని దాచారం గ్రామానికి చెందిన ఓ సాధారణ రైతు కుటుంబంలో జన్మించిన ఈదుల కంటి శ్రీనివాస్ రెడ్డి డాక్టరేట్ సాధించి మండలానికి ఆదర్శంగా నిలిచారు. దాచారం ప్రభుత్వ ఉన్నత ప్రాథమిక పాఠశాలలో విద్యాభ్యాసం ప్రారంభించిన ఆయన, ఉద్యోగ బాధ్యతలను నిర్వర్తిస్తూ దాదాపు 30 ఏళ్ల కార్పొరేట్ ప్రస్థానాన్ని విజయవంతంగా కొనసాగించారు. అంతే కాకుండా డ్రోన్ సిస్టమ్స్ మరియు భారత డ్రోన్ ఎకోసిస్టమ్‌పై పరిశోధన చేసి సోమవారం పీహెచ్‌డీ డాక్టరేట్‌ను సాధించారు. హైదరాబాద్‌లోని జేఆర్‌సీ కన్వెన్షన్ సెంటర్ లో శనివారం జరిగిన వాక్సెన్ యూనివర్సిటీ 6వ స్నాతకోత్సవంలో ఆయన డాక్టరేట్ పట్టా అందుకున్నారు. భారత వైమానిక దళంలో సేవలతో ప్రారంభమైన ఆయన ప్రయాణం, ప్రపంచస్థాయి కార్పొరేట్ సంస్థల్లో డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్ నాయకత్వం వరకు విస్తరించింది. ఉద్యోగం, కుటుంబ బాధ్యతలు, నిరంతర అధ్యయనం ఈ మూడింటినీ సమతుల్యం చేస్తూ సాధించిన విజయం అని శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. పట్టుదల, క్రమశిక్షణ, జీవితాంతం నేర్చుకోవాలనే తపనకు నిదర్శన మన్నారు. పల్లె బడి నుండి పీహెచ్‌డీ వరకు కలలకు వయసు లేదనే సందేశాన్ని అందిస్తూ మండల ప్రజలకు ఆదర్శంగా నిలిచిన గొప్ప మేధావి శ్రీనివాస్ రెడ్డి అని సర్పంచ్ కుడుముల రేణుక నాగరాజు కొనియాడారు



సిరిసిల్ల వార్త

వర్షాభావ పరిస్థితులపై రైతులకు అవగాహన

ఇల్లంతకుంట, ప్రభాతవార్త

మండలములోనిగాలిపల్లి, వెల్జీపూర్, కందికట ్కార్, కిష్టారావు పల్లె, రంగంపేట, దాచారం, బోటిమీదపల్లి, తెనుగువారిపల్లె, సిరికొండ గ్రామాలలో వర్షాభావ స్థితులపై వ్యవసాయ శాఖ అధికారులు సోమవారం రైతులకు అవగాహన కల్పించారు. ఎల్నినో ప్రభావం వలన నీటి వనరులలోతగ్గుదలను ప్రస్తుత పరిస్థితులని గమనించి రైతులకి తక్కువగా నీటిని ఉపయోగించి పంటల సాగు మరియు నీటి యాజమాన్యం ప్రణాళిక గూర్చి సూచించారు. నీటి కొరత వల్ల ప్రత్యామ్నాయ పంటలు కంది, పెనర, జొన్న, ఆముదం, ప్రొద్దుతిరుగుడు సాగు చేయాలనీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏ వో ప్రవీణ్, ఏ ఈ వో లు, ఆయా గ్రామ సర్పంచ్ లు, గ్రామ రైతులు పాల్గొన్నారు.

బీజేవైఎం జిల్లా అధ్యక్షుడిగా రాజిరెడ్డి

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త



రాజన్న సిరిసిల్ల జిల్లా భారతీయ జనతా యువ మోర్చా అధ్యక్షుడిగా రాజిరెడ్డిని నియమించారు. ఈ సందర్భంగా రాజిరెడ్డి మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి రెండోసారి బాధ్యతలు తెలంగాణ రాష్ట్ర బిజెపి అధ్యక్షులు రాంచందర్ , బి జె వై ఎమ్ రాష్ట్ర అధ్యక్షులు గణేష్ , జిల్లా బిజెపి అధ్యక్షులు రెడ్డబోయిన గోపి కి కృతజ్ఞతలు తెలిపారు . నాకు ఎల్లప్పుడూ మార్గదర్శకత్వంలో ఉంటూ, ప్రోత్సహిస్తున్న భారతీయ జనతా పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కేంద్ర హోం శాఖ సహాయక మంత్రివర్యులు శ్రీ బండి సంజయ్ కుమార్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అవకాశాన్ని ఒక గొప్ప బాధ్యతగా భావించి, పార్టీ బలోపేతానికి, యువతను చైతన్యపరచడానికి , ప్రజా సమస్యల పరిష్కారం కోసం నా శాయశక్తులా కృషి చేస్తానన్నారు .

ఎక్స్ సర్వీస్ మెన్ సెల్ రాజన్న

సిరిసిల్ల జిల్లా కన్వీనర్ గా తుంగ పవన్ కుమార్

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :



బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామ్ చందర్రావు ఆధ్వర్యంలో బీజేపీ ఎక్స్ సర్వీస్ మెన్ సెల్ రాజన్న సిరిసిల్ల జిల్లా కన్వీనర్ గా తుంగ పవన్ కుమార్ రిటైర్డ్ ఆర్మీ నియమించారు. సోమవారం హైదరాబాద్ నాంపల్లి కార్యాలయంలో నియమక పత్రాన్ని రాష్ట్ర అధ్యక్షులు మీదుగా అందుకున్నారు

ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

పలు సమస్యలపై వినతులు స్వీకరించిన జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బి. ఎస్ లత స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. రాజ గౌడ్

ప్రజావాణి పిర్యాదుల సంఖ్య : 31



జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

ప్రజావాణి అర్జీల పై సమగ్ర విచారణ జరిపి సమస్యలను త్వరగా పరిష్కరించాలని అధికారులను జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బి. ఎస్ లత అదేశించారు.సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బి. ఎస్ లత, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. రాజ గౌడ్ తో కలిసి ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బి. ఎస్ లత మాట్లాడుతూ పలు సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని పలు మండలాల నుండి ప్రజలు సమస్యలు విన్నవించుకోడానికి ప్రజావాణికి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పై సమగ్ర విచారణ చేపట్టి పరిష్కారానికి చొరవ చూపాలని అన్నారు. అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కాగా ఈరోజు నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 91 ఫిర్యాదులు, వినతులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం ఇదివరకు ప్రజావాణి లో వచ్చిన పెండింగ్ దరఖాస్తులు త్వరగా పరిష్కరించాలని లేని యెడల సంబంధిత జిల్లా అధికారి బాధ్యునిగా చేస్తూ చర్యలు తీసుకోబడునని చేయబడునని ఆదేశించారు. జగిత్యాల జిల్లా రెవెన్యూ అధికారి ప్రసాద్, సంబంధిత జిల్లా స్థాయి అధికారులు, మున్సిపల్ కమిషనర్ లు మరియు తదితరులు పాల్గొన్నారు.

ఆంధ విద్యార్థులకు విద్యతో పాటు ప్రత్యేక హాస్టల్ ఏర్పాటు చేయాలి

జనసేన పార్టీ ఆధ్వర్యంలో ప్రజావాణిలో ఫిర్యాదు

జగిత్యాల టౌన్, ప్రభాత వార్త



జగిత్యాల జిల్లాలో సుమారు 150 నుండి 200 వరకు ఆంధ విద్యార్థులు ఉన్నారని జిల్లాలో ఆంధ విద్యార్థులకు త్వరలో పాఠశాలను ఏర్పాటు చెసి విద్యాతో పాటు హాస్టల్ సౌకర్యం కల్పించాలని జగిత్యాల జిల్లా జనసేన పార్టీ అధ్యక్షుడు బెక్కెం జనార్దన్ ఆధ్వర్యంలో ప్రజావాణిలో కలెక్టర్ కు పిర్యాదు చేశారు. అనంతరం జనార్దన్ మీడియాతో మాట్లాడుతూ తల్లిదండ్రుల బాధ నుండి ఆంధులకు దూర భారం తగ్గించి ఆంధ కళ్లతో ఉన్న వారు ఈ చీకటి ప్రపంచం నుండి కొత్త వెలుగుల ప్రపంచం చూడాలంటే పాఠశాలతో పాటు హాస్టల్ సౌకర్యం కల్పించినప్పుడే వీరికి కొత్త ప్రపంచం చూపించిన మార్గదర్శకులం అవుతమని ప్రభుత్వం వారిపై ప్రత్యేక శ్రద్ధ చూపి త్వరలో పాఠశాలతో పాటు హాస్టల్ సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన జగిత్యాల పట్టణ అధ్యక్షుడు చింత సుధీర్ పట్టణ ఉపాధ్యక్షుడు కిరణ్ సింగ్ సారంగాపూర్ మండల పిఒసి సభ్యులు బెక్కం ప్రవీణ్ మహమ్మద్ ఆజి గుండ్ల రాజు తదితరులు ప్రజావాణిలో పిర్యాదు చేసిన వారిలో ఉన్నారు.

ఎమ్మార్పీఎస్ నాయకులపై కేసులు ఎత్తివేయాలి

జగిత్యాల టౌన్,ప్రభాత వార్త..ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు 2022లో మల్యాల ఎక్స్ రోడ్ వద్ద నిర్వహించిన రహదారి దిగ్బంధం సందర్భంగా నమోదైన కేసు విచారణలో భాగంగా ఎమ్మార్పీఎస్ నాయకులు సోమవారం జగిత్యాల కోర్టుకు హాజరయ్యారు.ఈ కేసులో ఎమ్మార్పీఎస్ నాయకులు మీసాల సాయిలు, నక్క సతీష్, బొల్లె అనిల్ లపై మల్యాల పోలీసులు కేసు నమోదు చేయగా, విచారణ ప్రక్రియలో భాగంగా వారు ఎమ్మార్పీఎస్ తరపున న్యాయవాది బిరుదుల లక్ష్మ ణ్ తో కలిసి కోర్టుకు హాజరై న్యాయపరమైన ప్రక్రియలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ నాయకులు మాట్లాడుతూ, ఎస్సీ వర్గీకరణ సాధన పోరాటాల ఫలితమేనని, ఉద్యమ నాయకులపై నమోదు చేసిన కేసులను ప్రభుత్వం వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. సామాజిక న్యాయం కోసం ఉద్యమించిన నాయకులపై కేసులు కొనసాగించడం సరైన చర్య కాదని, ఉద్యమాల పట్ల ప్రభుత్వం సానుకూల వైఖరి ప్రదర్శించాలని కోరారు.ఎస్సీ వర్గీకరణ కోసం పోరాడిన ఎమ్మార్పీఎస్ నాయకులపై నమోదైన అన్ని కేసులను ప్రభుత్వం తక్షణమే ఉపసంహరించుకుని, ఉద్యమకారులకు న్యాయం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.

మస్జిద్ఎమదీనా వ్యవహారంపై కలెక్టర్, ఆర్డీఓలకు వినతిపత్రం సమర్పణ

జగిత్యాల అర్బన్ ప్రభాతవార్త



అనంతరం గ్రామంలోని మస్జిద్ఎమదీనా డెవలప్‌మెంట్ కమిటీ నిర్వహణ హక్కులను మస్జిద్ నిర్మాణం చేసిన దూదేకులా నూర్‌బాషా సమాజానికి అప్పగించాలని, తుర్కా కాసి సమాజం ఆధిపత్యాన్ని నిర్మూలించి న్యాయం చేయాలని కోరుతూ దూదేకులా నూర్‌బాషా ముస్లిం బ్యాక్‌వర్డ్ క్లాసెస్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు సోమవారం జగిత్యాల జిల్లా కలెక్టర్, రెవెన్యూ డివిజనల్ అధికారి (ఆర్డీఓ)లకు వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా అసోసియేషన్ ప్రతినిధులు అధికారులకు వివరిస్తూ అనంతరంలో మస్జిద్‌ను దూదేకులా నూర్‌బాషా సమాజం స్వయంగా నిర్మించి, గత 27 సంవత్సరాలుగా నిర్వహిస్తూ వస్తోందన్నారు. అయితే క్రమేణా తుర్కా కాసి సమాజం జనాభా పెరగడంతో కమిటీపై ఆధిపత్యం చెలాయించే ప్రయత్నం చేస్తున్నారని, దూదేకులా సభ్యులను వివక్షకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మస్జిద్ నిర్వహణ హక్కులను స్థాపక సభ్యులైన దూదేకులా నూర్‌బాషా సమాజానికే పూర్తిగా అప్పగించాలని, కమిటీలో పారదర్శకత, ప్రజాస్వామ్యం నెలకొల్పేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. వినతిపత్రాన్ని స్వీకరించిన అధికారులు స్పందిస్తూ ఈ వ్యవహారంపై పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. జగిత్యాల జిల్లా అసోసియేషన్ అధ్యక్షులు మహ్మద్ మహమ్మద్, డైరెక్టర్ లాల్ మొహమ్మద్, ఎగ్జిక్యూటివ్ సభ్యులు ఖలీల్, అనంతరం ముస్తఫాతో పాటు అనంతరం గ్రామ దూదేకులా కమిటీ నుండి అనీఫ్, సందాన్, మస్తాన్, భషీర్, సలీం, హైమద్ తదితరులు పాల్గొన్నారు.

అక్రమ నిర్మాణాల తొలగింపులో పక్షపాతం వద్దు ప్రజావాణిలో బీజేపీ డిమాండ్

జగిత్యాల టౌన్, ప్రభాత వార్త..:జగిత్యాల జిల్లా నూకపల్లి డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల సముదాయంలో భూమిని కబ్జా చేసి అక్రమంగా నిర్మించిన మసీదును వెంటనే తొలగించాలని డిమాండ్ చేస్తూ భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు కలెక్టర్‌కు 'ప్రజావాణి' కార్యక్రమంలో వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, అధికారులు ఈ అక్రమ నిర్మాణాన్ని వెంటనే కూల్చివేయకపోతే బీజేపీ ఆధ్వర్యంలో తామే స్వయంగా దాన్ని కూల్చివేస్తామని హెచ్చరించారు.హిందువులు ఎక్కడైనా చిన్న విగ్రహాలను లేదా దేవతా మూర్తులను ప్రతిష్ఠిస్తే వెంటనే తొలగించడానికి ఉత్సాహం చూపే ప్రభుత్వం,అధికారులు,ఒక వర్గానికి కొమ్ముకాస్తూ ఈ అక్రమ నిర్మాణంపై చర్యలు తీసుకోవడంలో విఫలమయ్యారని మండిపడ్డారు.ఇప్పటికే దీనిపై రెండుసార్లు ప్రజావాణిలో కలెక్టర్‌కు మెమోరాండం ఇచ్చినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం శోచనీయమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల బీజేపీ అసెంబ్లీ ఇన్‌చార్జ్ లింగంపేట శ్రీనివాస్,సీనియర్ నాయకులు సి.పెల్లి రవీందర్,ఆన్ కార్ సుధాకర్,బోయిని పద్మాకర్ రావు,చీటీ శేఖర్ రావు,ఠాకూర్ కిషోర్ సింగ్, బలేటి శీను,భిక్షపతి,మాడిశెట్టి మల్లేశం, నాగరాజు గౌడ్,ప్రమోద్ గౌడ్,మామిడి శేఖర్, వేముల సునీల్ తదితరులు పాల్గొన్నారు.

జగిత్యాల వార్త



ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో గెస్ట్ ఫ్యాకల్టీ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

ప్రిన్సిపాల్ కె. రామకృష్ణ

జగిత్యాల టౌన్, ప్రభాత వార్త:

జగిత్యాలలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో 2026-27 విద్యా సంవత్సరానికి (ఫేజ్-1) వివిధ విభాగాల్లో ఖాళీగా ఉన్న 10 గెస్ట్ ఫ్యాకల్టీ (అతిథి అధ్యాపకులు) పోస్టుల భర్తీకి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు కోరుతున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. రామకృష్ణ తెలిపారు.తెలంగాణ కమిషనర్ ఆఫ్ కొలేజియేట్ ఎడ్యుకేషన్ (సీసీఈ) ఆదేశాల మేరకు ఈ పోస్టులను భర్తీ చేయనున్నట్లు వెల్లడించారు.సబ్జెక్టుల వారీగా ఖాళీలు:కెమిస్ట్రీ - 1,కామర్స్ - 2,కంప్యూటర్ సైన్స్ !! అప్లికేషన్స్ - 2,ఇంగ్లీష్ - 1,హెల్త్ కేర్ - 1,హిస్టరీ (ఉర్దూ మీడియం) -1,మ్యాథమెటిక్స్ - 1,పొలిటికల్ సైన్స్ - 1,మొత్తం పోస్టులు: 10 .అర్హులైన అభ్యర్థులు తమ విద్యార్హతల ధ్రువపత్రాలు, బయోడేటా, ఇతర సర్టిఫికెట్ల నకళ్లతో కూడిన దరఖాస్తులను జూలై 22, 2026 సాయంత్రం 4 గంటలలోపు కళాశాల కార్యాలయంలో నేరుగా సమర్పించాలని సూచించారు. దరఖాస్తు చేసిన అర్హులైన అభ్యర్థులకు జూలై 24, 2026న కళాశాల ప్రాంగణంలో ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు తెలిపారు.అర్హతలు, ఎంపిక విధానం తదితర పూర్తి వివరాల కోసం అభ్యర్థులు కళాశాల పనివేళల్లో సంప్రదించాలని ప్రిన్సిపాల్ కె. రామకృష్ణ సూచించారు.

వృద్ధుల సంరక్షణ ప్రతి ఒక్కరి సామాజిక భాద్యత

జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్

జగిత్యాల టౌన్,ప్రభాత వార్త:

వయో వృద్ధుల సంరక్షణను ప్రతి ఒక్కరూ సామాజిక భాద్యత గా స్వీకరించాలని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు. సోమవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ జిల్లా సభ్యుల సమావేశం ఏర్పాటు చేసి వారి సమస్యలు విన్నారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ వృద్ధుల కేసుల పరిష్కారంలో అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ ఆధ్వర్యంలో జిల్లా లో ప్రతినిధులు చేస్తున్న సేవలను అభినందించారు. సీనియర్ సిటిజెన్స్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ మాట్లాడుతూ తమ సమస్యల పరిష్కారంకు సాయం చేస్తున్న ఎమ్మెల్యే సంజయ్ కుమార్ కు కృతజ్ఞతలు తెలుపుతూ కొడుకులు, కోడళ్ళ చేతుల్లో నిరాదరణకు గురవుతున్న వృద్ధ తల్లి దండ్రులకు తమ అసోసియేషన్ అండగా ఉందని, వారి తరపున కేసులు నమోదు చేయించి న్యాయం జరిగేలా చూస్తున్నామన్నారు. కేసుల పరిష్కారంలో కలెక్టర్ సత్యప్రసాద్ ఆధ్వర్యంలో జగిత్యాల జిల్లా రాష్ట్రము లోనే నెంబర్ వన్ గా నిలిచిందని, ఉద్యోగుల తల్లి దండ్రుల పోషణ చట్టం తెచ్చి తెలంగాణ రాష్ట్రము దేశానికే ఆదర్శం గా నిలిపిన ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డికి,మంత్రి లక్ష్మ ణ్ కుమార్ లు చిరస్థాయిగా వృద్ధుల హృదయాల్లో ఉంటారని పేర్కొన్నారు. ఈ సమావేశం లో జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వ నాథము, రాష్ట్ర ఉపాధ్యక్షులు పి. సి. హన్మంత్ రెడ్డి, సహాయ అధ్యక్షులు బొల్లం విజయ్,కోశాధికారి వెల్ముల ప్రకాష్ రావు, ఆర్గనైజింగ్ కార్యదర్శులు ఎం. డి. యాకూబ్, సత్యనారాయణ, బాలయ్య,ధర్మపురి అధ్యక్షులు కండ్ల గంగాధర్,, కోరుట్ల అధ్యక్షులు పబ్బా శివానందం,మెట్ పల్లి అధ్యక్షులు వొజ్జెల బుచ్చి రెడ్డి,వివిధ మండలాల సీనియర్ సిటిజెన్స్, పెన్షనర్స్ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.



కేజీబీవీ విద్యార్థులకు యూనిఫామ్స్ పంపిణీ

చిగురుమామిడి, ప్రభాత వార్త :

చిగురుమామిడి మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో చదువుతున్న విద్యార్థులకు సర్పంచ్ ఆకవరం భవాని,



మండల విద్యాధికారి జయప్రద, ఉప సర్పంచ్ విజయలక్ష్మి సోమవారం రోజున యూనిఫామ్స్ అందజేశారు. అలాగే ప్రభుత్వం అందించే స్టీల్ ప్లేట్లు, గ్లాసులు, బెడ్ సీట్లు కూడా విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం విద్యార్థులకు అందిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని, ఉన్నత చదువులు చదువుకోవాలని కోరారు. బాలికల విద్య కోసం రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రత్యేక అధికారి సుజాత, సి ఆర్ టి లు, ఆధ్యాపక బృందం, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కెల్లేడు లో ఎస్ఐఆర్ వంద శాతం పూర్తి..

జిల్లాలో రెండవ స్థానం, మండలంలో మొదటి గ్రామం..

మానకొండూర్,ప్రభాతవార్త :

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మక చేపట్టిన ఓటర్ల జాబితా సవరణ (ఎస్ ఐ ఆర్) కార్యక్రమం మానకొండూర్ మండలం కెల్లేడు గ్రామంలో మండలంలోనే వంద శాతం గ్రామస్తుల సహకారంతో పూర్తిచేసుకుని జిల్లాలో రెండవ స్థానం, మండలంలో మొట్టమొదటి గ్రామం కెల్లేడు



నిలిచిందని గ్రామ సర్పంచ్ సర్పంచ్ ఆడెపు రజిత విజయ్ సోమవారం తెలిపారు. ప్రభుత్వం చేపట్టిన సర్ కార్యక్రమాన్ని వంద శాంతం పూర్తి చేయడానికి కృషి చేపట్టిన గ్రామ బి ఎల్ ఓ లు ఆడెపు స్వరూప రాణి, పెండోట శీలతను గ్రామ సర్పంచ్ ప్రత్యేకంగా అభినందించి గ్రామపంచాయతీ కార్యాలయంలో వారిని ఘనంగా సన్మానం చేపట్టారు. ప్రభుత్వం చేపట్టిన సర్ కార్యక్రమంలో ప్రజలందరూ భాగస్వాములై కార్యక్రమాన్ని విజయవంతం చేపట్టి, మన గ్రామాన్ని జిల్లాస్థాయిలో రెండో స్థానంలో నిలిచేలా సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా సర్పంచ్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు కొలాని తిరుమల శ్రీనివాస్, బొమ్మ సునీల్, మాతంగి రాజు, నాయకులు రావుల తిరుపతి, పూసాల సాయికుమార్, దాసరి చంద్రయ్య, బి ఎల్ ఓ లు గ్రామ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జయన్న ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూ. 7 లక్షలతో వాటర్ ప్లాంట్ ప్రారంభం

జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాత వార్త:

“ సముద్రం అంత సంపాదన ఉన్నా... చేసే గుణం లేకపోతే లాభం లేదు ” అంటారు. కానీ, కష్టపడి పైకొచ్చిన వారు తాము సంపాదించిన దాంట్లో కొంత భాగాన్ని సమాజ శ్రేయస్సు కోసం ఖర్చు చేసినప్పుడే ఆ సంపాదనకు సార్థకత లభిస్తుందని జయన్న ఫౌండేషన్ వ్యవస్థాపకులు గుడిపాటి సరిత జయపాల్ రెడ్డి నిరూపించారు. సోమవారం హుజూరాబాద్ మండలం సిర్సపల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ పోల్సాని రామారావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సుమారు రూ. 7 లక్షల వ్యయంతో నూతనంగా ఏర్పాటు చేసిన ప్యూరిఫైడ్ వాటర్ ప్లాంటును వారు ముఖ్య అతిథులుగా విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జయపాల్ రెడ్డి మాట్లాడుతూ... నేను కూడా ఒక పేద కుటుంబం నుండి వచ్చినవాడినేనని, అందుకే పేదరికం విలువ నాకు తెలుసు అని, నాకు ఎలాంటి రాజకీయ పార్టీలతో సంబంధం లేదు, ఏ పదవుల కోసమో నేను ఈ పనులు చేయడం లేదు, కేవలం సమాజానికి మేలు చేయాలనే స్వచ్ఛంద ఉద్దేశంతోనే ఈ కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తున్నాను అని స్పష్టం చేశారు. మానవ సేవే మాధవ సేవ అనే నినాదంతో హుజూరాబాద్ నియోజకవర్గంలో అనేక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే పేద విద్యార్థులకు అండగా నిలవడమే తమ ఫౌండేషన్ ముఖ్య ఉద్దేశమని, పాఠశాలల మరమ్మత్తుల కోసం లక్షలాది రూపాయలు వెచ్చించడంతో పాటు పదో తరగతి విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్లు, పెన్నులు పంపిణీ చేయడం, ఆటో ఛార్జీలు, ఉదయం పూట టిఫిన్ ఖర్చులను కూడా ఫౌండేషన్ భరిస్తోందని గుర్తుచేశారు. గ్రామీణ ప్రాంత పేద ప్రజల ఆరోగ్యం కోసం నిరంతరం శ్రమిస్తున్నామని, హుజూరాబాద్ మండలంలోని అన్ని గ్రామాల్లో ఉచిత మెడికల్ క్యాంపులను విజయవంతంగా నిర్వహించామని జయపాల్ రెడ్డి తెలిపారు. వేలాది మంది వృద్ధులకు ఉచితంగా కంటి ఆపరేషన్లు చేయించడంతో పాటు, అత్యవసర పరిస్థితుల్లో ప్రజల కోసం ఉచిత అంబులెన్స్ సౌకర్యాన్ని, మృతుల అంతిమ సంస్కారాల కోసం బాడీ ఫ్రీజర్ ను కూడా ఫౌండేషన్ ద్వారా అందుబాటులో ఉంచినట్లు వివరించారు. ఈ వాటర్ ప్లాంట్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో సింగిల్ విండో అధ్యక్షులు ఎడవెల్లి కొండల్ రెడ్డి, రాజపల్లె సర్పంచ్ కటుకూరి మల్లారెడ్డి, చెల్పూర్ సర్పంచ్ కస్తూరి, మున్సిపల్ కౌన్సిలర్ ఖాలీద్ హుస్సేన్, మాజీ సర్పంచ్ సువర్ణ విజయకుమార్, ఉప సర్పంచ్ జనగామ రాజేశ్వర రావు, మాజీ ఉప సర్పంచ్ తక్కలపెల్లి వెంకట్రావు, ఏఎంసీ డైరెక్టర్ తునికి రవి, బీజేపీ మండల అధ్యక్షుడు పారుపల్లి కొండల్ రెడ్డిలతో పాటు గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు, వివిధ పార్టీల నాయకులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఫౌండేషన్ చేస్తున్న సామాజిక సేవలను కొనియాడారు.



మాజీ మంత్రి కీ. శే.ముద్దసాని దామోదర్ రెడ్డి చేసిన సేవలు మరువలేనివి.

ప్రజా సంఘాల జాతీయ అధ్యక్షుడు, సీనియర్ నాయకుడు పోలాడి రామారావు.

మానకొండూర్, ప్రభాతవార్త :

ఉమ్మడి కరీంనగర్ జిల్లా అభివృద్ధికి మాజీ మంత్రి, అప్పటి కమలాపూర్ మాజీ శాసన సభ్యులు కీ. శే. ముద్దసాని దామోదర్ రెడ్డి చేసిన సేవలు చిరస్మరనీయం అని సీనియర్ నాయకులు, రైతు ప్రజా సంఘాల జాతీయ అధ్యక్షుడు పోలాడి రామారావు పేర్కొన్నారు. సోమవారం ముద్దసాని దామోదర్ రెడ్డి 70 వ జయంతి సందర్భంగా సదాశివపల్లి కూడలి వద్ద నెలకొల్పిన దామోదర్ రెడ్డి విగ్రహానికి నాయకుల తో కలిసి పోలాడి రామారావు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ముందుగా నాయకులతో కలిసి కేక్ కట్ చేసి స్వీట్లు, పండ్లు పంపిణి చేశారు.ఈ సందర్భంగా పోలాడి రామారావు మాట్లాడుతూ 29ఏళ్లకే ఎమ్మెల్యే గా, 30ఏళ్ల కే మంత్రిగా పని చేసిన దామోదర్ రెడ్డి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎన్టీఆర్ మంత్రి వర్గం లో కరవు , భూగర్భ గనుల శాఖల మంత్రి గా ఆ తర్వాత చంద్రబాబు నాయుడు కాబినెట్ ల్ ప్రభుత్వ సర్వసుల,సాంకేతిక విద్యా శాఖ,రవాణా శాఖల మంత్రి గా పని చేసి కమలాపూర్ నియోజకవర్గం తో పాటు ఉమ్మడి కరీంనగర్ జిల్లా అభివృద్ధికి విశేష సేవలు అందించారన్నారు.దామోదర్ రెడ్డి లాంటి నాయకులు నేడు అరుదు అని అన్నారు.ఎందరో సామాన్య కార్యకర్తలను నాయకులు గా ఎమ్మెల్యే లుగా తీర్చి దిద్దిన దామోదర్ రెడ్డి మా అందరికి స్ఫూర్తి దాయకమని ఆయన ఆశయాలను పాటిస్తూ ఆయన బాటలో నడవడమే నిజమైన నివాళి అని పోలాడి రామారావు ఘనంగా నివాళులు అర్పిస్తున్నట్లు ప్రకటించారు.ఈ కార్యక్రమంలో కరీంనగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల నర్సయ్య,గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తుమల్లేశం,స్థానిక కార్పొరేటర్ ఆకుల నందిని ఉదయ్,నాయకులు కొత్తూరు జగన్ గౌడ్,ముద్దసాని కృష్ణారెడ్డి. ఆడెపు కమలాకర్, సింగిరెడ్డి ఎల్లారెడ్డి,బండి నరేష్ కార్పొరేటర్ అజయ్ గౌడ్, కనకం కుమార్, తాళ్లపల్లి అంజయ్య, నాయకులు పాల్గొన్నారు.



కరీంనగర్ వార్త

ఘనంగా బీఓబీ బ్యాంకు ఆవిర్భావ వేడుకలు...

.కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్న సిబ్బంది.

తిమ్మాపూర్, ప్రభాత వార్త :

బ్యాంక్ ఆఫ్ బరోడా(బీఓబీ) బ్యాంక్ 119 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం లోని నుస్తులాపూర్ శాఖ లో సోమవారం ఘనంగా వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా శాఖ మేనేజర్ బాలరాజు ఆధ్వర్యంలో బ్యాంక్ వ్యవస్థాపకులు సాయజీరావ్



గైక్వాడ్3 యొక్క చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఖాతాదారుల సమక్షంలో కేక్ కట్ చేసి, మిఠాయిలు పంచి సంబరాలు జరుపుకున్నారు. ఖాతాదారుల నమ్మకాలను వమ్ము చేయకుండా పారదర్శకమైన సేవలను అందిస్తూ సిబ్బంది బ్యాంక్ అభివృద్ధి సహకరిస్తున్నారని పేర్కొన్నారు.ఆవిర్భావం నుండి నేటి వరకు సేవలందిస్తున్న బ్యాంక్ సిబ్బందికి అలాగే బ్యాంక్ నిరంతర అభివృద్ధికి తోడ్పాటునందిస్తున్న ఖాతాదారులకు ధన్యవాదములు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏబీఎం సాయికుమార్,బ్యాంక్ అధికారులు హిందుజా,ప్రవంతి, వసుందం ,రమణారెడ్డి,గోల్డ్ అసెసర్ సుగుర్తి బ్రహ్మచారి,సిబ్బంది నాగరాజు, సంతోష్ మరియు ఖాతాదారులు కొత్త తిరుపతి రెడ్డి,కొత్త అంజిరెడ్డి, పాల్గొన్నారు.

ఘనంగా డాక్టర్ అనురాధ జన్మదిన వేడుకలు..

మానకొండూర్, ప్రభాతవార్త :

మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ సతీమణి డాక్టర్ అనురాధ జన్మదిన వేడుకలను మండల కేంద్రంలోని పల్లె మీద బస్టాండ్ వద్ద మండల అధ్యక్షుడు ద్యావ శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేపట్టి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎస్సి సెల్ స్టేట్ వైస్ చైర్మన్ గుర్రం కోటేశ్వర పాల్గొన్నారు. ముందుగా డాక్టర్ అనురాధ జన్మదిన వేడుకల సందర్భంగా మానకొండూరు బాలురు, బాలికల పాఠశాల లో విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ చేపట్టారు. ఈ కార్యక్రమంలో మండల మార్కెట్ చైర్మన్ ఓదెలు, వైస్ చైర్మన్ తిరుమల్ రెడ్డి మానకొండూరు సహకార సంఘం చైర్మన్ నాగిశెట్టి రాజయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి సంపత్ గౌడ్,ముద్దసాని శ్రీనివాస్ రెడ్డి, గ్రామ సర్పంచులు, ఎఫ్ల సత్యనారాయణ, కొత్త రాంరెడ్డి, బుర్ర శ్రీధర్, కొమురయ్య యాదవ్,మాజీ సర్పంచ్ గోశెట్టి సత్యం, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సురేష్ కుమార్, సహదేవ్, సూర్య, మండల నాయకులు పాల్గొన్నారు.



పనికి రాని పోస్టులు ఎందుకు ?

ప్రజాధనం వృధా కమలాపూర్ ఆసుపత్రిలో

సెక్యూరిటీ కావాలి :ఉప్పుల శివ

కమలాపూర్: ప్రభాత వార్త.

కమలాపూర్ 30 పడకల ప్రభుత్వ ఆసుపత్రిలో పనికిరాని సిబ్బందిని నియమించి ప్రజాధనం వృధా చేస్తున్నారని డిఎస్ఎఫ్ జిల్లా కన్వీనర్ ఉప్పుల శివ ఆరోపించారు. వెంటనే ముగ్గురు సెక్యూరిటీ సిబ్బందిని నియమించాలని, డిప్యుటేషన్ పై వచ్చిన ఎక్స్ రే సాంకేతిక నిపుణుడిని వెనక్కి పంపాలని డిమాండ్ చేశారు.సోమవారం ఆయన హనుమకొండ కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ నీ ప్రజావాణి కార్యక్రమంలో కలిసి



వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఉప్పుల శివ మాట్లాడుతూ "కమలాపూర్ ఆసుపత్రిలో ఉన్న ఎక్స్ రే యంత్రం గత 3 సంవత్సరాలుగా మూలనపడి ఉంది. దాన్ని వాడేదే లేదు. అయినా పరకాల ఆసుపత్రి నుండి ఒక ఎక్స్ రే సాంకేతిక నిపుణుడిని ఇక్కడికి డిప్యుటేషన్ పై తెచ్చి కూర్చోబెట్టారు. ఆయనకు తోడుగా కొత్తగా ఒక డార్క్ రూమ్ సహాయకుడి పోస్ట్ కూడా సృష్టించారు. వీరి వల్ల ఆసుపత్రికి కానీ రోగులకు కానీ ఎలాంటి ప్రయోజనం లేదు" అని అన్నారు."పెద్ద ఆసుపత్రి అయిన పరకాలలోనే డార్క్ రూమ్ సహాయకుడి పోస్ట్ లేనప్పుడు చిన్న ఆసుపత్రి అయిన కమలాపూర్ కు అది ఎందుకు? గత రెండు సంవత్సరాలుగా ఈ ఒక్క పోస్ట్ కోసమే 3 లక్షల రూపాయలకు పైగా ప్రజాధనం వృధా అయ్యింది. ఉదయం 10 గంటలకు వచ్చి మధ్యాహ్నం 12 గంటలకు వెళ్ళే ఉద్యోగికి జీతం ఇవ్వడం ఎంతవరకు సబబు?" అని ప్రశ్నించారు. "ఆసుపత్రిలో పనిచేస్తున్న వైద్యులు, సిబ్బందికి సరైన రక్షణ లేదు. రాత్రి పూట ఆసుపత్రిలో సెక్యూరిటీ లేక ఇబ్బందులు పడుతున్నారు. పనికి రాని పోస్టులు పెట్టే బదులు ఆ డబ్బుతో కనీసం ముగ్గురు సెక్యూరిటీ గార్డులను నియమించాలి. ఎక్స్ రే సాంకేతిక నిపుణుడి సేవలు అవసరం ఉన్న చోట ఉపయోగించాలి" అని కలెక్టర్ ను కోరారు.స్పందించిన కలెక్టర్ చాహత్ బాజ్పాయ్ ఈ విషయంపై వెంటనే నివేదిక ఇవ్వాలని జిల్లా వైద్యాధికారిని ఆదేశించినట్లు ఉప్పుల శివ తెలిపారు.

ఆర్య వైశ్య సంఘం నాయకులకు ఘనంగా సన్మానించిన బీఎస్పీ నాయకులు...

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త:

ఇటీవల ఆర్య వైశ్య సంఘం రాష్ట్ర కమిటీలో బాధ్యతలు చేపట్టిన నాయకులను, అలాగే నూతనంగా ఎన్నికైన జమ్మికుంట పట్టణ ఆర్య వైశ్య సంఘం అధ్యక్షుడిని బహుజన సమాజ్ పార్టీ నాయకులు సోమవారం ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.జమ్మికుంట పట్టణానికి చెందిన ఏ. రాజేంద్ర ప్రసాద్ ఆర్య వైశ్య సంఘం స్టేట్ పొలిటికల్ వింగ్ ఉపాధ్యక్షుడిగా, చందా రాజు రాష్ట్ర ఆర్యవైశ్య సంఘం మహాసభ రాష్ట్ర కార్యదర్శిగా నియమితులైన సందర్భంగా బీఎస్పీ నాయకులు వారిని శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.అదేవిధంగా జమ్మికుంట పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షునిగా ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన లెంకలపల్లి శరత్ కుమార్ ను ఈ సందర్భంగా బీఎస్పీ నాయకులు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా బిఎస్పి హుజురాబాద్ అసెంబ్లీ ఇంచార్జ్ డాక్టర్ అంబాల ప్రభాకర్ (ప్రభు) మాట్లాడుతూ ఆర్యవైశ్య సంఘాలలో ఉన్న ప్రతి ఒక్కరికి నిస్వార్థంగా సేవ చేస్తూనే సమాజ సేవ చేసి ప్రజల మన్ననలను పొందాలని ఆ దిశగా అంకితభావంతో పనిచేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ పద్మ శ్రీనివాస్, బీఎస్పీ నాయకులు మారపల్లి మొగిలయ్య, గరిగే చంద్రయ్య, మామిండ్ల మల్లయ్య, బీఎస్పీ సోషల్ మీడియా మీడియా హుజురాబాద్ అసెంబ్లీ ఇంచార్జ్ మంద జగన్ తదితరులు పాల్గొన్నారు.



ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం ఇవ్వాలి

కేకే కమిటీ సమావేశంలో కమలాపూర్ ఉద్యమకారుల డిమాండ్

కమలాపూర్: ప్రభాత వార్త

.తెలంగాణ ఉద్యమంలో పాల్గొని త్యాగాలు చేసిన ఉద్యమకారులను గుర్తించి వారికి అన్ని రకాల సంక్షేమ పథకాలు అమలు చేయాలని కమలాపూర్ మండల ఉద్యమకారుల ఫోరం నేతలు డిమాండ్ చేశారు.హైదరాబాద్ లోని అమరజ్యోతి వద్ద కేకే కమిటీ ఆహ్వానం మేరకు



జరిగిన ఉద్యమకారుల గుర్తింపు సమావేశంలో కమలాపూర్ మండల తెలంగాణ ఉద్యమకారుల ఫోరం అధ్యక్షుడు మోటం సంపత్, ప్రధాన కార్యదర్శి కత్తి రమేష్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ "తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం ప్రాణాలకు తెగించి పోరాడిన ఉద్యమకారులను ప్రభుత్వం వెంటనే గుర్తించాలి. ప్రతి ఉద్యమకారునికి 250 గజాల ఇంటి స్థలం, ఆరోగ్య కార్డు, పెన్షన్ సౌకర్యం కల్పించాలి. అదేవిధంగా వారి కుటుంబాలకు ఉపాధి అవకాశాలు కల్పించాలి" అని ప్రభుత్వాన్ని కోరారు.ఉద్యమకారుల త్యాగాలను మర్చిపోకుండా వారికి సముచిత గౌరవం దక్కేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు తడక శ్రీకాంత్, ధర్మల సదానందం, తుమ్మ శోభన్ బాబు, మొకిడే ప్రసాద్, కొలిపాక రమాకాంత్, కోరండ్ల కొండల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పేద రోగులకు మెరుగైన వైద్యం అందించాలి

కమలాపూర్ ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన సర్పంచ్ పబ్బు సతీష్

కమలాపూర్: ప్రభాత వార్త.

కమలాపూర్ ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే పేద రోగులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా మెరుగైన వైద్య సేవలు అందించాలని సర్పంచ్ పబ్బు సతీష్ వైద్యులను కోరారు.సోమవారం ఆయన కమలాపూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ వైద్యశాలను ఆకస్మికంగా సందర్శించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులను పరామర్శించి, వారికి అందుతున్న వైద్య సేవలు,



మందులు, సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు.అనంతరం ప్రభుత్వ వైద్యశాల వైద్యాధికారి చందు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి నాగరాజు లతో మాట్లాడారు. ఆసుపత్రిలో ఉన్న సౌకర్యాలు, రోగుల సంఖ్య, మందుల నిల్వలపై వివరాలు తెలుసుకున్నారు.ఈ సందర్భంగా సర్పంచ్ పబ్బు సతీష్ మాట్లాడుతూ "ఆసుపత్రికి వచ్చే ప్రతి పేదవాడికి సకాలంలో వైద్యం అందాలి. వైద్యులు, సిబ్బంది ఎప్పుడూ అందుబాటులో ఉండి ఆదరంగా చూడాలి. ప్రస్తుతం వర్షాకాలం కాబట్టి జ్వరాలు, విరేచనాలు వంటి కాలానుగుణ వ్యాధులు వచ్చే అవకాశం ఉంది. వాటిపై ప్రజలకు ముందస్తు అవగాహన కల్పించాలి. గ్రామాల్లో ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడేందుకు చర్యలు తీసుకోవాలి" అని సూచించారు.ఈ కార్యక్రమంలో నాయకులు కనుకుంట్ల అరవింద్, పచ్చిమట్ల కుమారస్వామి, బైరీ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

హిందూ స్మశాన వాటిక మున్సిపల్ చైర్ పర్సన్ సందర్శన

హుజూరాబాద్ టౌన్, ప్రభాత వార్త:

హుజూరాబాద్ పట్టణ శివారులోని రంగనాయకుల గుట్ట సమీపంలోని హిందూ స్మశాన వాటికను సోమవారం హుజూరాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ రొంటాల సుహాసిని సందర్శించారు. ఈ సందర్భంగా స్మశానంలోని పలు విభాగాలను సందర్శించి పరిశీలించారు. అక్కడున్న సమస్యలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ సొల్లు సునీత బాబు, సానిటరీ ఇన్స్పెక్టర్ బి. కిరణ్, ఎన్విరాన్ మెంట్ ఇంజనీర్ వినయ్, ప్రతాప రాజు తదితరులు పాల్గొన్నారు.





తెలంగాణ ఉద్యమకారుల డిమాండ్లను అమలు చేయాలని కేకే కమిటీ సభ్యులకు వినతిపత్రం.....

తెలంగాణ ఉద్యమకారుల ఫోరం సెక్రటరీ జనరల్ ఎక్కేటి సంజీవరెడ్డి..

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త:

తెలంగాణ ఉద్యమకారుల న్యాయమైన డిమాండ్లను అమలు చేయాలని కోరుతూ హైదరాబాద్ లోని అమరజ్యోతి భవన్ తెలంగాణ కెకె కమిటీకి తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ సెక్రటరీ జనరల్ ఎక్కటి సంజీవరెడ్డి అందజేశారు.ఈ సందర్భంగా పలు డిమాండ్ల తో కూడిన వినతీ పత్రం



మాజీ ఎంఎల్సీ రాములు నాయక్, కమిటీ సభ్యులు మోతె శోభన్ రెడ్డికి అందజేశారు.తెలంగాణ ఉద్యమకారులను గుర్తించి కేకే కమిటీ వేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం సెక్రెటరీ జనరల్ ఎక్కేటి సంజీవరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.1)తెలంగాణ ఉద్యమ కారులను గుర్తించి ఐడెంటి కార్డు,హెల్త్ కార్డులు, బస్ పాస్ లు ఇవ్వాలి.2)250 గజాలు ఇంటి స్థలం తో పాటు నెలకు రూ 25000/ పెన్షన్,3) రానున్న స్థానిక ఎంపీటీసీ ,జెడ్పీటీసీ ఎలక్షన్ లో ఉద్యమకారులకు అవకాశం కల్పించాలీ అదే విధంగా నామినేటెడ్ పదవులలో ప్రాధాన్యత ఇవ్వాలి.4) హైదరాబాద్ లో 10 ఎకరాలల్లో అమరవీరుల భవనం నిర్మాణం చేయాలి.ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మూడేడ్ల కుమారస్వామి, నియోజకవర్గ ఇంచార్జ్ ఆరే రమేష్ రెడ్డీ,టౌన్ ఇంచార్జ్ మద్దూరి శంకరయ్య ,తడక శ్రీకాంత్,దరుముల సదానందం,రాజేందర్,రవీందర్,సంపత్,స్వామితదితరులు పాల్గొన్నారు.

జమ్మికుంట రైస్ మిల్లులో విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారుల తనిఖీలు..

జమ్మికుంట/ హుజూరాబాద్, ప్రభాతవార్త:

జమ్మికుంట పట్టణంలోని సప్తగిరి రైస్ మిల్లులో సోమవారం విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. కరీంనగర్ రీజనల్ విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారి బస్వారెడ్డి ఆధ్వర్యంలో చేపట్టిన ఈ తనిఖీల్లో సీఎంఆర్ ధాన్యం నిల్వలను పరిశీలించారు. మిల్లులో ఉన్న ధాన్యం నిల్వలను లెక్కించి స్టాక్ రిజిస్టర్లతో సరిపోల్చారు. కొనుగోలు, మిల్లింగ్, రవాణా సంబంధిత రికార్డులను అధికారులు తనిఖీ చేశారు. ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనల ప్రకారం మిల్లింగ్ జరుగుతుందా లేదా పౌర సరఫరాల శాఖతో జరిగిన ఒప్పందాల అమలుపై ఆరా తీశారు. మిల్లింగ్ చేసిన బియ్యం స్టాక్, రైతుల నుంచి కొనుగోలు చేసిన ధాన్యం వివరాలు, బ్యాంకు లావాదేవీలు, జీఎస్టీ పత్రాలను అధికారులు సేకరించారు. అనుమానాస్పదంగా ఉన్న కొన్ని పత్రాలను విచారణ నిమిత్తం తమతో తీసుకెళ్లారు. పౌరసరఫరాల శాఖ నుంచి మిల్లుకు వివిధ సంవత్సరాల్లో ఎంత ధాన్యం కేటాయించారో, దానికి అనుగుణంగా ఎంత బియ్యం ప్రభుత్వానికి తిరిగి అప్పగించారనే అంశాలపై అధికారులు రికార్డులను పరిశీలించారు. తనిఖీల సందర్భంగా ధాన్యం నిల్వల్లో తేడాలు గుర్తించినట్లు సమాచారం. ఈ తనిఖీల్లో కరీంనగర్ విజిలెన్స్ డీఎస్పీ సీతారెడ్డి, సీఐలు అనిల్, ప్రశాంత్‌రావు, రవీందర్, శంకరయ్య, డిటిసిఎస్ సురేందర్, విజయ్ కుమార్, ఎఫ్ ఐ వినోద్ కుమార్, తహసీల్దార్ దినేష్, డిప్యూటీ తహసీల్దార్ శ్రీనివాస్‌తో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు.



చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే ఉపేక్షించే ప్రసక్తే లేదు

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:

చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే ఉపేక్షించే ప్రసక్తే లేదు అని గోదావరిఖని ఎసిపి ఎం.రమేష్ హెచ్చరించారు. గోదావరిఖని ఎసిపి ఎం.రమేష్ ఆధ్వర్యంలో గోదావరిఖని వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సిక్‌వాడా ప్రాంతంలో కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. పోలీస్ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ ప్రాంతంలో పాత భవనాలు, జనసంచారం తక్కువగా ఉండే ప్రదేశాలు ఎక్కువగా ఉండటంతో కొందరు చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నట్లు అందిన సమాచారం మేరకు నార్కోటిక్ డాగ్ సహాయంతో ఆయా ప్రాంతాల్లో విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. అదేవిధంగా ప్రతి ఇంటిని క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో 32 మోటార్‌సైకిళ్లు, ఒక టాటా ఏస్ ట్రాలీని స్వాధీనం చేసుకోగా, నంబర్ ప్లేట్లు లేని 12 ద్విచక్ర వాహనాలను



తదుపరి విచారణ నిమిత్తం పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా గోదావరిఖని ఏసీపీ ఎం.రమేష్ మాట్లాడుతూ గంజాయి, ఇతర మాదకద్రవ్యాల వినియోగం, నిల్వ, సరఫరా, అక్రమ రవాణా, విక్రయం, సేవించడం వంటి కార్యకలాపాలకు పాల్పడే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలిపెట్టబోమని తెలిపారు. గంజాయి, ఇతర చట్టవ్యతిరేక కార్యకలాపాల్లో ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా ప్రమేయం ఉన్న వారందరిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. స్క్రాప్ దొంగతనాలు, పారిశ్రామిక సంస్థలు, ప్రభుత్వ, ప్రైవేటు ఆస్తుల చోరీలు, దొంగిలించిన స్క్రాప్ కొనుగోలు, నిల్వ, రవాణా, విక్రయం వంటి నేరాలకు పాల్పడే వారిపై ప్రత్యేక నిఘా ఉంచామని తెలిపారు. శాంతిభద్రతలకు భంగం కలిగించే, ప్రజలను భయాందోళనలకు గురిచేసే చట్టవ్యతిరేక వ్యక్తుల విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. మహిళల భద్రత, సైబర్ మోసాలు, సామాజిక మాధ్యమాల వినియోగంలో భద్రత, ట్రాఫిక్ నిబంధనలు, డయల్100 సేవలు, గంజాయి, మాదకద్రవ్యాల నిర్మూలనపై ప్రజలకు అవగాహన కల్పించారు. నేరాల నివారణ, నేరస్థుల గుర్తింపులో సీసీ కెమెరాల ప్రాధాన్యతను వివరించి ప్రతి కాలనీ, వ్యాపార సంస్థ, నివాస ప్రాంతంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ప్రజల భాగస్వామ్యంతో శాంతిభద్రతలను పరిరక్షించడం, పోలీసులకుప్రజలకు మధ్య సత్సంబంధాలను మరింత బలోపేతం చేయడమే ఈ కార్యక్రమాల ప్రధాన ఉద్దేశ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇన్స్పెక్టర్లు ఇంద్రసేనారెడ్డి, అఫ్జలోద్దీన్, ఎస్సైలు ప్రసాద్, మనోహర్, అనూష, లక్ష్మణ్‌తో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అతిథి అధ్యాపకుల నియామకం

21, 22 తేదీల్లో దరఖాస్తుల స్వీకరణ..
23న ధ్రువపత్రాల పరిశీలన,
డెమో, ఇంటర్వ్యూ

గోదావరిఖని, ప్రభాతవార్త: .

..... ఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వివిధ విభాగాల్లో అతిథి అధ్యాపకుల (గెస్ట్ లెక్చరర్ల) నియామకానికి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య జై కిషన్ ఓఝా తెలిపారు. మొత్తం 10 ఖాళీల భర్తీకి ఈ నియామక ప్రక్రియ చేపట్టనున్నట్లు వెల్లడించారు. కామర్స్ (ఎం.కామ్)లో రెండు, కెమిస్ట్రీలో ఒకటి, కంప్యూటర్ సైన్స్ అండ్ అప్లికేషన్స్‌లో రెండు, గణితశాస్త్రంలో ఒకటి, రాజకీయ శాస్త్రంలో ఒకటి, తెలుగులో రెండు, హెల్త్ కేర్/మైక్రోబయాలజీలో ఒక అతిథి అధ్యాపక పోస్టు భర్తీ చేయనున్నట్లు పేర్కొన్నారు. సంబంధిత సబ్జెక్టులో జనరల్ అభ్యర్థులు కనీసం 55 శాతం, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు కనీసం 50 శాతం మార్కులతో పీజీ పూర్తి చేసి ఉండాలని తెలిపారు. నెట్, స్లెట్, సెట్ లేదా పీహెచ్‌డీ అర్హత కలిగిన వారికి ప్రాధాన్యం ఉంటుందని వివరించారు. ఈ నెల 21, 22 తేదీల్లో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4.30 గంటల వరకు కళాశాల కార్యాలయంలో దరఖాస్తులు స్వీకరిస్తారు. దరఖాస్తుతో పాటు విద్యార్హతల ధ్రువపత్రాలు, కుల ధ్రువీకరణ పత్రం, ఆధార్ కార్డు, అనుభవం ఉన్నవారు సంబంధిత అనుభవ ధ్రువపత్రాల ప్రతులను జతచేయాలని సూచించారు. గడువు ముగిసిన తర్వాత వచ్చే దరఖాస్తులను పరిగణనలోకి తీసుకోబోమని స్పష్టం చేశారు.దరఖాస్తు చేసిన అభ్యర్థులు ఈ నెల 23న ఉదయం 10 గంటలకు ప్రభుత్వ డిగ్రీ కళాశాల, పెద్దపల్లిలో అన్ని ఒరిజినల్ సర్టిఫికెట్లతో హాజరు కావాలని తెలిపారు. అదే రోజు ధ్రువపత్రాల పరిశీలనతో పాటు డెమో తరగతి, ఇంటర్వ్యూ నిర్వహిస్తామని పేర్కొన్నారు. అర్హతలు కలిగిన నిరుద్యోగ యువతీ యువకులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ప్రిన్సిపల్ కోరారు.

బాలికల ఉన్నత విద్యకు భరోసా

అజీమ్ ప్రేమ్‌జీ స్కాలర్‌షిప్‌ల పంపిణీ,

పెద్దపల్లి, ప్రభాతవార్త :

ఉన్నత విద్యను అభ్యసిస్తున్న బాలికలకు అజీమ్ ప్రేమ్‌జీ ఫౌండేషన్ అందిస్తున్న స్కాలర్‌షిప్‌లు ఆర్థికంగా ఎంతో బలాన్నిస్తున్నాయని బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఐపీఎస్ (రిటైర్డ్) డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అన్నారు. ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో పదో తరగతి, ఇంటర్మీడియట్ పూర్తి చేసి ఉన్నత విద్యను కొనసాగిస్తున్న విద్యార్థినులకు ఈ ఉపకార వేతనాలు గొప్ప భరోసాగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. పెద్దపల్లి పట్టణంలోని ఆర్యవైశ్య భవనంలో స్వేరోస్ ఇంటర్నేషనల్, స్వేరోస్ విస్తం సంయుక్త ఆధ్వర్యంలో అజీమ్ ప్రేమ్‌జీ స్కాలర్‌షిప్‌లు పొందిన విద్యార్థినులకు అభినందన, సన్మాన కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య



అతిథిగా హాజరైన ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ విద్యార్థినులను శాలువాలతో సన్మానించి అభినందించారు. డిగ్రీ, బీటెక్, బీఎస్సీ నర్సింగ్‌తో పాటు వివిధ అండర్‌గ్రాడ్యుయేట్, డిప్లొమా కోర్సులు అభ్యసిస్తున్న అర్హులైన విద్యార్థినులకు కోర్సు పూర్తయ్యే వరకు ఏడాదికి రూ.30 వేల చొప్పున ట్యూషన్ ఫీజు, ఇతర విద్యా ఖర్చుల కోసం ఆర్థిక సహాయం అందజేస్తున్నట్లు తెలిపారు. పెద్దపల్లి నియోజకవర్గంలో ఈ విద్యా సంవత్సరానికి 100 మందికి పైగా విద్యార్థినులు ఈ స్కాలర్‌షిప్‌లకు ఎంపికయ్యారని, వారి కోసం దాదాపు రూ.కోటి మేర నిధులు మంజూరయ్యాయని వెల్లడించారు. అజీమ్ ప్రేమ్‌జీ ఫౌండేషన్ కల్పిస్తున్న ఈ అవకాశాన్ని విద్యార్థినులు సద్వినియోగం చేసుకుని ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని విద్యలో రాణించాలని ఆయన సూచించారు. జీవితంలో విజయాలను సాధించాలంటే క్రమశిక్షణ, పట్టుదలతో పాటు నిరంతర అధ్యయనం అవసరమని పేర్కొన్నారు. ప్రముఖుల జీవిత చరిత్రలను చదవడం ద్వారా స్ఫూర్తి పొందాలని, భవిష్యత్తులో ఉన్నత ఉద్యోగాలు సాధించే దిశగా కృషి చేయాలని విద్యార్థినులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్వేరోస్ విస్తం రాష్ట్ర నాయకులు కన్నూరి శ్రీశైలం, దాసరి ఉష, మేకల రవీందర్, స్వేరోస్ ఇంటర్నేషనల్ నాయకుడు వేల్పుల సురేందర్, పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు మల్లారపు మహేందర్, జిల్లా ఉపాధ్యక్షుడు మనోహర్, ఫిట్ అండ్ ఫ్యూచర్ జిల్లా అధ్యక్షుడు మచ్చ రాహుల్‌తో పాటు పలువురు నాయకులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

నేడు మునీర్ బాయ్ పుస్తక పరిచయ సభ

గోదావరిఖని ,ప్రభాతవార్త: .

....సీనియర్ జర్నలిస్ట్, ప్రజాపక్షపాతి, అమరుడు మునీర్ బాయ్ పుస్తక పరిచయ సభ మంగళవారం గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో నిర్వహిస్తున్నట్లు అక్షర ఫౌండేషన్ అధ్యక్షులు మాదాసి రామమూర్తి ఒక ప్రకటనలో తెలిపారు. గోదావరిఖని ప్రెస్ క్లబ్ సౌజన్యంతో జరుగుతున్న ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మన్ శ్రీ శ్రీనివాసరెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొంటారని వారు తెలిపారు. ఈ సభలో జర్నలిస్ట్ సంఘాల నాయకులు, కార్మిక సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు, సాహితీ వేత్తలు, మీడియా ప్రముఖులు పాల్గొంటారని వారు పేర్కొన్నారు. కోల్ బెల్ట్ ప్రాంతంలోని ప్రజలు, ప్రజాస్వామిక వాదులు, ఉద్యమకారులు, సాహిత్య అభిమానులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు





జలసిరి కింద నిర్దేశించిన లక్ష్యాలను ఈ నెల ఆఖరుకు పూర్తి చేయాలి



పెద్దపల్లి రూరల్, ప్రభాతవార్త:

జలసిరి కింద నిర్దేశించిన లక్ష్యాలను ఈ నెల ఆఖరుకు పూర్తి చేయాలి అని పెద్దపల్లి ఎంపిడిఓ కొప్పుల శ్రీనివాస్ అధికారులకు దిశానిర్దేశం చేశారు. సోమవారం వివి రాంజీ కింద, జలసిరి కింద మండలానికి టార్గెట్స్ ఇవ్వడానికి ఒక మీటింగ్ ఏర్పాటు చేశారు. ఈ మీటింగ్‌లో జిల్లా నుంచి ఫార్మ్ పాండ్స్ 5, మండలానికి ఉటకుంట 1, ఇంకుడు గుంతలు 200, కమ్యూనిటీ సోక్ పిట్స్ 1, మండలంలో ఒకటి ఓపెన్ వెల్, ఇ ఇంట్రా కింద బోర్వెల్ రీఛార్జ్ స్ట్రక్చర్స్ కింద మండలంలో హ్యాండ్ పంప్స్ 417, సింగిల్ మోటార్స్ 23, త్రీఫేస్ 54 మొత్తం 494 పనులు ఉన్నవని టార్గెట్స్ కేటాయించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ వనమహోత్సవంలో భాగంగా ఫిట్టింగ్ పనులను ఈ నెల ఆఖరు వరకు ఖచ్చితంగా కంప్లీట్ చేయాలని ఆదేశించారు. ఈ మీటింగ్‌లో ఎంపీఓ కిరణ్ శానిటేషన్ మీద మాట్లాడగా, ఏఈ ఇంట్రా అభిలాష్, ఎపిఓ కూడా పలు సూచనలు చేశారు. పనుల్లో ఎలాంటి అలసత్వం వహించకుండా లక్ష్యాలను సాధించాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

రైతులకు నీళ్లు ఇవ్వడంలో సర్కారు విఫలం

తక్షణమే డి83, డి86 కాలువల ద్వారా నీటిని విడుదల చేయాలి



పెద్దపల్లి, ప్రభాతవార్త :

పెద్దపల్లి జిల్లాలోని డి83, డి86 కాలువల ద్వారా రైతులకు సకాలంలో సాగునీరు అందించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని భారతీయ జనతా పార్టీ (బీజేపీ) నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సాగునీటితో పాటు రైతులకు అవసరమైన వ్యవసాయ విద్యుత్‌ను కూడా నిరంతరంగా సరఫరా చేయడంలో ప్రభుత్వం వైఫల్యం చెందిందని విమర్శించారు. జిల్లా మంత్రి శ్రీధర్ బాబు, ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే విజయ రమణారావు రైతుల సమస్యలను పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని బీజేపీ నాయకులు ఆరోపించారు. వెంటనే డి83, డి86 కాలువల ద్వారా సాగునీటిని విడుదల చేయడంతో పాటు వ్యవసాయానికి అవసరమైన విద్యుత్‌ను నిరంతరాయంగా అందించి రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతుల హక్కుల పరిరక్షణ కోసం భారతీయ జనతా పార్టీ ఎల్లప్పుడూ పోరాడుతుందని, రైతులకు అండగా నిలుస్తుందని వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లె సదానందం, జిల్లా ఉపాధ్యక్షుడు శనిగరం రమేష్, జిల్లా నాయకులు కంకణాల జ్యోతి బాస్, భూషణ్, వేణి శ్రీనివాస్ గౌడ్, తూడి రవీందర్, మనోహర్, కొమ్మరిశెట్టి రమేష్, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామాలు సమాజ అభివృద్ధిలో ప్రధాన పాత్ర పోషించాలి

యువజన సంఘాలను మరింత బలోపేతం చేయాలి

జిల్లా యువజన అధికారి తిరుపతిరెడ్డి

చొప్పదండి,ప్రభాతవార్త:



మై భారత్ మణికంఠ యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో యూత్ క్లబ్ డెవలప్మెంట్ క్యాంపెయిన్ విజయవంతంమై భారత్, మణికంఠ యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన "యూత్ క్లబ్ డెవలప్మెంట్ క్యాంపెయిన్" ఈ నెల 13వ తేదీ నుండి 17వ తేదీ వరకు ఐదు రోజుల పాటు విజయవంతంగా నిర్వహించబడింది.ఈ ఐదు రోజులలో సుమారు 40 ఊరులు, వేలి, అకడి యువతకు నాయకత్వ లక్షణాలు, సామాజిక సేవ, యువజన సంఘాల బలోపేతం,పై అవగాహన కల్పించారు.సోమవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో కార్యక్రమం ముగింపు సభ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిస్ట్రిక్ట్ యూత్ ఆఫీసర్ తిరుపతి రెడ్డి హాజరై మాట్లాడుతూ యువత తమ గ్రామాలు సమాజ అభివృద్ధిలో చురుకైన పాత్ర పోషించాలని, యూత్ క్లబ్‌లను మరింత బలోపేతం చేస్తూ ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజలకు చేరవేయడంలో ముందుండాలని సూచించారు.ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న యువతకు అభినందనలు తెలియజేస్తూ, భవిష్యత్తులో కూడా ఇటువంటి అభివృద్ధి కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని ఆకాంక్షి ంచారు.ఈ కార్యక్రమంలో మై భారత్ ప్రోగ్రామ్ ఆర్గనైజర్ చల్లా అనూష్, చల్లా అచ్యుత్,గుంటి రాజశేఖర్, రాహుల్,సాగర్ తదితరులు పాల్గొన్నారు.

చొప్పదండి విండో చైర్మన్ గా శ్రీనివాస్ రెడ్డి

చొప్పదండి,ప్రభాతవార్త:



చొప్పదండి సింగిల్ విండో చైర్మన్ గా మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాసరెడ్డిని నియమిస్తూ సోమవారం ప్రభుత్వం నుండి ఉత్తర్వులు వెలువడ్డాయి. ఈ మేరకు చైర్మన్ గా ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, పాలకవర్గ సభ్యులుగా నిజానపురం చందు, కొట్టె చందు, లింగంపల్లి దేవదాను, గంకిడి కృష్ణారెడ్డి, చొక్కాల కనకయ్య, గాండ్ల రాజయ్య, కుర్ర రాజయ్య, భక్తు లక్షి ్మ, పూదరి సత్యం, పెద్దిరెడ్డి గణపతి రెడ్డి, మారు తిరుపతిరెడ్డి, తాళ్ల పెళ్లి పద్మ లను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

డంపింగ్ యార్డ్ ఎత్తివేయాలని గ్రామస్తుల నిరసన



రామడుగు, ప్రభాతవార్త :

మండలంలోని దేశరాజు పల్లి గ్రామంలో ని డంపింగ్ యార్డ్ ను ఎత్తివేయాలని సోమవారం నాడు యువకులు గ్రామస్తులు డంపింగ్ యార్డ్ వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొత్తపల్లి మున్సిపాలిటీకి సంబంధించిన చెత్తాచెదారాన్ని మా గ్రామ శివారులో పడవేయడం వల్ల దోమలతో ఆరోగ్య సమస్యలు తలెత్తుతూ చాలా ఇబ్బందులకు గురవుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. సంబంధిత అధికారులు వెంటనే డంపింగ్ యార్డ్ ను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఎల్కపల్లి దేవమ్మ లచ్చయ్య, ఉప సర్పంచ్ హైదర్, వార్డు సభ్యులు కొత్తూరు చందు , జిల్లెల్ల సురేష్ కుమార్ మాజీ ఎంపిటిసి మధు తదితరులు పాల్గొన్నారు

రైతాంగానికి సమర్థవంతమైన పాలనను అందిస్తా

చొప్పదండి సహకార సంఘం నూతన చైర్మన్ ఇప్ప శ్రీనివాస్ రెడ్డి

చొప్పదండి,ప్రభాతవార్త:



దేశంలో రైతులకు రైతులకు సేవలు అందించడంలో సేవలు అందించడంలో అత్యుత్తమ సహకార సంఘంగా పేరు పొందడమే కాకుండా కాకుండా జాతీయస్థాయిలో నాలుగు సార్లు ఉత్తమ సహకార సహకార సంఘంగా అవార్డులు అందుకున్న చొప్పదండి సహకార సంఘానికి మరింత బలోపేతం చేయడం తో పాటు, రైతాంగ శ్రేయస్సు లక్ష ్యంగా ముందుకు సాగుతానని నూతనంగా చొప్పదండి సహకార సంఘం చైర్మన్ ఇప్ప శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు సోమవారం చొప్పదండి సహకార సంఘం చైర్మన్ గా ఇప్ప శ్రీనివాస్ రెడ్డి ని నియమిస్తూ ఉత్తర్వులు ప్రభుత్వం నుండి జారీ అయ్యాయి. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రైతులకు దగ్గరగా ఉండి మరింత అత్యున్నత సేవ చేయడానికి అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నానని పేర్కొన్నారు. దేశంలోనే ప్రఖ్యాతిగాంచిన చొప్పదండి సహకార సంఘాన్ని మరింత బలోపేతం చేస్తూ రైతుల సహకారంతో పాటు చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆశీస్సులతో ఆదర్శ సహకార సంఘం తీర్చిదిద్దడంతోపాటు సంఘాన్ని లాభాల బాటలో పయనింపజేసేందుకు నిర్వి రామంగా కృషి చేస్తానని శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. తన నియామకానికి సహకరించిన చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, సహకార శాఖ మంత్రి, జిల్లా ఇన్చార్జి మంత్రి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లకు శ్రీనివాస్ రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

భారతీయ జనతా పార్టీ యువజన మోర్చా జిల్లా అధ్యక్షులుగా సంగ నరేష్

చొప్పదండి,ప్రభాతవార్త:



భారతీయ జనతా పార్టీ యువ మోర్చా జిల్లా అధ్యక్షులుగా చొప్పదండి పట్టణానికి చెందిన సంఘ నరేష్ ను నియమిస్తూ భారతీయ జనతా పార్టీ సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా నరేష్ మాట్లాడుతూ దేశభక్తి పట్ల, జాతీయతా భావం పట్ల యువతను చైతన్యవంతం చేస్తూ, సామాజిక సేవా కార్యక్రమాల పట్ల యువతను చైతన్య వంతం చేస్తూ, యువత లో జాతీయతాభావాలను నింపే దిశగా నిరంతరం కృషి చేస్తానని నరేష్ పేర్కొన్నారు.

క్రీడలు మానసిక ప్రశాంతతను పెంపొందిస్తాయి

చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

చొప్పదండి,ప్రభాతవార్త:

క్రీడలు ప్రతి వ్యక్తికి ఎంతో అవసరమని, వాటి ద్వారా ప్రతి వ్యక్తికి మానసిక ప్రశాంతత కలుగుతుందని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పేర్కొన్నారు. ఈ మేరకు చొప్పదండి పట్టణంలో ఆగస్టు 8 నుండి 10వ తేదీ వరకు చొప్పదండి పట్టణంలో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి తైక్వాండో పోటీలు నిర్వహించనున్నందున, పోటీలకు సంబంధించిన వాల్ పోస్టర్ ను ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో చొప్పదండి సింగిల్ విండో చైర్మన్ ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, శ్రీగాద సంతోష్, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ పెరుమండ్ల మానస గంగయ్య, కౌన్సిలర్ గుర్రం రాజేందర్ రెడ్డి తో పాటు పలువురు పాల్గొన్నారు.



చొప్పదండి వార్త



గాంధీ కలలు కన్న స్వరాజ్యం రావాలంటే ప్రతి ఒక్కరి భాగస్వామ్యం అవసరం

తెలంగాణ ప్రజా ప్రభుత్వ ప్రాధాన్యత ఎప్పుడు పల్లె ప్రగతి పైనే ఉంటుంది

చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

చొప్పదండి,ప్రభాతవార్త:



చొప్పదండి మండలం గుమ్లాపూర్ గ్రామంలో నిర్మించిన నూతన గ్రామ పంచాయితీ భవనాన్ని సోమవారం చొప్పదండి శాసన సభ్యులు, కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు మేడిపల్లి సత్యం ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ మహాత్మా గాంధీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం ప్రతీ ఒక్కరి భాగస్వామ్యంతోనే సాధ్యమవుతుందని, గ్రామాలు అభివృద్ధి చెందితేనే దేశం అభివృద్ధి చెందుతుందన్నారు. అందువలనే తెలంగాణ ప్రజా ప్రభుత్వ ప్రాధాన్యత ఎప్పుడూ పల్లెల ప్రగతి పైనే ఉంటుందని, నియోజక వర్గంలోని ప్రతీ గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలనే లక్ష ్యంతో కృషి చేస్తున్నామని తెలిపారు . గుమ్లాపూర్ గ్రామంలో మొదలు పెట్టిన ఒ టి కాలువల నిర్మాణం వేగంగా జరుగుతున్నాయని త్వరలోనే గుమ్లాపూర్, కాట్నపల్లి, సాంబయ్యపల్లె, మల్లన్నపల్లెగ్రామాల ప్రజల చిరకాల వాంఛ త్వరలోనే తీరబోతుందని ప్రజలకు హామీ ఇవ్వడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు, కొండగట్టు ఉత్సవ కమిటీ చైర్మన్ ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, గుమ్లాపూర్ గ్రామ సర్పంచ్ లింగాల ఆనంద్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మునిగాల రాజేందర్, కోలపురి శ్రీకాంత్, గ్రామ పంచాయతీ పాలక వర్గం, చొప్పదండి మున్సిపల్ పాలక వర్గం, వివిధ గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచులు,గ్రామ నాయకులు మండల లక్ష ్మయ్య, గణపతి రెడ్డి, మండల మునిందర్, లింగాల శంకర్ మండల నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

గుమ్లాపూర్ గ్రామంలో పెండింగ్ ఒ టి పనులు పూర్తి చేయాలని

చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కు వినతి



చొప్పదండి,ప్రభాతవార్త: చొప్పదండి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మెడిపెల్లి సత్యం కి గుమ్లాపూర్ గ్రామ యువత సోమవారం వినతి పత్రం అందజేశారు.గుమ్లాపూర్ గ్రామ అభివృద్ధికి సంబంధించి పెండింగ్‌లో ఉన్న ఒ టి పనులను వెంటనే పూర్తి చేయాలని, అదేవిధంగా గ్రామంలో తాగునీరు, సాగునీటి సమస్యలను పరిష్కరించాలని వారు కోరారు. ఈ సందర్భంగా గ్రామ యువత మాట్లాడుతూ, గుమ్లాపూర్ గ్రామ సమగ్ర అభివృద్ధికి ఒ టి నిధులతో చేపట్టిన పనులు సకాలంలో పూర్తి కాకపోవడంతో గ్రామస్తులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ముఖ్యంగా తాగునీటి సరఫరా, సాగునీటి కాలువల మరమ్మత్తు పనులు అత్యవసరమని వారు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు.గ్రామ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించి, పెండింగ్ పనులకు నిధులు మంజూరు చేయించి త్వరగా పూర్తి చేయాలని, గ్రామస్తుల సమస్యలను శాశ్వతంగా పరిష్కరించాలని వారు ఎమ్మెల్యే డాక్టర్ మేడిపల్లి సత్యం ను కోరారు.ఈ కార్యక్రమంలో గుమ్లాపూర్ భారత రాష్ట్ర సమితి కార్యకర్తలు వార్డు సభ్యులు కనకం శ్రీనివాస్, పెద్దల్లి శ్యామ్, బిసవేణి రాజశేఖర్ గౌడ్, సంకరి మోహన్ యాదవ్, కడారి గంగరాజు, కొమ్ము మల్లేశం, చిర్ర రమేష్ , సంధ్యవేణి రాయమల్లు. సందవేణి తిరుపతి పాల్గొన్నారు.

అవ్వ“ కథల సంపుటి ఆవిష్కరణ

చందుర్తి / ప్రభాతవార్త

దేశవ్యాప్తంగా సాహిత్యాభిమానులకు సుపరిచితుడైన ప్రముఖ జాతీయ కవి, రచయిత, బహుభాషావేత్త, ఖిమై గిఫ్ట్‌ఖి స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకుడు డా. పెరుక రాజు రచించిన “అవ్వ“ కథల సంపుటిని ఆర్మీ అధికారి, సాయి కోర్ సెక్యూరిటీ ట్రైనింగ్ అధినేత కల్నల్ కె.ఎస్. రావు సోమవారం సికింద్రాబాద్‌లోని తన కార్యాలయంలో ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కల్నల్ కె.ఎస్. రావు మాట్లాడుతూ, దేశ రక్షణ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తూ, మరోవైపు సాహిత్య సృజనలోనూ విశేష కృషి చేయడం ఎంతో అభినందనీయమని పేర్కొన్నారు. ఒకే భాషకు పరిమితం కాకుండా పలు భారతీయ భాషల్లో విలువైన సాహిత్యాన్ని అందిస్తూ, ఆర్మీ విధుల నడుమ కూడా నిరంతర సాహిత్య సేవ కొనసాగించడం డా. పెరుక రాజు అంకితభావానికి నిదర్శనమని కొనియాడారు. సమాజానికి మార్గదర్శకంగా నిలిచే, మానవీయ విలువలను పెంపొందించే ఇటువంటి గొప్ప రచనలు మరెన్నో వెలువడాలని ఆకాంక్షించారు. “అవ్వ“ కథల సంపుటి పాఠకుల హృదయాలను తాకి విశేష ఆదరణ పొందుతుందనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. భారతమాత గర్వించే తెలంగాణ ముద్దుబిడ్డ డా. పెరుక రాజు ప్రస్తుతం భారత ఆర్మీలో జూనియర్ కమిషన్డ్ ఆఫీసర్‌గా విధులు నిర్వర్తిస్తున్నారు. జాతీయ కవిగా, రచయితగా, బహుభాషావేత్తగా తెలుగు సహా పలు భారతీయ భాషల మధ్య సాహిత్య, సాంస్కృతిక వారధిగా నిలుస్తూ జాతీయ స్థాయిలో విశిష్ట గుర్తింపు పొందారు. సాహిత్యంతో పాటు సామాజిక సేవలోనూ ఆయన విశేష సేవలందిస్తున్నారు. పేద, అణగారిన వర్గాల అభ్యున్నతిని లక్ష్యంగా స్థాపించిన “మై గిఫ్ట్“ స్వచ్ఛంద సంస్థ ద్వారా దేశవ్యాప్తంగా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. “ప్రోత్సహించడమే మై గిఫ్ట్“ అనే జీవిత తత్వంతో సమాజ సేవలో



ఆదర్శప్రాయంగా నిలుస్తున్నారు. ఈ కథల సంపుటికి డా. లోలపు తిరుపతి హృదయాన్ని హత్తుకునే ముందుమాటలను అందించారు. ఈ సంపుటిలో వివిధ భారతీయ భాషల నుంచి ఎంపిక చేసిన 15 కథలు చోటుచేసుకున్నాయి. ప్రతి కథ మానవీయ విలువలు, జీవన అనుభవాలు, సామాజిక స్పృహను ప్రతిబింబిస్తూ పాఠకులను ఆలోచింపజేసేలా రూపుదిద్దుకుంది. ఈ కార్యక్రమంలో పద్మ చిరుమామిళ్ల, సుబ్రంత్, ఆర్య, అనీశ్ తదితరులు పాల్గొన్నారు. డా. పెరుక రాజు ఇప్పటివరకు అనేక ప్రతిష్ఠాత్మక పురస్కారాలు, సత్కారాలు అందుకుని జాతీయ సాహిత్య రంగంలో తనదైన గుర్తింపు పొందారు.

గోరింటాకు తెలంగాణ సంప్రదాయానికి ప్రతీక



మంథని రూరల్ ప్రభాతవార్త:

తెలంగాణ ఆచార సాంప్రదాయాలను పరిరక్షించుకోవాలని గోరింటాకు గ్రామీణ ప్రాంతంలో సంప్రదాయమని దుబ్బపల్లి గ్రామ సర్పంచ్ ఎర్రవెల్లి కృష్ణవేణి నరేష్ రావు పేర్కొన్నారు. సోమవారం మంథని మండలం దుబ్బపల్లి గ్రామ పంచాయతీ పరిధి ప్రాథమిక పాఠశాలలో సర్పంచ్ కృష్ణవేణి నరేష్ రావు అధ్యక్షతన చిన్నారులకు గోరింటాకు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చరిత్రలో గోరింటాకు ఒక ఆశయం కోసం వాడేవారని, తెలంగాణ చరిత్ర సంస్కృతికి ప్రత్యేకమైన స్థానం ఉందని ఆమె తెలిపారు. గత చరిత్ర మూలాలను నేటితరం విద్యార్థులకు అందించాల్సిన బాధ్యత అందరి పైన ఉందని ఆమె వివరించారు. పిల్లలతో పాటు గోరింటాకు కార్యక్రమంలో పాల్గొనడం చాలా ఆనందంగా ఉందని ఆమె అన్నారు. నేటి బాలబాలికలే రేపటి పౌరులని, తరగతి గదులలో దేశ భవిష్యత్తు నిర్మాణం అవుతుందని ఆమె పేర్కొన్నారు. విద్యార్థి దశలోనే దేశం గురించి, చరిత్ర గురించి తెలియజేయాల్సిన అవసరం ప్రతి ఒక్కరి పైన ఉందని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్ మాస్టర్ ప్రవంతి, సిబ్బంది రాజేశ్వరి, పాల్గొన్నారు

జయవరంలో సిసి రోడ్ పనులకు భూమి పూజ

వేములవాడ రూరల్ :ప్రభాత వార్త



వేములవాడ రూరల్ మండలంలోని జయవరం గ్రామంలో ప్రభుత్వ విప్ ప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ చొరవతో మంజూరైన సీసీ రోడ్ నిర్మాణ పనులకు గ్రామ సర్పంచ్ ప్రసాద్ భూమి పూజ నిర్వహించి పనులను ప్రారంభించారు గ్రామంలో మెరుగైన రహదారి సౌకర్యం కల్పించేందుకు చేపట్టిన ఈ పనులను నాణ్యతతో నిర్ణీత గడువులో పూర్తి చేయాలని సర్పంచ్ కు సూచించారు ఈ సందర్భంగా గ్రామ అభివృద్ధికి ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అందిస్తున్న సహకారానికి గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు గ్రామ పెద్దలు ప్రజాప్రతినిధులు గ్రామస్తులు పాల్గొన్నారు

మంత్రి శ్రీధర్ బాబు పరామర్శ



ముత్తారం, ప్రభాతవార్త:

కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు, ముత్తారం మాజీ జడ్పిటిసి చొప్పరి సదానందం తండ్రి చొప్పరి లింగయ్య అనారోగ్యం కారణాలతో ఇటీవల కన్నుమూశారు. సోమవారం రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు చొప్పరి సదానందం ఇంటికి వెళ్లి, ఆయనను, కుటుంబ సభ్యులను పరామర్శించారు. లింగయ్య చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి, ప్రగాఢ సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోట్ల తిరుపతి యాదవ్, మాజీ జెడ్పిటిసి నాగినేని జగన్మోహన్‌రావు, కాంగ్రెస్ మండల యూత్ యూత్ అధ్యక్షుడు బక్కతట్ల వినీత్ యాదవ్, మండల సర్పంచులు, ఉపసర్పంచులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆరుతడి పంటలపై రైతులు దృష్టి సారించాలి

చందుర్తి జూలై 20: ప్రభాతవార్త



ైతులు ఆరుతడి పంటలపై దృష్టి సారించాలని చందుర్తి ఎంపిడిఓ రాధ, మండల వ్యవసాయ శాఖ అధికారి దుర్గరాజు లు అన్నారు. చందుర్తి మండలం మల్యాల గ్రామపంచాయతీ కార్యాలయంలో సోమవారం వానకాలం సాగు,ఎల్ నినో ప్రభావం పై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులకు ప్రస్తుతం ఎల్‌నినో ప్రభావం వల్ల భూగర్భ జలాలు తగ్గుముఖం పట్టడంతో,బోర్లలో, బావులలో నీటి మట్టాలు తగ్గుతున్నాయన్నారు.చెరువులు పూర్తిస్థాయిలో నిండే పరిస్థితి కనిపించడం లేదు. చివరి దశలో వర్షాలు వచ్చిన కూడా చెరువులు పూర్తిగా నిండే అవకాశం తక్కువగా ఉందన్నారు. రైతులు మొత్తం విస్తీర్ణంలో వరి సాగు చేయకుండా, కొంత భాగంలో ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలన్నారు. తక్కువ నీటితో సాగు చేయగల పంటలు జొన్న పెసలు, మినుములు, కంది, పొద్దు తిరుగుడు, ఆముదం, పంటలు సాగు చేయాలన్నారు. రాబోయే రోజుల్లో బోర్లు, చెరువుల ద్వారా నీటి లభ్యత మరింత తగ్గే అవకాశం ఉన్నందన్నారు. నీటిని ఆదా చేస్తూ ప్రత్యామ్నాయ పంటలను సాగు చేసి నష్టాలను తగ్గించుకోవాలన్నారు. రైతులు పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని వరి సాగును కొంత మేర తగ్గించి, ప్రత్యామ్నాయ పంటల వైపు మొగ్గు చూపవలన్నారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఏఈ మయూరి, వ్యవసాయ విస్తీర్ణ అధికారి శ్వేత ఏఎంసి డైరెక్టర్ ఈసరి శ్రీనివాస్, వ్యవసాయ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

వేములవాడ వార్త

ఉద్యోగులకు టైం స్కేల్ ఇవ్వాలి..



ప్రభాత వార్త కోనరావుపే ట

టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు కోనరావుపేట కేజీబీవీ మరియు ఎం ఆర్ సి లో పనిచేస్తున్నకస్తూరిబా ,యుఆర్ఎస్, ఎం ఆర్ సి సర్వ శిక్ష ఉద్యోగులు పోస్ట్ కార్డ్ ఉద్యమం చేపట్టారు.ఈ సందర్భంగా టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు గుండమనేని మహేందర్ రావు, ప్రధాన కార్యదర్శి జంగిటి రాజు మాట్లాడుతూ కేజీ విపి యుఆర్ఎస్ ఉద్యోగులకు మినిమం టైం స్కేల్ వర్తింపజేయాలని, సర్వీస్ రెగ్యులరైజ్ చేయాలని, హెల్త్ కార్డులు, వార్షిక ఇంక్రిమెంట్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు గాలిపెల్లి సంతోష్, కే జివిపి ప్రిన్సిపల్ ఇందిర, సిబ్బంది పాల్గొన్నారు.

..మహిళ అదృశ్యం ..

వేములవాడ రూరల్: ప్రభాతవార్త



వేములవాడ రూరల్ మండలంలోని నాగయ్య పల్లి గ్రామానికి చెందిన సూర చంద్రకళ అనే మహిళ జూలై18 న ఉదయం నుండి ఇంటి నుంచి వెళ్లి కనిపించకుండా పోయింది కుటుంబ సభ్యులు బంధువుల ఇళ్లతోపాటు వేములవాడ రాజన్న ఆలయ పరిసరాల్లో వెతికిన ఆచూకీ లభించలేదు అదృశ్యమైన సమయంలో నీలం ఆకుపచ్చ రంగుల చీర ధరించి ఉన్నట్లు భర్త సూర పరుశరాములు తెలిపారు ఆమె ఆచూకీ తెలిసినవారు 9121350728 ఈ నెంబర్ కు సమాచారం అందించాలని కోరారు

సర్ కార్యక్రమంపై అవగాహన కల్పించాలి



కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:

గ్రామాలలో అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించే విధంగా బూత్ లెవల్ ఏజెంట్లు పనిచేయాలని బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ చల్మెడ లక్ష్మీనరసింహారావు సూచించారు. కోనరావుపేట మండలంలోని మంగళ్లపల్లి, సుద్దాల, పల్లిమక్త, నాగారం, కనగర్తి, నిజామాబాద్, మల్కపేట, ధర్మారం, కొలనూర్, మర్రనపేట, రామన్నపేట, రాజన్నగొల్లపల్లి, గ్రామాలలో సర్ కార్యక్రమంపై బీఆర్ఎస్ కార్యకర్తలతో సమావేశమై అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటరు జాబితాపై బూత్ లెవల్ ఏజెంట్లకు తప్పనిసరిగా అవగాహన ఉండాలని, సర్‌పై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కార్యకర్తలు బూత్ లెవల్ ఎజెంట్లతో సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఇక్కడ సర్పంచ్‌లు అవురం మానస, కుంటెల్లి నాగరాజు, జిన్న అనూష, మల్యాల స్వామిదాసు, మల్లేశంయాదవ్, జలగం అరవిందరావు, పార్టీ మండలాధ్యక్షుడు మల్యాల దేవయ్య, సింగిల్ విండో చైర్మన్ సంకినేని రామ్మోహన్‌రావు, సింగిల్ విండో వైస్ చైర్మన్లు అనుపాటి భూంరెడ్డి, కాశవేణి మహేష్‌యాదవ్, మాజీ ఎంపీపీ చంద్రయ్య, సీనియర్ నేతలు మహేష్‌యాదవ్, శరత్, మధుగౌడ్, శివ, వంశీకృష్ణరావు, తదితరులు ఉన్నారు.

ఉద్యమకారులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలి

మంథని ప్రభాతవార్త:



తెలంగాణ ఉద్యమకారులకు ఇంటి స్థలం, ఉపాధి, వైద్యం, పెన్షన్‌తో కూడిన సమగ్ర సంక్షేమ పథకాలను వెంటనే అమలు చేయాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ మంథని నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం హైదరాబాద్‌లోని సచివాలయం ఎదురుగా ఉన్న అమరుల జ్యోతి వద్ద కేకే కమిటీ ఆధ్వర్యంలో జరుగుతున్న ఉద్యమకారులతో సంప్రదింపుల ప్రక్రియలో భాగంగా ఉమ్మడి కరీంనగర్, మంచిర్యాల జిల్లాల ఉద్యమకారులతో సమావేశం జరిగింది. ఈ సమావేశంలో కేకే కమిటీ సభ్యులు కేకే, ప్రొఫెసర్ కోదండరాం, రాష్ట్ర రవాణా శాఖ మాత్యులు పొన్నం ప్రభాకర్, అద్దంకి దయాకర్, రాములు నాయక్, మోతె శోభన్ రెడ్డి పాల్గొన్నారు. మంథనికి చెందిన ఉద్యమకారులు తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ రాష్ట్ర అధ్యక్షులు చీమ శ్రీనివాస్ ఆదేశాల మేరకు కమిటీ ముందు హాజరై పలు సూచనలు చేశారు. ఉద్యమకారుల గుర్తింపు ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలని వారు కోరారు. ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా ప్రతి ఉద్యమకారుడికి 250 గజాల ఇంటి స్థలం, నెలకు 25 వేల రూపాయల పెన్షన్, 1000 కోట్ల రూపాయలతో ఉద్యమకారుల కార్పొరేషన్ ఏర్పాటు, ఉచిత వైద్యం, ప్రభుత్వ ప్రైవేటు ఉద్యోగాల్లో 20 వాటా కల్పించాలని, ఉద్యమకారుల పిల్లలకు ఉచిత విద్య వంటి సంక్షేమ పథకాలను అందించాలని విజ్ఞప్తి చేశారు. ఉద్యమకారుల గుర్తింపు కోసం కమిటీ ఏర్పాటు చేసినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఐటీ మంత్రి శ్రీధర్ బాబుకు ఉద్యమకారులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ రాష్ట్ర కార్యదర్శి ఎక్కేటి అనంతరెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వేల్పుల గట్టయ్య, ఉద్యమకారులు దేవళ్ళ విజయ్ కుమార్, కంకణాల తిరుపతిరెడ్డి, మట్ట రాజయ్య, పంతకాని రవి, పోరెడ్డి వెంకటరెడ్డి, వంశీ తదితరులు పాల్గొన్నారు.

కనుమరుగావుతున్న 108 సేవలు



పట్టించుకోలేని స్థితిలో రాష్ట్ర ప్రభుత్వం

సమయానికి అంబులెన్స్ సేవలు అందక

నేలా రాలుతున్న ప్రాణాలు

సింగరేణి యాజమాన్యం అంబులెన్స్

సేవలు అందుబాటులోకి తీసుకురావాలి

రామగిరి ప్రభాతవార్త

రాష్ట్రంలో 108 సేవలు కనుమరుగగయ్యాయని సమయానికి వైద్యం అందక ఎంతోమంది ప్రాణాలు గాలిలో కలుస్తున్నాయని బిజెపి రామగిరి మండల అధ్యక్షుడు కొండు లక్ష్మణ్ ఆరోపించారు. సోమవారం రామగిరి మండల కేంద్రంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఇప్పుడున్న 108 వాహనాలు పనికిరాని స్థితిలోకి చేరాయని అసలు కొత్త వాహనాలు కొనుగోలు చేసే ఆలోచన ఈ ప్రభుత్వానికి లేకపోవడం సిగ్గుచేటు అన్నారు. ఇక్కడున్న సింగరేణి యాజమాన్యానికి స్థానిక ప్రజల భూములు మరియు శ్రమ దోపిడీ కావాలే తప్ప వారి ప్రాణాలను మాత్రం లెక్క చేయదన్నారు. సింగరేణి ఆంబులెన్స్ ఖాళీగా ఉండి కూడా ప్రైవేట్ వ్యక్తులు ప్రాణాపాయ స్థితిలో ఉన్న సింగరేణి ఆంబులెన్స్ పంపడం లేదని తద్వారా సమయానికి వైద్యం అందక ఎంతో మంది ప్రాణాలు నేల రాలుతున్నయన్నారు. ఈ ఆరు నెలల్లో సెంటినరీ కాలనీ సింగరేణి డిస్పెన్సరీ పరిసర ప్రాంతాల్లో రోడ్డు ప్రమాదాలు జరిగి పదుల సంఖ్యలో ప్రాణాలు పోయాయని కానీ సింగరేణి యాజమాన్యం సింగరేణి ప్రభావిత ప్రాంత ప్రజల ప్రాణాలు లెక్క చేయడం లేదని సింగరేణి నిధులు ఫుట్బాల్ ఆడడానికి మరియు పక్క జిల్లాల అభివృద్ధికి పంపడం కాదని సింగరేణి ప్రభావిత ప్రాంత ప్రజల సంక్షేమానికి వినియోగించాలని ఆయన హెచ్చరించారు. ఇప్పటికైనా సింగరేణి యజమాన్యం అంబులెన్స్ సేవలు అందుబాటులోకి తీసుకురావాలని అన్ని ప్రధాన కూడల్లో హెల్ప్ లైన్ నెంబర్లు ఏర్పాటు చేసి ప్రజలకు సేవలు అందించాలని ఆయన కోరారు. ఇప్పటికైనా స్థానిక మంత్రి 108 సేవలపై దృష్టి పెట్టి వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లి 108 సేవలు అందుబాటులోకి తీసుకురావాలని ఆయన కోరారు. లేనియెడల బిజెపి పార్టీ ఆధ్వర్యంలో పోరాటం చేస్తామని హెచ్చరించారు.

కిరణ్ చూపు సజీవం -



రామగిరి ప్రభాతవార్త

రామగిరి మండలం కల్వచర్ల గ్రామానికి చెందిన మైలగాని కిరణ్ (35) రోడ్డు ప్రమాదంలో దురదృష్టవశాత్తు మృతి చెందాగా తీవ్ర విషాదంలో ఉన్నప్పటికీ ఆయన కుటుంబ సభ్యులు గొప్ప మానవతా దృక్పథంతో నేత్రదానం చేయాలని తీసుకున్న నిర్ణయం సమాజానికి ఆదర్శమని మాజీ జెడ్పిటిసి గంట వెంకటరమణ రెడ్డి అన్నారు. కుటుంబ సభ్యులు నేత్రదానానికి అంగీకరించగా, వెంటనే ఈ విషయాన్ని లయన్స్ క్లబ్ ఆఫ్ సెంట్రల్ కాలనీ ఐ విజన్ యాక్టివిటీ చైర్మన్ గంట వెంకటరమణారెడ్డికి తెలియజేశారు. సమాచారం అందుకున్న వెంటనే గంట వెంకటరమణారెడ్డి నేత్రదాన సాంకేతిక నిపుణుడు ప్రదీప్ కు సమాచారం అందించి, పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకుని, ప్రదీప్ మరియు లయన్స్ క్లబ్ జిల్లా కమిటీ చైర్మన్ మేకల మారుతి యాదవ్ ఆధ్వర్యంలో మైలగాని కిరణ్ నేత్రాలను విజయవంతంగా సేకరించారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ ప్రతినిధులు, మాజీ జెడ్పిటిసి గంట వెంకటరమణారెడ్డి మరియు మేకల మారుతి యాదవ్ మాట్లాడుతూ, నేత్రదానం మహాదానమని, ఒకరి మరణానంతరం వారి నేత్రాలు ఇద్దరు అంధుల జీవితాల్లో వెలుగులు నింపగలవని అన్నారు. ప్రతి ఒక్కరూ నేత్రదానంపై అవగాహన పెంచుకుని ముందుకు రావాలని కోరారు. మైలగాని కిరణ్ కుటుంబ సభ్యులు తీసుకున్న ఈ గొప్ప నిర్ణయం సమాజానికి ఆదర్శంగా నిలుస్తుందని లయన్స్ క్లబ్ అధ్యక్షురాలు డా. శరణ్య యాదవ్ కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఓరె సదయ్య, గ్రామ ఉపసర్పంచ్ కస్న మహేందర్, వార్డు సభ్యులు గోనె రాము, బండ సంపత్, మాజీ ఉపసర్పంచ్ వేము కనకయ్య, మాజీ ఎంపీటీసీ మెట్టు కిష్టయ్య, కాటా రాజేందర్, ఆసం రాజు, పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొని మృతునికి ఘనంగానివాళులర్పించారు.

కేకే కమిటీకి వినతి పత్రం అందజేత

రామగిరి ప్రభాతవార్త

హైదరాబాద్ అమర జ్యోతి ప్రాంగణంలో తెలంగాణ ఉద్యమకారుల కేకే కమిటీ తో ఉద్యమకారుల సమీక్ష సమావేశంలో ప్రొఫెసర్ ఎమ్మెల్సీ కోదండరాం అద్దంకి దయాకర్, రాముల్ నాయక్ ,శోభన్ రెడ్డి లను తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నాయకులు తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు నూనె రాజేశం రాష్ట్ర కార్యదర్శి బత్తుల శంకర్ కలసి పలు డిమాండ్లతో కూడిన వినపత్రాన్ని సోమవారం అందజేశారు. వినతి పత్రం అందజేసిన వారిలో పెద్దపల్లి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ జున్నుగారి సుధాకర్ గోగుల రాజిరెడ్డి, మంథని నియోజకవర్గ ఇన్చార్జ్ వాంకుదోతు తిరుపతి మహలంక సేనాపతి తదితరులు పాల్గొన్నారు.

మంథని వార్త

మాజీ ఎమ్మెల్యే పరామర్శ



ముత్తారం, ప్రభాతవార్త:

ముత్తారం మండలంలోని పారుపల్లికి చెందిన పలువురి కుటుంబాలను మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ సోమవారం పరామర్శించారు. గ్రామానికి చెందిన సంగే మల్లమ్మ ఇటీవల మరణించగా, ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. అదేవిధంగా అనారోగ్యంతో బాధపడుతున్న బూడిద దుర్గమ్మను పరామర్శించి, ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఆయన వెంట మాజీ ఎంపీపీ అత్త చంద్రమౌళి, సర్పంచ్ సుదాటి రవీందర్‌రావు, నాయకులు చల్లా సమ్మయ్య, రాజు పలువురు నాయకులున్నారు.

మంత్రి శ్రీధర్ బాబు మేనత్త మృతి

మంథని ప్రభాతవార్త:



ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ మాజీ సభాపతి దివంగత దుద్దిళ్ల శ్రీపాద రావు సోదరి శ్రీధర్ బాబు మేనత్త, మంథని ప్రథమ సర్పంచ్ దివంగత సువర్ణ చంటయ్య సతీమణి సువర్ణ వనమాల (91) సోమవారం ఉదయం మృతి చెందారు. అనారోగ్యంతో కరీంనగర్ ప్రయివేట్ అసుపత్రిలో చికిత్స పొందుతూ వృద్ధాప్యం కారణంగా మృతి చెందారు. వీరి మృతి పట్ల రాష్ట్రమంత్రి శ్రీధర్ బాబు తో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు సంతాపం చేశారు.

బాధిత కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే



రామగిరి ప్రభాతవార్త

రామగిరి మండలం ముస్త్యాల గ్రామంలో భీఆర్ఎస్ పార్టీ నాయకుడు అవునూరి సమ్మయ్య తల్లి అంకమ్మ ఇటివల మరణించగ వారి కుటుంబాన్ని అలాగే సుందిల్ల గ్రామంలో చెరుకు మధునమ్మ, మల్లరపు నర్సయ్య లు ఇటీవల మరణించగ వారి కుటుంబాలను సోమవారం మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ పరామర్శించారు. ఈ సందర్భంగా మృతుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారి మృతి పట్ల ఆ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట ముస్త్యల ఉప సర్పంచ్ బాసినేని వినోద సత్యనారాయణ తోపాటు తదితరులున్నారు.



మహిళ సంఘం పైసలు స్వాహా..!

కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:

కంచే చేను మేసిన చందంగా మహిళా సంఘం సభ్యుల బ్యాంకు రుణం సొమ్మును సంఘం ఉపాధ్యాక్షురాలు స్వంత అవసరాలకు వినియోగించిన ఘటన రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం ధర్మారం గ్రామంలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. సంఘానికి చెందిన సుమారు రూ.2.60 లక్షల నగదు ఐదు నెలలుగా బ్యాంకులో జమ కాకపోవడంతో ఈ వ్యవహారం బయటపడింది. గ్రామానికి చెందిన ఓ మహిళా సంఘంలోని 10 మంది సభ్యులు బ్యాంకు నుంచి రుణం పొందారు. రుణానికి సంబంధించిన నెలవారీ వాయిదాలు, వడ్డీ, పొదుపు మొత్తాలను ప్రతి నెల గ్రామ సీవోఏ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించి సభ్యులు చెల్లిస్తున్నారు. అనంతరం ఆ మొత్తాన్ని బ్యాంకులో జమ చేసే బాధ్యతను సంఘం అధ్యక్షురాలు, ఉపాధ్యాక్షురాలు నెలల వారీగా మారుస్తూ నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో అధ్యక్షురాలు తన వంతుగా తీసుకున్న నగదును బ్యాంకులో జమ చేయగా, ఉపాధ్యాక్షురాలు తన వద్దకు వచ్చిన ఐదు నెలల వాయిదా మొత్తం రూ.2.60 లక్షలను బ్యాంకులో జమ చేయకుండా స్వంత అవసరాలకు వినియోగించినట్లు సమాచారం. అయితే కొంతకాలంగా రుణ వాయిదాలు జమ కాకపోవడంతో బ్యాంకు అధికారులు సంఘ సభ్యులను సంప్రదించగా అసలు విషయం వెలుగులోకి వచ్చింది. దీంతో సభ్యులు స్థానిక వీవోఏను నిలదీయగా, తనకు ఈ విషయంపై ఎలాంటి సమాచారం లేదని చెప్పినట్లు తెలిసింది. అనంతరం గ్రామ పెద్దలను ఆశ్రయించడంతో ఈ వ్యవహారం గ్రామంలో చర్చనీయాంశంగా మారింది. అయితే ప్రతి నెల మహిళా సంఘాల లావాదేవీలను, రుణ చెల్లింపులను పర్యవేక్షించాల్సిన ఐకేపీ అధికారులు నిర్లక్ష్యం వహించడంతోనే ఈ అవకతవకలు ఇంతకాలం బయటపడలేదని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. నెలల తరబడి బ్యాంకులో వాయిదాలు జమ కాకపోయినా సంబంధిత అధికారులు గుర్తించకపోవడంపై అనేక ప్రశ్నలు తలెత్తుతున్నాయి. అంతేకాకుండా ఈ వ్యవహారం ప్రతి నెల సీవోఏ సమక్షంలోనే జరిగినందున, సంఘం నగదును నిజంగా ఉపాధ్యాక్షురాలే వినియోగించారా? లేక మరెవరైనా ప్రమేయం ఉందా? అనే అంశంపై గ్రామంలో చర్చ కొనసాగుతోంది. దీనిపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని సంఘ సభ్యులు, గ్రామస్థులు కోరుతున్నారు. ఈ ఘటనపై ఐకేపీ మండల ఇన్‌చార్జి ఏపీఎం సుదర్శన్‌ను వివరణ కోరగా ఈ విషయం తమ దృష్టికి రాలేదని వివరణ ఇచ్చారు.

ఇరవై ఏళ్ల తర్వాత ఒకేచోట కలిసిన గురువులు-శిష్యులు

రామగిరి ప్రభాతవార్త

కాలం ఎంత గడిచినా గురు శిష్యుల అనుబంధం చిరస్థాయిగా నిలుస్తుందనే విషయాన్ని రామగిరిలో నిర్వహించిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం మరోసారి చాటిచెప్పింది. సెంటినరీ కాలనీలోని వాణి సెకండరీ స్కూల్‌లో 2005-06 పదో తరగతి బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు, తమకు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులతో దాదాపు రెండు దశాబ్దాల తర్వాత ఒకే వేదికపై కలుసుకుని భావోద్వేగ క్షణాలను పంచుకున్నారు. పాఠశాల జీవితంలోని మధుర జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ సహచరులతో ఆనందంగా గడిపిన పూర్వ విద్యార్థులు, తమ జీవితానికి బలమైన



పునాది వేసిన గురువులకు కృతజ్ఞతలు తెలిపారు. గురువులు కూడా విద్యార్థులు ఎన్నేళ్లు గడిచినా తమను గుర్తుంచుకుని ఆహ్వానించడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు. ఇటువంటి సమ్మేళనాలు పాత స్నేహాలను పునరుద్ధరించడంతో పాటు గురుశిష్యుల అనుబంధాన్ని మరింత బలోపేతం చేస్తాయని అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో భాగంగా ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించి జ్ఞాపికలు అందజేశారు. అనంతరం అందరూ కలిసి జ్ఞాపిక ఫొటోలు దిగుతూ చిరస్మరణీయ క్షణాలను పదిలపరుచుకున్నారు. ఈ కార్యక్రమంలో సామాజిక శాస్త్ర ఉపాధ్యాయురాలు నాగ శ్రీలక్ష్మి, గణిత ఉపాధ్యాయురాలు శిరీష, హిందీ ఉపాధ్యాయురాలు లక్ష్మి, పరిపాలనా విభాగానికి చెందిన సరోజ, శారీరక విద్య ఉపాధ్యాయుడు విజయ్‌కుమార్, తెలుగు ఉపాధ్యాయుడు రామ్‌రెడ్డి పాల్గొని విద్యార్థులను ఆశీర్వదించారు. హిమవర్ష ఠాకూర్, పంజాల అవినాష్, పరపెల్లి వంశీ, ప్రియాంకతో పాటు పలువురు పూర్వ విద్యార్థులు సమ్మేళనంలో పాల్గొన్నారు.

గిన్నిస్ వరల్డ్ రికార్డులో రామగుండం కరాటే విద్యార్థుల ప్రతిభ

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

హైదరాబాద్‌లోని గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో ఏప్రిల్ 26న నిర్వహించిన లార్జెస్ట్ కరాటే గిన్నిస్ వరల్డ్ రికార్డు కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. ఈ ప్రతిష్ఠాత్మక కార్యక్రమంలో రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి 2,900 మంది విద్యార్థులు, సీనియర్ కరాటే మాస్టర్లు పాల్గొన్నారు. వీరిలో ప్రత్యేక ప్రతిభ కనబరిచిన 1,212 మంది విద్యార్థులు గిన్నిస్ వరల్డ్ రికార్డులో స్థానం సంపాదించారు. ఈ అరుదైన ఘనతలో భాగంగా రామగుండానికి చెందిన జపాన్ షిటో ర్యూ కరాటే స్కూల్‌కు చెందిన 25 మంది విద్యార్థినీ, విద్యార్థులు గిన్నిస్ వరల్డ్ రికార్డు సాధించారు. గిన్నిస్ వరల్డ్ రికార్డు సాధించిన విద్యార్థినీ, విద్యార్థులను రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ప్రత్యేకంగా అభినందించి, సర్టిఫికెట్లు,మెడల్స్ అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ,కరాటే అనేది కేవలం ఒక క్రీడ మాత్రమే కాదని, జీవితంలో క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, మానసిక ధైర్యం, శారీరక



దృఢత్వాన్ని పెంపొందించే గొప్ప మార్షల్ ఆర్ట్ అని అన్నారు. ముఖ్యంగా బాలికలు స్వీయరక్షణ కోసం కరాటేను తప్పనిసరిగా నేర్చుకోవాలని సూచించారు. క్రీడలతో పాటు విద్యలోనూ రాణిస్తూ దేశానికి మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. భవిష్యత్తులో మరిన్ని జాతీయ, అంతర్జాతీయ పోటీల్లో పాల్గొని మరెన్నో గిన్నిస్ వరల్డ్ రికార్డులు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జపాన్ షిటో ర్యూ కరాటే స్కూల్ తెలంగాణ రాష్ట్ర చీఫ్ అండ్ బెల్ట్ ఎగ్జామినర్ కరాటే శ్రీనివాస్ పాల్గొనడం సంస్థకు గర్వకారణమని నిర్వాహకులు తెలిపారు. ఆయన ఆధ్వర్యంలో శిక్షణ పొందిన విద్యార్థులు గిన్నిస్ వరల్డ్ రికార్డు సాధించడం పట్ల జపాన్ షిటో ర్యూ కరాటే స్కూల్ రాష్ట్ర అధ్యక్షుడు ఎం. రమేష్,సీనియర్ ఇన్‌స్ట్రక్టర్లు ఎస్. శ్రీనివాస్,శ్రావణ్ పటేల్,సంజన, అభిజ్ఞ.ఎన్టీపీసీ స్పోర్ట్స్ కౌన్సిల్ కార్యదర్శి శ్రీరామ్, స్పందన క్లబ్ కార్యదర్శి డాక్టర్ కె. నరేంద్ర సోనీ, చిరంజీవి ఆదిత్య, స్వామి,గణేష్ రాజ్‌తో పాటు తల్లిదండ్రులు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య, మంచి బోధన

పెద్దపల్లి రూరల్, ప్రభాతవార్త:

ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య, మంచి బోధన అందుతోందని బీజేపీ మండల నాయకుడు బొదాసు అంజి పేర్కొన్నారు. సోమవారం పెద్దపల్లి మండలం బొంపల్లి గ్రామ సర్పంచ్ దాడి మోనిక సంతోష్, గ్రామ పాలకవర్గం సూచన మేరకు బీజేపీ మండల నాయకుడు బొదాసు అంజి ప్రైవేట్ స్కూల్లో చదువుతున్న తన ఇద్దరి పిల్లలను బొంపల్లి గ్రామంలోని మేరపల్లి ప్రభుత్వ పాఠశాలలో జాయిన్ చేయడం జరిగింది.

ఈ సందర్భంగా బీజేపీ మండల నాయకుడు బొదాసు అంజి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో నాణ్యమైన విద్య అందుతుందని, బొంపల్లి, మేరపల్లి నుండి ప్రైవేటు పాఠశాలలకు వెళ్లే విద్యార్థులను కూడా తల్లిదండ్రులు మేరపల్లి ప్రైమరీ స్కూల్లో, జెడ్పీహెచ్ఎస్ బొంపల్లి పాఠశాలలో చేర్పించాలని కోరారు. ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు నడుస్తున్నాయని వివరించారు.

కురిసిన వర్షం.. మురిసిన రైతు

గొల్లపల్లి, ప్రభాతవార్త:

గత కొద్ది రోజులుగా వర్షాభావ పరిస్థితులతో ఆందోళన చెందుతున్న రైతులకు ఆదివారం రాత్రి మండలంలో కురిసిన వర్షం కాస్త ఊరటనిచ్చింది. దుక్కులు దున్ని, విత్తనాలు సిద్ధం చేసుకుని ఆకాశం వైపు ఆశగా ఎదురుచూస్తున్న రైతుల ముఖాల్లో ఈ వర్షం ఆనందాన్ని నింపింది. గొల్లపల్లి మండలంలో వరి, మొక్కజొన్న, పత్తి తదితర పంటల సాగు కోసం రైతులు ఇప్పటికే భూములను సిద్ధం చేసుకున్నారు. అయితే సకాలంలో వర్షాలు లేకపోవడంతో విత్తనాలు వేయాలా వద్దా అనే సందిగ్ధంలో ఉన్నారు. ఆదివారం రాత్రి కురిసిన వర్షంతో నేల తడిసి, వ్యవసాయ పనులకు అనుకూల పరిస్థితులు ఏర్పడటంతో రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. మండలంలో 37.4 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైనట్లు వ్యవసాయ, రెవెన్యూ అధికారులు తెలిపారు. ఈ వర్షంతో ఖరీఫ్ పంటల సాగు పనులు వేగం పుంజుకునే అవకాశముందని రైతులు భావిస్తున్నారు. మరోవైపు, రానున్న రోజుల్లో కూడా ఇదే విధంగా క్రమం తప్పకుండా వర్షాలు కురిస్తే పంటలు సక్రమంగా ఎదిగి ఆశించిన దిగుబడులు సాధ్యమవుతాయని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. గత కొద్ది రోజులుగా ఎల్‌నినో ప్రభావంతో వర్షాలు లేక తీవ్ర ఆందోళనకు గురైన రైతులకు ఈ వర్షం కొంత ఉపశమనం కలిగించింది. అయితే ఒక్కరోజు వర్షంతో సరిపోదని, ఖరీఫ్ సీజన్ విజయవంతం కావాలంటే వరుసగా మంచి వర్షాలు కురవాలని రైతులు వరుణదేవుడిని ప్రార్థిస్తున్నారు.

జన జాగరణ యాత్ర వాల్ పోస్టర్ ఆవిష్కరణ.



ధర్మపురి,ప్రభాతవార్త.

టీఎస్ సిపిఎస్ ఈ యు జన జాగరణ యాత్రను విజయవంతం చేయాలని కోరుతూ టీఎస్ సిపిఎస్ ఉపాధ్యాయులు సోమవారం వాల్ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయ సంఘం జిల్లా నాయకులు మాట్లాడుతూ నూతన పెన్షన్ విధానాన్ని ప్రభుత్వం రద్దుచేసి, పాత పెన్షన్ విధానాన్ని ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. ఇట్టి డిమాండ్ నెరవేర్చాలని సంకల్పంతో సిపిఎస్ రాష్ట్ర అధ్యక్షులు స్థిత ప్రజ్ఞ ఆధ్వర్యంలో జన జాగరణ బస్సు యాత్ర చేపట్టడం జరిగిందని పేర్కొన్నారు. ఈ నెల 23 న హైదరాబాదులో, ఈ నెల 25,26 న జగిత్యాల జిల్లా కేంద్రంలో నిర్వహించే ఇట్టి జన జాగరణ యాత్రలో ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొనాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘ నాయకులు గజభీంకర్ గోవర్ధన్, బండి మహేష్, బండారి సతీష్, ఎస్ రమేష్, రాజేష్, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

విద్యారంగానికి చేసిన సేవలకుగాను ఎడవల్లి కృష్ణకి గౌరవ డాక్టరేట్

పెద్దపల్లి రూరల్, ప్రభాతవార్త:

విద్యారంగానికి తాను చేసిన సేవలకు ప్రతిష్టాత్మక మేరీల్యాండ్ స్టేట్



యూనివర్సిటీ గౌరవ డాక్టరేట్ ప్రదానం చేసిందని మదర్ థెరిసా ఇంజనీరింగ్ కాలేజ్ వ్యవస్థాపక చైర్మన్ ఎడవల్లి కృష్ణ తెలిపారు. సోమవారం న్యూఢిల్లీలోని ఇండియా హ్యాబిటాట్ సెంటర్‌లో జరిగిన ఇండో ఇంటర్నేషనల్ ఇంటెలెక్చువల్ కన్వేవ్ కాన్వొకేషన్ వేడుకలో అమెరికాలోని మేరీల్యాండ్ స్టేట్ యూనివర్సిటీ ద్వారా ఎడ్యుకేషన్ విభాగంలో ఆయనకు ఈ గౌరవ డాక్టరేట్ లభించింది.

ఈ సందర్భంగా మదర్ థెరిసా ఇంజనీరింగ్ కాలేజ్ వ్యవస్థాపక చైర్మన్ ఎడవల్లి కృష్ణ మాట్లాడుతూ మదర్ థెరిసా విద్యాసంస్థల ద్వారా విద్యారంగానికి, లయన్స్ క్లబ్ ద్వారా సామాజిక రంగానికి తాము అందిస్తున్న సేవలకు గాను యూనివర్సిటీ రిజిస్ట్రార్ మరియు ఇతర ప్రముఖుల చేతుల మీదుగా ఈ అరుదైన గౌరవాన్ని అందుకోవడం సంతోషంగా ఉందన్నారు. పాల్వంచకు చెందిన ప్రముఖ విద్యావేత్త, సామాజిక సేవాతత్పరుడు అయిన ఎడవల్లి కృష్ణ లయన్స్ క్లబ్ ఎంజెఎఫ్ లయన్ గా నిస్వార్థ సేవలు అందిస్తూ రాబోయే రోజుల్లో లయన్స్ క్లబ్ గవర్నర్ కాబోతున్నారు. విద్యా, సామాజిక రంగాల్లో ఆయన చేసిన కృషికి గాను ఈ అవార్డు సముచిత గుర్తింపుగా నిలిచింది. ఈ కార్యక్రమంలో అవార్డు గ్రహీతకు యూకేఎఫ్ సంస్థ ప్రతినిధులు మరియు అభిమానులు ప్రత్యేక ధన్యవాదాలు, హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.

రైతు సమస్యలు పరిష్కరించాలని సబ్ స్టేషన్ ముందు బీజేపీ ధర్నా..

అంతర్గాం,ప్రభాత వార్త :

కరెంట్ కోతలతో రైతులు సతమతమోతున్నారని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే కోతలు లేని 24 గంటల విద్యుత్ సరఫరా కు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ బీజేపీ రాష్ట్ర నాయకురాలు కందుల సంధ్యారాణి పోచం ఆధ్వర్యంలో బీజేపీ శ్రేణులు సోమవారం అంతర్గాం మండలం లోని ఆకెనపల్లి సబ్ స్టేషన్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సంధ్యా రాణి మాట్లాడుతూ ఎన్నికల ముందు రైతు సంక్షేమమే తమ ప్రధాన లక్ష్యమని మాయమాటలతో గద్దెనెక్కిన రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం విద్యుత్ సరఫరా లో కోతలు విధిస్తూ రైతాన్నాగాన్ని నట్టేట ముంచుతున్నదని ఆరోపించారు. ప్రస్తుత వర్షాభావ పరిస్థితుల





నేపథ్యంలో విద్యుత్ కోతల కారణంగా వ్యవసాయ మోటార్లు కాలిపోవడంతో రైతులు ఆర్థికంగా నష్టపోవడం తో పాటు పొలాల వద్ద అష్టకష్టాలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దేశానికి వెన్నుముక అయినటువంటి రైతాంగానికి నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయడం లో రాష్ట్ర లోని కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమయిందని విమర్శించారు. అనంతరం అంతర్గాం మండల కేంద్రం లోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం డిమాండ్ లతో కూడిన వినతి పత్రాన్ని తహసీల్దార్ ప్రసాద్ రావు కు అందజేశారు. కార్యక్రమం లో బీజేపీ మండల అధ్యక్షుడు బోడకుంట సుభాష్, నాయకులు మాడ ప్రభాకర్ రెడ్డి, తీగుట్ల నవీన్, ఆవుల జైపాల్ యాదవ్, పరకాల లక్ష్మణ్ గౌడ్, మేరుగు నరేష్ గౌడ్, కొల్లూరి లక్ష్మణ్, ధర్మాజీ శ్రీనివాస్, జక్కుల పద్మ తదితరులు పాల్గొన్నారు.

అదనపు కట్నం వేధింపులు..

కలెక్టర్‌ను ఆశ్రయించిన బాధితురాలు

భర్త, కుటుంబ సభ్యులపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి

పెద్దపల్లి, ప్రభాతవార్త:

అదనపు కట్నం కోసం వేధింపులకు గురిచేసి ఇంటి నుంచి వెళ్లగొట్టారని ఆరోపిస్తూ భర్తతో పాటు ఆయన కుటుంబ సభ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ పెద్దపల్లి జిల్లాకు చెందిన భజ్జూరి రేఖలత సోమవారం జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. అనంతరం కలెక్టరేట్ ఎదుట బైఠాయించి తనకు న్యాయం చేయాలని వేడుకున్నారు. బాధితురాలు తెలిపిన వివరాల ప్రకారం, పెద్దపల్లికి చెందిన రేఖలతకు భీమారం ప్రాంతానికి చెందిన ప్రవీణ్ కుమార్‌తో వివాహం జరిగింది. పెళ్లైన కొంతకాలం వరకు దాంపత్య జీవితం సజావుగానే సాగినప్పటికీ, అనంతరం అదనపు కట్నం తీసుకురావాలంటూ భర్త, ఆయన కుటుంబ సభ్యులు శారీరకంగా, మానసికంగా వేధింపులకు గురిచేశారని ఆరోపించారు. గతంలో ఈ విషయమై పోలీసులకు ఫిర్యాదు చేయగా, పెద్దల సమక్షంలో జరిగిన పంచాయితీలో ఇకపై సక్రమంగా చూసుకుంటానని భర్త హామీ ఇచ్చాడని తెలిపారు. అయితే ఆ హామీని నిలబెట్టుకోకుండా ఇంటికి తీసుకెళ్లకుండా వాట్సాప్ సందేశాలు, నోటీసుల ద్వారా వేధింపులకు పాల్పడ్డాడని ఆరోపించారు. అలాగే తన వద్ద ఉన్న బంగారు ఆభరణాలను



తీసుకుని, తనపై భౌతిక దాడులకు పాల్పడ్డాడని వినతిపత్రంలో పేర్కొన్నారు. ప్రస్తుతం ఎలాంటి ఆర్థిక ఆధారం లేకుండా పెద్దపల్లిలో అద్దె ఇంట్లో జీవనం సాగిస్తున్నానని రేఖలత తెలిపారు. భర్త, ఆయన కుటుంబ సభ్యులు తోటి కోడలు, బావల నుంచి తనకు ప్రాణహాని ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. సంబంధిత అధికార యంత్రాంగం వెంటనే స్పందించి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు తనకు రక్షణ కల్పించి న్యాయం చేయాలని జిల్లా కలెక్టర్‌ను కోరారు.

సీజనల్ వ్యాధుల నివారణకు డ్రైడే కట్టుదిట్టంగా అమలు చేయాలి

ప్రతి వారం ఆశా కార్యకర్తలు కనీసం 30 ఇళ్లను సందర్శించి అవగాహన కల్పించాలి

ప్రభుత్వ ఆసుపత్రుల్లో 85 శాతం ప్రసవాలు జరిగేలా పనిచేయాలి

వైద్య ఆరోగ్య శాఖ పనితీరుపై సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్:

పెద్దపల్లి, ప్రభాతవార్త:

సీజనల్ వ్యాధుల నియంత్రణకు పరిశుభ్రతే ప్రధాన ఆయుధమని, గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో డ్రైడే కార్యక్రమాన్ని కట్టుదిట్టంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులను ఆదేశించారు.సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో వైద్య ఆరోగ్య శాఖ పనితీరుపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష పలు అంశాలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే సీజనల్ వ్యాధులు గణనీయంగా తగ్గుముఖం పడతాయని తెలిపారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో డ్రైడే కార్యక్రమాన్ని కచ్చితంగా అమలు చేయాలని, ఎక్కడా నీటి నిల్వలు ఉండకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఆదేశించారు.డ్రైడే కార్యక్రమంలో భాగంగా ప్రతి వారం ప్రతి ఆశా కార్యకర్త కనీసం 30 ఇళ్లను సందర్శించి దోమల నివారణ, పరిశుభ్రత, నీటి నిల్వల నిర్మూలనపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ఆశా కార్యకర్తల పనితీరును సంబంధిత ఉన్నతాధికారులు క్షేత్రస్థాయిలో క్రాస్ వెరిఫికేషన్ చేసి కార్యక్రమం సమర్థవంతంగా అమలవుతోందో లేదో నిర్ధారించాలని ఆదేశించారు.పెద్దపల్లి, రామగుండం ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఓపీ రోగుల సంఖ్య అధికంగా ఉన్నందున ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో (పీహెచ్‌సీలు) ఓపీ సేవలను మరింత బలోపేతం చేయాలని కలెక్టర్ సూచించారు.



పీహెచ్‌సీలలో నాణ్యమైన వైద్య సేవలు అందించడం ద్వారా జిల్లా ఆసుపత్రులపై ఉండే రోగుల ఒత్తిడిని తగ్గించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.జిల్లాలో ప్రభుత్వ ఆసుపత్రుల్లో జరిగే ప్రసవాల శాతాన్ని 85 శాతానికి పెంచే లక్ష్యంతో పనిచేయాలని, గర్భిణులకు మెరుగైన వైద్య సేవలు అందించి ప్రభుత్వ ఆసుపత్రులపై విశ్వాసం పెంపొందించేలా చర్యలు చేపట్టాలని సూచించారు. హెచ్‌పీవీ (బీశిజు) టీకాల స్వీకరణను పెంచేందుకు విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, ఎన్‌సీడీ (విదిదీ) కార్యక్రమం కింద అవసరమైన మందులు అన్ని ఆరోగ్య కేంద్రాల్లో ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలా చూడాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.పవిత్ర, సంబంధిత డాక్టర్ లు ,తదితరులు పాల్గొన్నారు.

ప్రతి విద్యార్థి ప్రణాళిక ప్రకారం చదవాలి

జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

వేములవాడ, ప్రభాతవార్త:

ప్రతి విద్యార్థి జీవితంలో పదో తరగతి కీలకమని, విద్యార్థులు తరగతులకు రోజూ హాజరుకావాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. వేములవాడ పట్టణంలోని మహాత్మాజ్యోతి బాపూలే రెసిడెన్షియల్ విద్యాలయంలో జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా కిచెన్ లోకి వెళ్లి పరిసరాలు, మెనూ చార్ట్ ప్రకారం భోజనం సిద్ధం చేశారా అని పరిశీలించారు. స్టోర్ రూమ్ లో బియ్యం, పప్పులు గుడ్లు, ఇతర ఆహార పదార్థాల నాణ్యత, రిజిస్టర్లను తనిఖీ చేశారు. మెనూ ప్రకారం భోజనం పెడుతున్నారా అని ఆరా తీశారు. ఈ సందర్భంగా పదో తరగతి విద్యార్థులతో జిల్లా కలెక్టర్ మాట్లాడారు. విద్యా ర్థులు అందరూ రోజూ తరగతులకు హాజరు కావాలని సూచించారు. ప్రణా ళిక ప్రకారం చదవా లని, గత ప్రశ్న పత్రాలు సాధన చేయాలని పేర్కొన్నారు. రోజు తీరిక సమయంలో ఆటలు ఆడాలని సూచించారు. వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, తినకముందు తిన్న తర్వాత చేతులు కడుక్కోవాలని తెలిపారు.



ప్రజావాణి దరఖాస్తులను పెండింగ్ లో ఉంచొద్దు.

కరీంనగర్ కలెక్టరేట్, ప్రభాతవార్త:

ప్రజావాణి దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి సత్వరం పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ చిత్రమిశ్రా, ఆయా శాఖల అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో



ప్రజావాణి నిర్వహించగా.. అదనపు కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, శ్రీనివాస్ రెడ్డి, వివిధ శాఖల ఉన్నతాధికారులతో కలిసి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ప్రజావాణికి మొత్తం 313 దరఖాస్తులు రాగా అత్యధికంగా గృహ నిర్మాణ శాఖకు 100 దరఖాస్తులు వచ్చినట్లు పేర్కొన్నారుఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 30 రోజులకు పైబడి పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను సత్వరం పరిష్కరించాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. కోర్టు కేసులు, సీఎం ఆఫీస్, ట్విట్టర్లో వచ్చిన ఫిర్యాదులను క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. పరిష్కరించిన దరఖాస్తుల వివరాలను లాగిన్ లో అప్డేట్ చేయాలని అధికారులకు సూచించారు.

రూ.4.5 కోట్ల బీమా క్లెయిమ్ అందజేత...

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:

కొద్ది నెలల క్రితం రోడ్డు ప్రమాదంలో మరణించిన కరీంనగర్‌కు చెందిన పొన్నం శ్రీకాంత్ కుటుంబానికి టాటా ఏఐఏ లైఫ్ ఇన్సూరెన్స్ సంస్థ రూ.4.5 కోట్ల బీమా పరిహారం అందజేసింది. శ్రీకాంత్ తల్లి, నామినీ పొన్నం విజయకు సంస్థ క్లస్టర్ హెడ్ వి. వినోద్, ప్రతినిధులు చెక్కును పంపిణీ చేసినట్లు సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిసెంబర్ 2025లో జరిగిన రోడ్డు



ప్రమాదంలో శ్రీకాంత్ మరణించగా, సంస్థ వేగంగా స్పందించి క్లెయిమ్ ప్రక్రియ పూర్తి చేసి బాధిత కుటుంబానికి చెక్కు అందజేసిందని తెలిపారు. జీవితంలో అనుకోని విపత్తులు సంభవించినప్పుడు కుటుంబాలు ఆర్థికంగా రోడ్డున పడకుండా ఉండేందుకు టర్మ్ ఇన్సూరెన్స్ ఎంతో దోహదపడుతుందని అన్నారు. తక్కువ ప్రీమియంతో ఎక్కువ బీమా రక్షణ లభించే పాలసీలు ప్రతి కుటుంబానికి అవసరమని, పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ముందస్తుగా బీమా రక్షణ కల్పించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో లబ్ధిదారురాలు పొన్నం విజయ, బ్రాంచ్ మేనేజర్లు కే. వీరస్వామి, కే.ఆదర్శ్, మేనేజింగ్ పార్ట్‌నర్ కే. నరేందర్ రావు తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఐఆర్ ప్రక్రియను తనిఖీ చేసిన కమీషనర్....

కరీంనగర్ కార్పొరేషన్, ప్రభాతవార్త:

ప్రత్యేక ఓటర్ల సవరణ ప్రక్రియను మరింత వేగవంతంగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ అన్నారు. కరీంనగర్ నగరపాలక సంస్థ పరిధిలో కొనసాగుతున్న సర్ ప్రక్రియలో భాగంగా సోమవారం కమీషనర్ పలు డివిజన్లలో పర్యటించారు. నగరంలోని క్రిస్టియన్ కాలనీతో పాటు జ్యోతినగర్ ప్రాంతాల్లో తనిఖీ చేసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రత్యేక ఓటర్ల సవరణ జాబితాను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలన్నారు. ఎన్యుమరేషన్ ఫారాల సేకరణ, ఆన్ లైన్ పోర్టల్ నమోదు ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని ఆదేశించారు. నగర ప్రజలు ఎస్ఐఆర్ ప్రక్రియలో బిఎల్ఓ లకు సహకరించాలని పిలుపునిచ్చారు. పూరించిన ఎన్యుమరేషన్ ఫారాలను వెను వెంటనే బిఎల్ఓలకు తిరిగి అందించి ఆన్ లైన్ లో వివరాలు నమోదు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ రమణారెడ్డి, బిఎల్ఓలు, సూపర్వైజర్లు, మానిటరింగ్ అధికారులు పాల్గొన్నారు.



ప్రముఖ చరిత్ర కారుడి పరిశీలన

జూలపల్లి,ప్రభాతవార్త:

పెద్దపల్లి జిల్లా జూలపల్లి మండలం పెద్దాపూర్ గ్రామం గొప్ప ప్రాచీన చరిత్ర కలిగి ఉందని ప్రముఖ చరిత్ర పరిశోధకుడు కరిపె రాజ్ కుమార్ తెలిపారు.శ్రీ మల్లికార్జున స్వామి ఆలయంలో మల్లన్నగా ఆరాధించబడుతున్న మల్లన్న విగ్రహం క్రీస్తుశకం పన్నెండవ శతాబ్దానికి చెందినదని ఆయన తెలిపారు.గ్రామస్థుడు గుండు రమణయ్య తో కలిసి పెద్దాపూర్ ను సందర్శించిన ఆయన చాలా విశేషాలను పంచుకున్నారు.మల్లన్న ఆలయంలోని ఈ వీరగల్లు చాలా విశిష్టమైనదని చెప్పారు.యుద్ధంలో శత్రువుతో హోరాహోరీ తలపడి అమరుడైన వీరుని స్మారకంగా చెక్కేదే వీరగల్లు. అశ్వాన్ని అధిరోహించిన ఈ వీరుని కుడిచేతిలో కత్తి,ఎడమచేతిలో గుర్రపు పగ్గాలు ఉన్నాయి. అతనికి ఎడమవైపున ఉన్న వ్యక్తి ఇతనికి ఛత్రము పడుతున్నాడు.దీనివల్ల ఈ వీరుడు రాజవంశానికి చెందిన గొప్ప వ్యక్తి అని తెలుస్తోంది.వీరుని కి కుడి వైపున ఉన్న స్త్రీ ఇతని రాణి. ఈమె కూడా ఈ వీరుని అనంతరం మరణించినదని చెప్పవచ్చు.ఈ అరుదైన స్మృతిశిల పెద్దాపూర్ గ్రామానికే తలమానికంగా నిలిచింది.ఇదే గ్రామంలో పోచమ్మ గుడి ఎడమచేతిలో ప్రాంగణంలో పోతలింగన్నగా కొలువబడుతున్న మరో శిల్పం కూడా పన్నెండవ శతాబ్దానికి చెందిన వీరగల్లే! ఈ వీరుని శిల్పం పెద్ద గుండ్రాయికి నిలువుగా చెక్కబడింది.శివాలయం ఎదురుగా పొలాల్లో ఒక ఒడ్డుపై మట్టిలో కూరుకుపోయి ఉన్న వీరుడు కుడిచేతిలో విల్లు, ఎడమచేతిలో బాణం,వీపుకు అమ్ములపొత్తి,నడుముకు కత్తిని ధరించి ఉన్నాడు.ఈ వీరుని శిల్పాన్ని ఎక్కటి వీరగల్లు అంటారు.ఏకకాలంలో బాణాన్ని,కత్తిని సంధించగలిగిన ఆ కాలపు యుద్ధవీరుడు.ఇదే గ్రామపు యోగ నరసింహస్వామి ఆలయంలోని కాలభైరవుని శిల్పం కూడా పన్నెండవ శతాబ్దానికి చెందినదే.ఈ కాలభైరవుడు చతుర్భుజాలతో త్రిభంగాసనంలో తీర్చిదిద్దబడ్డాడు.ఢమరుకం, త్రిశూలం,వంకీ కత్తి,ఖండిత శిరస్సు,శిరస్సు నుండి కారే రక్తపు చుక్కలకోసం పైకెగురుతున్న శునకం చాలా చక్కగా చెక్కబడ్డాయి.ఈ ఆలయ ప్రాంగణంలో ఉన్న హనుమంతుని,గరుడుని విగ్రహాలు చాలా నైపుణ్యంతో చెక్కబడ్డాయని రాజ్ కుమార్ విశ్లేషించారు.

ప్రతి ఒక్కరి లక్ష్యం వేములవాడ అభివృద్ధి కావాలి

ఆలయ హుండీలో బిక్షాటన

డబ్బులు వేసి వినూత్న ప్రదర్శన

వేములవాడ, ప్రభాతవార్త:

ప్రతి ఒక్కరి లక్ష్యం వేములవాడ అభివృద్ధి కావాలని టీపీసీసీ లీగల్ సెల్ కన్వీనర్ బుర్ర రవితేజ గౌడ్ అన్నారు. సోమవారం బిక్షాటనలో జమ చేసిన డబ్బులను రాజన్న ఆలయ అభివృద్ధి కొరకు వినియోగిస్తున్నట్లు ప్రకటించి సదరు డబ్బులను భీమేశ్వర స్వామి ఆలయ హుండీలో వేశారు. వేములవాడ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్ బాబు సంవత్సరాల తరబడి జర్మనీలో ఉంటూ తనను ఓట్లేసి గెలిపించిన ప్రజలకు దూరంగా ఉండటాన్ని నిరసిస్తూ ఆనాటి యువ నాయకుడు, వేములవాడ నియోజకవర్గ స్వతంత్ర ఎమ్మెల్యే



అభ్యర్థి, ప్రస్తుత టీపీసీసీ లీగల్ సెల్ కన్వీనర్ బుర్ర రవితేజ గౌడ్ 2020 సంవత్సరంలో రాజన్న ఆలయం ముందు బిక్షాటన కార్యక్రమం చేపట్టడం జరిగింది.

ఈ సందర్భంగా టీపీసీసీ లీగల్ సెల్ కన్వీనర్ బుర్ర రవితేజ గౌడ్ మాట్లాడుతూ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ గెలిచాక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏటా 100 కోట్ల రూపాయలు కేటాయిస్తూ వేములవాడతో పాటుగా గుడి అభివృద్ధి కోసం కంకణకట్టుకున్నారన్నారు. వచ్చే 2 3 ఏళ్లలో వేములవాడ ప్రజలు అభివృద్ధిని చూడబోతున్నారని అన్నారు. అందులో నా వంతు కృషి చేయడానికి ఎల్లప్పుడూ సిద్ధంగా ఉన్నామని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి, మన ఎమ్మెల్యే చేతుల మీదుగా ఘనంగా వేములవాడ రాజన్న గుడి అతి త్వరలో పునఃప్రారంభమవుతుందని ఆశాభవం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డీసీసీ లీగల్ సెల్ కన్వీనర్ వివేక్ గౌడ్, విశాల్, నాగరాజు తదితర కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా తాండ్ర జన్మదిన వేడుకలు.

... పెద్దపల్లి, ప్రభాతవార్త



:సిపిఐ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం జన్మదిన వేడుకలను జిల్లా కేంద్రంలోని సిపిఐ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు సయ్యద్ వలీవుల్లా ఖాద్రి, రామగుండం కార్పొరేషన్ సిపిఐ ఫ్లోర్ లీడర్ మార్కాపూర్ సూర్య లు మాట్లాడుతూ పేదల సమస్యల పట్ల ఎప్పటికప్పుడు స్పందిస్తూ వారి సమస్యలను తీర్చడంలో ఎల్లప్పుడూ కృషి చేస్తున్న పెద్దపెల్లి జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆరేపల్లి మానస్ కుమార్, మాచర్ల అంజి, తాళ్లపల్లి సురేందర్, ఆసాల నవీన్, కల్లేపల్లి నవీన్, చంద్రగిరి ఉదయ్, సాదుల శివ, ఖాజా, శివ, సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

రాజన్న ఆలయ అన్నదాన ట్రస్టుకు రూ.7,01,116 విరాళం అందజేత



వేములవాడ, ప్రభాతవార్త:

వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అన్నదాన ట్రస్టుకు వేములవాడ సుభాష్‌నగర్‌కు చెందిన పసుల లక్ష్మీనారాయణ జనాబాయి దంపతులు రూ.7,01,116 (ఏడు లక్షల ఒక వేయి నూట పదహారు రూపాయలు)లను భక్తిశ్రద్ధలతో విరాళంగా అందజేశారు. ఆలయ ప్రోటోకాల్ కార్యాలయంలో విరాళాన్ని అందజేసిన అనంతరం, భక్తుడు పసుల లక్ష్మీనారాయణ స్వామివారి సేవలో భాగస్వామ్యం కావడం పట్ల భావోద్వేగానికి లోనై ఆనందభాష్పాలు పెట్టుకున్నారు. అన్నదాన సేవకు విరాళం సమర్పించగలిగినందుకు స్వామివారి అనుగ్రహాన్ని స్మరించుకుంటూ తన భక్తిని వ్యక్తం చేశారు. అనంతరం ఆలయ అధికారులు దాతలకు స్వామివారి ప్రసాదాన్ని అందజేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఆలయ పర్యవేక్షకులు శ్రీనివాస్ శర్మ, ప్రోటోకాల్ పర్యవేక్షకులు శ్రీనివాస్, అకౌంట్స్ అడ్వైజర్ ఆగం రావు, రాకేష్, రమాదేవి తదితర ఆలయ ఉద్యోగులు పాల్గొన్నారు. అన్నదాన ట్రస్టుకు విరాళం అందజేసిన దాతలను ఆలయ అధికారులు అభినందిస్తూ, వారి కుటుంబ సభ్యులకు శ్రీ రాజరాజేశ్వర స్వామివారి దివ్య అనుగ్రహం ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు.